CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 78 పేజీలు :12 | సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) | ప్రచురణ : విశాఖపట్నం | సోమవారం 24 నవంబర్ 2025 | వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :78 PAGES :12 | EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) | PUBLISHED : VISAKHAPATNAM | MON 24 NOVEMBER 2025 | PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

## భారత్ ఒక హిందూ దేశం



- దండయాత్రల రోజులు పోయాయి, రామాలయంపై జెండా ఎగిరిందన్న భగవత్
- భౌతిక సంపద పెరిగినా సమాజంలో నైతికత లోపించిందని వ్యాఖ్యలు
- సమస్యలకు భగవద్గీతలోనే పరిష్కారం ఉందన్న ఆర్ఎస్ఎస్ చీఫ్
- లక్నోలో జరిగిన కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరు

వివరాలు 2లో..


## మానవ రూపంలో అవతరించిన
# దేవుడు సత్యసాయి



### పుట్టపర్తిలో ఘనంగా సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు
### వేడుకలకు హాజరైన ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

- సత్యసాయి ట్రస్ట్ ద్వారా విద్య, వైద్య, తాగునీటి సేవలను గుర్తుచేసిన ముఖ్యమంత్రి
- ఏపీ, తెలంగాణ ప్రభుత్వాల ఆధ్వర్యంలో అధికారికంగా వేడుకల నిర్వహణ
- డబ్బు, పదవి ఉన్నా లభించని ప్రశాంతత పుట్టపర్తిలో దొరుకుతుందని ప్రముఖులు ఇక్కడికి వస్తారు: సీఎం చంద్రబాబు
- ప్రభుత్వాలతో పోటీపడి సేవ చేశారు: సత్యసాయికి సీఎం రేవంత్ రెడ్డి ఘన నివాళి
- పాలమూరు దాహార్తిని తీర్చిన ఘనత సత్యసాయి ట్రస్టుదేనని వ్యాఖ్య
- తెలంగాణలోనూ అధికారికంగా సత్యసాయి వేడుకలు జరుపుతామని ప్రకటన





పెన్ పవర్ డెస్క్:శ్రీ సత్యసాయి బాబా మానవ రూపంలో అవతరించిన దైవమని, ఆయన తన సామాజిక సేవ, ఆధ్యాత్మిక భావనలు, అహింసా మార్గంతో కోట్లాది మంది జీవితాలను ప్రభావితం చేశారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కొనియాడారు. "అందరినీ ప్రేమించు, అందరికీ సేవ చేయి..

వివరాలు 2లో..




## 'సెన్యార్' వస్తోంది.. మళ్లీ అలజడి రేపుతోంది..!

- బంగాళాఖాతంలో 'సెన్యార్'... ముంచుకొస్తున్న తుపాను ముప్పు
- బంగాళాఖాతంలో బలపడుతున్న అల్పపీడనం
- రాగల కొన్ని రోజుల్లో తుపానుగా మారే అవకాశం
- అండమాన్ నికోబార్ దీవులకు భారీ వర్ష సూచన
- మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లవద్దని హెచ్చరిక
- తుపాను గమనంపై ప్రస్తుతానికి వీడని అనిశ్చితి



బంగాళాఖాతంలో మరో తుపాను ముంచుకొస్తోంది. మలక్కా జలసంధి, దక్షిణ అండమాన్ సముద్రం పరిసరాల్లో ఏర్పడిన తీవ్ర అల్పపీడనం రానున్న 24 గంటల్లో వాయుగుండంగా, ఆ తర్వాత తుపానుగా బలపడనుందని భారత వాతావరణ శాఖ (ఐఎండీ) వెల్లడించింది. ఈ తుపానుకు యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) సూచించిన 'సెన్యార్' అనే పేరును ఖరారు చేయనున్నారు. అరబిక్

వివరాలు 2లో..

## తేజస్ పైలట్ అంత్యక్రియలు..

### భర్తకు కన్నీటి వీడ్కోలు చెప్పిన భార్య అఫ్షాన్ అక్తర్



దుబాయ్ ఎయిర్ షోలో తేజస్ ఫైటర్ జెట్ కూలిపోవడంతో మృతిచెందిన పైలట్, వింగ్ కమాండర్ నమాన్ష్ సయాల్ అంత్యక్రియలు హిమాచల్ ప్రదేశ్ లో జరిగాయి. ఆదివారం (నవంబర్ 23) కాంగ్రా జిల్లాలోని

వివరాలు 2లో..

## సీఎం చంద్రబాబుపై ఘాటు విమర్శలు చేసిన జగన్

- చంద్రబాబు పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో ఉన్నారన్న జగన్
- పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శ
- దుబారా ఖర్చులకు కోట్లు కేటాయిస్తూ రైతులను విస్మరించారని ఆరోపణ
- ఉచిత పంటల బీమా, ఇన్‌పుట్ సబ్సిడీ వంటివి నిర్వీర్యం చేశారని ధ్వజం
- ప్రభుత్వ వైఫల్యాలపై రైతులు కాలర్ పట్టుకునే రోజు వస్తుందని హెచ్చరిక



ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ పాలనలో రైతులు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని, వారి బతుకులు ఆగమ్యగోచరంగా మారాయని వైసీపీ అధినేత జగన్ తీవ్రస్థాయిలో విమర్శించారు. రికార్డు స్థాయిలో పంటల ధరలు పతనమైనా ప్రభుత్వం కనీసం కన్నెత్తి చూడటం లేదని, ఇది చంద్రబాబు దుర్మార్గ పాలనకు నిదర్శనమని

వివరాలు 2లో..

### సింధూ ప్రాంతం భారత్ లో భాగమే..
## సరిహద్దులు ఏ క్షణాన్నైనా మారవచ్చు
### రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్



పాకిస్తాన్ లోని సింధూ భూభాగంపై రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ సంచలన కామెంట్స్ చేశారు. ప్రస్తుతం సింధూ భూభాగం పాకిస్తాన్ లో ఉండొచ్చుకానీ అది ఎప్పటికీ భారత్ లో భాగమే అన్నారు. సరిహద్దులు మారవచ్చు...

వివరాలు 2లో..

## 'నాసిన్' కేంద్రంలో ట్రైనీల ఇంటరాక్షన్ ప్రోగ్రామ్...

### ఉపరాష్ట్రపతితో కలిసి హాజరైన మంత్రి లోకేశ్



వివరాలు 2లో..

- పాలసముద్రం నాసిన్ కేంద్రంలో ఉపరాష్ట్రపతి, మంత్రి లోకేశ్ పర్యటన
- వికసిత్ భారత్ నిర్మాణంలో సివిల్ సర్వెంట్లదే కీలకపాత్రన్న ఉపరాష్ట్రపతి
- పన్ను ఎగవేతదారులను కఠినంగా అరికట్టాలని అధికారులకు సూచన
- జీఎస్టీని చరిత్రాత్మక సంస్కరణగా అభివర్ణించిన సీపీ రాధాకృష్ణన్
- బృంద స్ఫూర్తితో పనిచేయాలని యువ అధికారులకు దిశానిర్దేశం

## నా జీవిత కథను నేనే చెప్పాలి

- తన ఆటోబయోగ్రఫీ రాసే ఆలోచనలో ఎలాన్ మస్క్
- తన జీవిత పాఠాలను ఇతరులతో పంచుకోవాలని ఆసక్తి
- వాల్టర్ ఐసాక్‌సన్ బయోగ్రఫీ తర్వాత ఈ ప్రకటన
- మస్క్ రాజకీయ అభిప్రాయాలు, ఏఐ ప్రయోగాలపై పుస్తకంలో ప్రస్తావన?
- ఐసాక్‌సన్ పుస్తకం ఆధారంగా సినిమా నిర్మాణం

టెస్లా సీఈఓ, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ తన స్వీయచరిత్రను రాసే ఆలోచనలో ఉన్నారు. తన జీవితానుభవాలు, నేర్చుకున్న పాఠాలను ప్రపంచంతో పంచుకోవాలనే ఉద్దేశంతో ఉన్నట్లు సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ఎక్స్ వేదికగా వెల్లడించారు. ప్రముఖ రచయిత వాల్టర్ ఐసాక్‌సన్ 2023లో మస్క్‌పై రాసిన బెస్ట్



వివరాలు 2లో..

## బీహార్ ఎన్నికల్లో రిగ్గింగ్..



### ప్రశాంత్ కిశోర్ సంచలన ఆరోపణలు

- ఆధారాలు లేవు కానీ తన ఆరోపణలు మాత్రం నిజమేనన్న పీకే
- ఎక్కడో ఏదో తప్పు జరిగిందని సందేహం వ్యక్తం చేసిన జన్ సురాజ్ పార్టీ చీఫ్
- ఎన్నికల ముందు మహిళలకు రూ.10 వేలు పంచడంపై అధికార పార్టీపై ఫైర్

వివరాలు 2లో..

## నేడు సుప్రీంకోర్టుకు
# కొత్త సీజే...

### జస్టిస్ సూర్యకాంత్ గతంలో ఇచ్చిన కీలక తీర్పులు ఇవిగో!

- భారత 53వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సూర్యకాంత్
- సోమవారం బాధ్యతలు స్వీకరించనున్న నూతన సీజేఐ
- 2027 ఫిబ్రవరి 9 వరకు పదవిలో కొనసాగింపు
- ఆర్టికల్ 370, పెగాసస్, దేశద్రోహం వంటి సంచలన కేసుల్లో భాగస్వామ్యం
- హరియాణాలోని సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి సుప్రీంకోర్టు శిఖరాగ్రానికి

భారత న్యాయవ్యవస్థలో ఒక నూతన అధ్యాయానికి తెరలేవనుంది. సుప్రీం కోర్టు 53వ ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ)గా జస్టిస్ సూర్యకాంత్ సోమవారం ప్రమాణ స్వీకారం చేయనున్నారు. ప్రస్తుత సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ఆదివారం పదవీ విరమణ చేయనున్న నేపథ్యంలో,



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

### నేడు సుప్రీంకోర్టుకు కొత్త సీజే...

- మొదటి పేజి తరువాయి

ఆయన స్థానంలో జస్టిస్ సూర్యకాంత్ బాధ్యతలు చేపట్టను న్నారు. ఈ నియామకానికి సంబంధించిన ప్రక్రియ అక్టోబర్ 30న పూర్తయింది. ఆయన ఈ పదవిలో 2027 ఫిబ్రవరి 9 వరకు, అంటే సుమారు 15 నెలల పాటు కొనసాగుతారు. తన కెరీర్‌లో అనేక చరిత్రాత్మక, సంచలనాత్మక తీర్పులలో భాగస్వామి అయిన జస్టిస్ సూర్యకాంత్ నియామకంపై న్యాయవర్గాల్లో ఆసక్తి నెలకొంది.

**సాధారణ కుటుంబం నుంచి అత్యున్నత స్థాయికి..!**

జస్టిస్ సూర్యకాంత్ 1962 ఫిబ్రవరి 10న హర్యానాలోని హిసార్ జిల్లాకు చెందిన ఒక సాధారణ రైతు కుటుంబంలో జన్మించారు. తన న్యాయవాద వృత్తిని హిసార్ జిల్లా కోర్టులోనే ప్రారంభించి, ఆ తర్వాత పంజాబ్, హర్యానా హైకోర్టులో ప్రాక్టీస్ చేశారు. అంచెలంచెలుగా ఎదుగుతూ 2018లో హిమాచల్ ప్రదేశ్ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా నియమితులయ్యారు. అక్కడి నుంచి సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా పదోన్నతి పొందారు. రాజ్యాంగపరమైన అంశాలు, పౌర స్వేచ్ఛ, ఎన్నికల సంస్కరణలు, లింగ సమానత్వం వంటి అనేక కీలక కేసుల విచారణలో ఆయన తనదైన ముద్ర వేశారు.

**జస్టిస్ సూర్యకాంత్ కీలక తీర్పులు**

జస్టిస్ సూర్యకాంత్ తన కెరీర్‌లో దేశ గమనాన్ని ప్రభావితం చేసిన పలు రాజ్యాంగ ధర్మాసనాల్లో సభ్యుడిగా ఉన్నారు. ఆయన భాగస్వామి అయిన కొన్ని ముఖ్యమైన తీర్పులు ఇక్కడ ఉన్నాయి:ఆర్టికల్ 370 రద్దు: జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని రద్దు చేస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని సమర్థించిన చరిత్రాత్మక ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ సభ్యుడిగా ఉన్నారు. ఇది ఆధునిక భారత న్యాయ చరిత్రలో అత్యంత ప్రభావవంతమైన తీర్పులలో ఒకటిగా నిలిచిపోయింది.దేశద్రోహం చట్టం (సెక్షన్ 124%ూ%): వలసపాలకుల కాలం నాటి దేశద్రోహం చట్టం వినియోగాన్ని నిలిపివేస్తూ సుప్రీంకోర్టు ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వుల బెంచ్‌లో ఆయన కూడా ఉన్నారు. ఈ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం పునఃసమీక్షించే వరకు కొత్త ఎఫ్ఐఆర్‌లు నమోదు చేయవద్దని ఆ తీర్పు ఆదేశించింది. ఇది భావప్రకటనా స్వేచ్ఛకు దక్కిన గొప్ప విజయంగా పరిగణించబడింది. పెగాసస్ స్పైవేర్ కేసు: పెగాసస్ స్పైవేర్ ద్వారా నిఘా ఆరోపణలపై విచారణ జరిపిన ధర్మాసనంలో జస్టిస్ సూర్యకాంత్ పాలుపంచుకున్నారు. ఈ కేసులో సైబర్ నిపుణులతో ఒక కమిటీని నియమించిన కోర్టు.. "జాతీయ భద్రత పేరు చెప్పి ప్రభుత్వానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వలేం" అని స్పష్టం చేసింది.ఎన్నికల పారదర్శకత: బీహార్‌లో ఓటర్ల జాబితా సవరణ సందర్భంగా 65 లక్షల మంది ఓటర్లను తొలగించిన వివరాలను బయటపెట్టాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించిన బెంచ్‌లో ఆయన ఉన్నారు. ఇది ఎన్నికల ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేసింది.లింగ సమానత్వం: అన్యాయంగా పదవి నుంచి తొలగించబడిన ఒక మహిళా సర్పంచ్‌ను తిరిగి నియమించాలని తీర్పునివ్వడంతో పాటు, సుప్రీంకోర్టు సహా దేశంలోని అన్ని బార్ అసోసియేషన్లలో మహిళలకు మూడింట ఒక వంతు సీట్లు రిజర్వ్ చేయాలని ఆదేశించారు.పీఎం భద్రతా లోపం: 2022లో పంజాబ్‌లో ప్రధాని నరేంద్ర మోదీ పర్యటన సందర్భంగా జరిగిన భద్రతా లోపంపై విచారణకు జస్టిస్ ఇందు మల్హోత్రా నేతృత్వంలో కమిటీని నియమించిన ధర్మాసనంలో ఆయన భాగస్వామి.వన్ ర్యాంక్-వన్ పెన్షన్ (ఓఆర్ఓపీ): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఓఆర్ఓపీ పథకం రాజ్యాంగబద్ధమేనని ధ్రువీకరించిన బెంచ్‌లో ఆయన కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో, ఆయన పదవీకాలంలో భారత న్యాయవ్యవస్థలో మరిన్ని కీలక సంస్కరణలు, చరిత్రాత్మక తీర్పులు వెలువడతాయని నిపుణులు ఆశిస్తున్నారు.

### సింధూ ప్రాంతం భారత్ లో భాగమే.. సరిహద్దులు ఏ క్షణాన్నైనా మారవచ్చు

- మొదటి పేజి తరువాయి

ఆ ప్రాంతం భారత్ కు తిరిగి రావొచ్చని అన్నారు. 1947లో దేశ విభజన తర్వాత సింధు నదికి సమీపంలో ఉన్న సింధ్ ప్రావిన్స్ ఆ ప్రాంతంలో నివసించిన సింధీ ప్రజలు భారతదేశానికి వచ్చినా ఆ ప్రాంతం పాకిస్తాన్‌లోనే ఉండిపోయింది.. అక్కడినుంచి వచ్చిన సింధ్ హిందువులు ఈ విషయాన్ని అంగీకరించడం లేదన్నారు రాజ్ నాథ్ సింగ్.

ఎల్ కే అద్వానీ లాంటి సింధ్ హిందువులు ముఖ్యంగా అతని తరానికి చెందినవారు..భారత్ నుంచి సింధు భూభాగం విడిపోయవడాన్ని ఇప్పటికీ అంగీకరించలేదన్నారు. ఇదే విషయాన్ని లాల్ కృష్ణ అద్వానీ తన పుస్తకంలో రాశారని అన్నారు. సింధు ప్రాంతంలోనేకాదు.. భారతదేశం అంతటా, హిందువులు సింధు నదిని పవిత్రంగా భావిస్తారు.. సింధ్‌లోని చాలా మంది ముస్లింలు కూడా సింధు నది నీరు మక్కాలోని ఆబ్-ఎ-జంజామ్ కంటే తక్కువ పవిత్రమైనది విశ్వసిస్తారు.. అని అద్వానీ జీ కోట్ అని రాజ్ నాథ్ సింగ్ అన్నారు. తన సోషల్ మీడియాలో ప్లాట్ ఫాం %శ%లో ఓ పోస్ట్ షేర్ చేసిన రాజ్ నాథ్ సింగ్.. సింధు ప్రస్తావన తెస్తూ.. నేడు సింధ్ భూమి భారతదేశంలో భాగం కాకపోవచ్చు..కానీ నాగరికత ప్రకారం..సింధ్ ఎల్లప్పుడూ భారత్ లో భాగంగానే ఉంటుంది. భూమి విషయానికొస్తే సరిహద్దులు మారవచ్చు.. ఎవరికి తెలుసు..రేపు సింధ్ మళ్ళీ భారతదేశానికి తిరిగి రావచ్చు.. సింధు నదిని పవిత్రంగా భావించే మన సింధ్ ప్రజలు ఎల్లప్పుడూ మనవారే. వారు ఎక్కడ ఉన్నా వారు ఎల్లప్పుడూ మనవారే అని రక్షణ మంత్రి అన్నారు.గతంలో కూడా రాజ్ నాథ్ సింగ్ ఇలాంటి వ్యాఖ్యలే చేశారు. సెప్టెంబర్ 22 మొరాకోలో భారతీయ ప్రవాసులతో మాట్లాడుతూ..పీఓకేలో ప్రజలు ఆక్రమదారులనుంచి విముక్తి కోరుతున్నారు..ఎటువంటి చర్యలు లేకుండానే భారత్ పీఓకేను తిరిగి పొందుతుందని రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ అన్నారు.

### తేజస్ పైలట్ అంత్యక్రియలు..

- మొదటి పేజి తరువాయి

పాటియా ల్కర్ లో బాధాతప్త హృదయాలతో నమాన్ష్ సయాల్ కు వీడ్కోలు పలికారు. వింగ్ కమాండర్ గా పనిచేస్తున్న నమాన్ష్ భార్య అఫ్షాన్ అక్తర్ కన్నీటితో నివాళు లర్పించారు. సయాల్ భౌతిక కాయాన్ని ఆయన పూర్వీకుల గ్రామం అయిన పాటియాల్కర్ లో ప్రభుత్వ లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించారు. 34ఏళ్ల నమాన్ష్ సయాల్ కు భార్య , ఆరేళ్ల కూతురు, తల్లిదండ్రులు ఉన్నారు. సయాల్ మరణవార్తతో గ్రామం మొత్తం శోకసంద్రంలో మునిగిపోయింది. వింగ్ కమాండర్ సయాల్ అంకిత భావం గల యుద్ధ పైలట్ అని IAF కొనియాడింది. అచంచలమైన నిబద్ధత, అసాధారణ నైపుణ్యం, అలుపెరుగని కర్తవ్య దీక్షతో దేశానికి సేవ చేశారని , ఆయన మృతికి తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ , విషాద సమయంలో పైలట్ కుటుంబానికి అండగా నిలుస్తామని IAF తెలిపింది. దుబాయ్ ఎయిర్ షో సందర్భంగా అల్ మక్తూమ్ ఎయిర్ బేస్ లో నెగెటివ్ జి విన్యాసం చేస్తుండగా తేజస్ ఫైటర్ జెట్ కూలిపోవడంతో శుక్రవారం వింగ్ కమాండ్ నమాన్ష్ సయాల్ ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనపై దర్యాప్తుకు కోర్ట్ ఆఫ్ ఎంక్వైరీ ని ఆదేశించింది IAF %రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్ సహా ఉన్నతాధికారులు వింగ్ కమాండర్ సియాల్‌కు నివాళులర్పించారు. తేజస్‌ను తయారు చేసే హిందూస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (%నూూ%) కూడా IAF పైలట్ దురదృష్టవశాత్తూ మరణం పట్ల విచారం వ్యక్తం చేసింది.

### నా జీవిత కథను నేనే చెప్పాలి

- మొదటి పేజి తరువాయి

సెల్లర్ బయోగ్రఫీ గురించి ఒక యూజర్ చేసిన పోస్ట్‌కు మస్క్ స్పందించారు. "నా కథను నేనే చెప్పాలి. నా జీవితంలో నేను నేర్చుకున్న పాఠాలను ఇతరులకు ఉపయోగపడేలా పంచుకోవాలి" అని ఆయన తన పోస్ట్‌లో పేర్కొన్నారు. ఐసాక్‌సన్ పుస్తకం మస్క్ బాల్యం నుంచి 2022లో ట్విట్టర్ కొనుగోలు వరకు అనేక విషయాలను ప్రస్తావించినా, ఇంకా చెప్పాల్సిన కథలు చాలా ఉన్నాయని మస్క్ భావిస్తున్నట్లు తెలుస్తోంది.ఒకవేళ మస్క్ పుస్తకం రాస్తే, 2023 నుంచి 2025 మధ్య కాలంలోని కీలక పరిణామాలకు అందులో చోటు దక్కే అవకాశం ఉంది. ముఖ్యంగా ఆయన రాజకీయ రంగ ప్రవేశం, ట్రంప్‌కు మద్దతు, టెస్లా భవిష్యత్ ప్రణాళికలు, ఆప్టిమస్ రోబో ద్వారా 20 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువ లక్ష్యం, %ఇూ×% ద్వారా కృత్రిమ మేధస్సు రంగంలో చేస్తున్న ప్రయోగాలు వంటి అంశాలను వివరించవచ్చని అంచనా వేస్తున్నారు.ఇదిలా ఉండగా, మస్క్‌కు అత్యంత దగ్గరగా ఉండి బయోగ్రఫీ రాసిన ఐసాక్‌సన్ సైతం ఇటీవల మస్క్ రాజకీయ ప్రవేశాన్ని విమర్శించడం గమనార్హం. మరోవైపు, ఐసాక్‌సన్ రాసిన పుస్తకం ఆధారంగా ప్రముఖ ఫిల్మ్ స్టూడియో %ూ%24 ఒక సినిమాను కూడా నిర్మిస్తోంది. దీనికి డారెన్ ఆరోనాఫ్‌స్కీ దర్శకత్వం వహించనున్నారు. పుస్తకం, సినిమా ఆలోచనలు ఉన్నప్పటికీ, మస్క్ ప్రస్తుతం తన పూర్తి దృష్టిని టెస్లాపైనే కేంద్రీకరించినట్లు తెలుస్తోంది.

# మానవ రూపంలో అవతరించిన దేవుడు సత్యసాయి

- మొదటి పేజి తరువాయి

ఎల్లప్పుడూ సాయపడు, ఎవరినీ నొప్పించకు" అనే బాబా బోధనలు విశ్వవ్యాప్తమని ఆయన అన్నారు. ఆదివారం పుట్టపర్తిలో జరిగిన సత్యసాయి బాబా శత జయంతి వేడుకల్లో ముఖ్యమంత్రి పాల్గొని ప్రసంగించారు.ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "ఒక గొప్ప సంకల్పంతో 1926 నవంబర్ 23న సత్యసాయి బాబా ఈ పుణ్యభూమిలో అవతరించారు. తన 86 ఏళ్ల జీవితాన్ని ఇక్కడే గడిపి, భగవాన్ సాయి తత్వాన్ని ప్రపంచానికి అందించారు. జ్ఞానాన్ని పంచి, సరైన మార్గాన్ని చూపించారు" అని స్మరించుకున్నారు. కేవలం 8 ఏళ్ల వయసు నుంచే ప్రార్థనలు, కీర్తనలు, భజనలతో దైవిక ఆలోచనలున్న వ్యక్తిగా బాబా ఉండేవారని తెలిపారు. 14 ఏళ్ల వయసులో, 1940 మే 23న, తన అసలు పేరు సత్యనారాయణ రాజును త్యజించి, తనను తాను 'సత్యసాయి'గా ప్రకటించుకున్నారని వివరించారు. దేవుళ్లు ఎక్కడో ఒకచోట అవతరిస్తారని, కానీ సత్యసాయి ఈ పవిత్ర భూమిని ఎంచుకున్నారని అన్నారు. చిత్రావతి నది ఒడ్డున ఉన్న పుట్టపర్తిని ఆధ్యాత్మిక, దైవిక కేంద్రంగా మార్చారని చంద్రబాబు ప్రశంసించారు.సత్యం, ధర్మం, శాంతి, ప్రేమ, అహింస అనే పంచ సూత్రాలతో సత్యసాయి బాబా ఒక నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. 1960లో సత్యసాయి సంస్థల స్థాపనతో ఆయన సేవలు విస్తృత రూపాన్ని సంతరించుకున్నాయని గుర్తుచేశారు. విశ్వశాంతి, విశ్వమానవ సౌభాగ్యం, సకల జనుల సంక్షేమాన్ని బాబా ఆకాంక్షించారని, అందుకే దేశవిదేశాల నుంచి ఎందరో సంపన్నులు, ప్రముఖులు స్వచ్ఛందంగా పుట్టపర్తికి వచ్చి ఆయన సేవా మార్గాన్ని అనుసరించారని తెలిపారు. ఎక్కడా దొరకని ప్రశాంతతను వారు ఇక్కడ పొందారని చెప్పారు.సత్యసాయి బాబా భౌతికంగా మన మధ్య లేకపోయినా, ఆయన స్ఫూర్తి ఈ ప్రదేశమంతా నిండి ఉందని చంద్రబాబు అన్నారు. ప్రశాంతి నిలయాన్ని ఒక 'ఎనర్జీ సెంటర్' (శక్తి కేంద్రం)గా అభివర్ణించారు. సరిగ్గా 75 ఏళ్ల క్రితం ఇదే రోజున నిర్మించిన ప్రశాంతి నిలయం, ఆధ్యాత్మిక వేడుకలకు వేదికగా, భక్తుల కష్టనష్టాలకు పరిష్కార వేదికగా నిలిచిందని కొనియాడారు. 'మానవ సేవే మాధవ సేవ' అని విశ్వసించిన బాబా, సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ ద్వారా తన సేవలను మరింత విస్తరించారని తెలిపారు. వైద్యం, విద్య, తాగునీరు, మానసిక సంతృప్తి వరకు ప్రతీదాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చారని అన్నారు.సత్యసాయి ట్రస్ట్ సేవలను వివరిస్తూ... 102 సత్యసాయి పాఠశాలల్లో 60,000 మంది విద్యార్థులు ఉచిత విద్యను పొందుతున్నారని, ట్రస్ట్ ఆధ్వర్యంలోని ఆసుపత్రుల ద్వారా ప్రతిరోజూ 3,000 మందికి వైద్య సేవలు అందుతున్నాయని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడులోని 1,600 గ్రామాల్లో రూ. 550 కోట్ల వ్యయంతో 30 లక్షల మందికి పైగా ప్రజల దాహార్తిని తీర్చారని, చెన్నై తాగునీటి ప్రాజెక్టు ఆధునికీకరణకు రూ. 250 కోట్లు ఖర్చు చేశారని వివరించారు. నేడు సత్యసాయి ట్రస్ట్ 140 దేశాల్లో 2,000 కేంద్రాలతో విస్తరించిందని, సత్యసాయి ఇంటర్నేషనల్ ఆర్గనైజేషన్ ప్రపంచవ్యాప్తంగా 10 జోన్లలో సాయి తత్వాన్ని, సేవలను ముందుకు తీసుకెళ్తోందని చెప్పారు. సత్యసాయి సంస్థల్లో 7.50 లక్షల మంది సేవా సభ్యులు ఉండటం గర్వకారణమని అన్నారు. సత్యసాయి సేవలను ప్రపంచానికి చాటిచెప్పేందుకే రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఈ వేడుకలను నిర్వహిస్తోందని చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణలో కూడా అధికారికంగా శత జయంతి వేడుకలను నిర్వహిస్తున్నందుకు ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన అభినందించారు.ఈ వేడుకల్లో ఉపరాష్ట్రపతి సి. పి. రాధాకృష్ణన్, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి నారా లోకేశ్ సహా పలువురు ప్రముఖులు పాల్గొని సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు.

## భారత్ ఒక హిందూ దేశం

భారత్ ఒక హిందూ సమాజమని, ఇది ఒక హిందూ దేశమని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్ స్పష్టం చేశారు. ఆదివారం లక్నోలో జరిగిన 'దివ్య గీతా ప్రేరణ ఉత్సవ్' కార్యక్రమంలో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా హాజరయ్యారు.ఈ సందర్భంగా మోహన్ భగవత్ మాట్లాడుతూ.. భగవద్గీత బోధనలు ప్రతీ యుగానికి, ప్రతీ పరిస్థితికి మార్గనిర్దేశం చేస్తాయని అన్నారు. "ప్రస్తుతం సమాజంలో భౌతిక సంపద పెరుగుతున్నప్పటికీ, శాంతి, నైతికత, సంతృప్తి కొరవడుతున్నాయి. దీనికి పరిష్కారం మన సనాతన జీవన విలువలలోనే ఉంది," అని ఆయన అభిప్రాయపడ్డారు. సమస్యల నుంచి పారిపోకుండా, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలని శ్రీకృష్ణుడు గీతలో బోధించారని గుర్తు చేశారు.భారతదేశ చరిత్రను ప్రస్తావిస్తూ, ఒకప్పుడు విశ్వగురువుగా వెలుగొందిన మన దేశంపై శతాబ్దాల పాటు దండయాత్రలు జరిగాయని, ఆలయాలను ధ్వంసం చేసి బలవంతపు మతమార్పిడులకు పాల్పడ్డారని ఆవేదన వ్యక్తం చేశారు. "అయితే, ఆ దండయాత్రల రోజులు ఇప్పుడు పోయాయి. మనం అయోధ్య రామమందిరంపై కాషాయ పతాకాన్ని

ఎగురవేశాం," అని ఆయన అన్నారు. ఎన్ని అణచివేతలు ఎదురైనా దేశ సాంస్కృతిక గుర్తింపు చెక్కుచెదరలేదని తెలిపారు.పౌరులందరూ ధర్మం, కర్తవ్యం, సేవ, త్యాగం వంటి విలువలను అలవరచుకోవాలని భగవత్ పిలుపునిచ్చారు. 1857 సిపాయిల తిరుగుబాటు అమరవీరులు, చంద్రశేఖర్ ఆజాద్ వంటి స్వాతంత్ర్య సమరయోధులు తమ జీవితకాలంలో విజయాన్ని చూడకపోయినా, వారి త్యాగాలు నేటి తరానికి స్ఫూర్తిగా నిలుస్తున్నాయని కొనియాడారు.

## బీహార్ ఎన్నికల్లో రిగ్గింగ్..

బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జన్ సురాజ్ పార్టీ (జేఎస్పీ) ఒక్క సీటు కూడా గెల్చుకోకపోవడంపై ఆ పార్టీ చీఫ్, ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ తాజాగా మరోమారు స్పందించారు. మొన్నటి ఎన్నికల్లో ఎక్కడో ఏదో తప్పు జరిగిందని సందేహం వ్యక్తం చేశారు. పోలింగ్ కు ముందు తమ బృందం సేకరించిన ప్రజాభిప్రాయానికి, ఎన్నికల ఫలితాలకు అస్సలు సంబంధమే లేదని చెప్పారు. ప్రజాభిప్రాయానికి పూర్తి వ్యతిరేకంగా ఫలితాలు వచ్చాయని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో రిగ్గింగ్ జరిగిందని ప్రశాంత్ కిశోర్ ఆరోపించారు. అయితే, ఈ విషయాన్ని నిరూపించేందుకు తనవద్ద సరైన ఆధారాలు లేవని కూడా ఆయన చెప్పారు. తన పార్టీ ఒక్క సీటును కూడా గెల్చుకోలేకపోవడం తనకు బాధ కలిగించిందని అన్నారు. ఈ ఓటమితో తన రాజకీయ జీవితం ముగిసిందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఆయన తోసిపుచ్చారు. వచ్చే ఐదేళ్లు బీహార్ లోనే ఉంటానని, ప్రజల్లోకి వెళతానని ప్రశాంత్ కిశోర్ పేర్కొన్నారు. ఈవీఎంలను మార్చారని ఆరోపించాలంటూ తనను కొందరు కోరుతున్నారని ప్రశాంత్ కిశోర్ మీడియాకు తెలిపారు. అయితే, ఓటమి పాలైన తర్వాత ప్రతీ అభ్యర్థి చేసే ఆరోపణలు ఇవేనని అన్నారు. అదే సమయంలో ప్రజలకు అస్సలు పరిచయమే లేని పార్టీలకు కూడా లక్షలాది ఓట్లు పోలవడంపై తనకు అనుమానాలు ఉన్నాయని చెప్పారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరిగాయనేం దుకు ప్రస్తుతానికి తన వద్ద ఆధారాలు లేవని ఆయన వివరించారు.అయితే, ప్రాథమికంగా ఏదో జరిగిందనేది మాత్రం స్పష్టమని, అదేంటనేదానికి ప్రస్తుతం తన వద్ద సమాధానం లేదన్నారు. క్షేత్రస్థాయిలో చాలా విషయాలు పొంతన కుదరడం లేదని ఆయన చెప్పారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన తర్వాత అధికార ఎన్డీయే కూటమి రాష్ట్రంలోని మహిళలకు రూ.10 వేలు పంచడంపై ప్రశాంత్ కిశోర్ విమర్శలు చేశారు. ఎన్నికల ముందు ప్రభుత్వం ఆ పథకం తీసుకురాకుంటే ఎన్డీయే కూటమి ఘోరంగా ఓటమి పాలయ్యేదని పీకే అభిప్రాయపడ్డారు.

## 'నాసిన్' కేంద్రంలో ట్రైనీల ఇంటరాక్షన్ ప్రోగ్రామ్...

శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్, ఇన్‌డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ కేంద్రంలో సివిల్ సర్వీసెస్ ఆఫీసర్ ట్రైనీలతో జరిగిన ముఖాముఖి కార్యక్రమంలో భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ తో కలిసి రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువ అధికారులను ఉద్దేశించి ఉపరాష్ట్రపతి మాట్లాడుతూ, 'వికసిత్ భారత్' నిర్మాణంలో సివిల్ సర్వెంట్లు కీలకపాత్ర పోషించాలని, దేశాభివృద్ధికి అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

జీఎస్టీని ఒక చరిత్రాత్మక సంస్కరణగా అభివర్ణించిన ఆయన, ఇది భారత పరోక్ష పన్నుల వ్యవస్థను ఎంతో సరళీకృతం చేసిందన్నారు. పన్ను ఎగవేతదారులను కఠినంగా అరికట్టాల్సిన బాధ్యత అధికారులపై ఉందని స్పష్టం చేశారు. సమాజ ప్రయోజనాల కోసం రూపొందించిన చట్టాలను కచ్చితంగా అమలు చేసినప్పుడే వాటి ఫలాలు ప్రజలకు అందుతాయని తెలిపారు. అధికారులు వ్యక్తిగత ప్రతిభ కంటే బృంద ప్రతిభకే అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. సమష్టి కృషితోనే గొప్ప లక్ష్యాలను సాధించగలమని అన్నారు. నిరంతరం నైపుణ్యాలను మెరుగుపరుచుకోవడానికి '%ఱ+ూ% కర్మయోగి' ప్లాట్‌ఫాం ఒక అద్భుతమైన వేదిక అని ప్రశంసించారు. వేగంగా మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా ఎప్పటికప్పుడు అప్‌డేట్ అవ్వాలని, నూతన సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని యువ అధికారులకు దిశానిర్దేశం చేశారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 2024లో ఈ నాసిన్ ప్రాంగణాన్ని ప్రారంభించిన విషయాన్ని ఉపరాష్ట్రపతి గుర్తుచేశారు. అప్పటి నుంచి ఈ కేంద్రం కస్టమ్స్, జీఎస్టీ పరిపాలనలో దేశంలోనే ఒక ప్రముఖ శిక్షణా సంస్థగా మారిందని కొనియాడారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ వంటి దార్శనిక నాయకుల వల్లే బలమైన, ఆత్మనిర్భర్ భారత్‌కు పునాదులు పడ్డాయని, వారి స్ఫూర్తితో అధికారులు ముందుకు సాగాలని అన్నారు.అంతకుముందు నాసిన్ కేంద్రానికి చేరుకున్న ఉపరాష్ట్రపతి రాధాకృష్ణన్, మంత్రి లోకేశ్ కు అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఉపరాష్ట్రపతి కార్యదర్శి అమిత్ ఖరే, నాసిన్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## సెన్యార్' వస్తోంది.. మళ్లీ అలజడి రేపుతోంది..!

- మొదటి పేజి తరువాయి

భాషలో 'సెన్యార్' అంటే 'సింహం' అని అర్థం. ఈ నేపథ్యంలో ఏపీ, తమిళనాడు, ఒడిశా, బెంగాల్ వంటి తీర ప్రాంత రాష్ట్రాలు అప్రమత్తమవుతున్నాయి. తుపాను గమనం, దాని ప్రభావంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

**దశలవారీగా బలపడనున్న వ్యవస్థ**

ప్రస్తుతం సుస్పష్టంగా కొనసాగుతున్న అల్పపీడన ప్రాంతం, పశ్చిమ-వాయవ్య దిశగా ప్రయాణిస్తూ నవంబర్ 24 నాటికి దక్షిణ బంగాళాఖాతంలో వాయుగుండంగా మారే అవకాశం ఉందని ఐఎండీ అధికారులు అంచనా వేస్తున్నారు. వాయుగుండంగా మారిన తర్వాత, కేవలం 48 గంటల వ్యవధిలోనే ఇది మరింత బలపడి తుపానుగా రూపాంతరం చెందుతుందని స్పష్టం చేశారు. తుపాను ఏర్పడే అవకాశాలు గణనీయంగా ఉన్నాయని నిర్ధారించుకున్న తర్వాత, ఐఎండీ శనివారం ఒక ప్రత్యేక సందేశాన్ని జారీ చేసింది. ఇలాంటి హెచ్చరికలు జారీ చేయడం వాతావరణ శాఖ ప్రోటోకాల్‌లో ఒక భాగం. వాతావరణ పరిస్థితులు తీవ్రంగా మారుతున్నాయని చెప్పడానికి ఇది ఒక సంకేతం.

**అధికార యంత్రాంగం అప్రమత్తం**

ఈ వాతావరణ మార్పులను తాము నిశితంగా గమనిస్తున్నామని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ మహాపాత్ర తెలిపారు. ఈ వ్యవస్థ వాయుగుండంగా మారిన క్షణం నుంచి ప్రతి 6 గంటలకు ఒకసారి, తుపానుగా రూపాంతరం చెందిన తర్వాత ప్రతి 3 గంటలకు ఒకసారి ప్రత్యేక బులెటిన్లను విడుదల చేస్తామ ని ఆయన వివరించారు. దీనివల్ల ప్రజలను, ప్రభుత్వ యంత్రాం గాన్ని ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయడానికి వీలవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఇవి ప్రాథమిక హెచ్చరికలు మాత్రమేనని, తుపాను తీరం దాటే ప్రదేశం, సమయంపై స్పష్టత రావడానికి మరికొంత సమయం పడుతుందని అన్నారు.

**అండమాన్‌కు భారీ వర్ష సూచన**

తుఫాను ప్రభావంతో నవంబర్ 22 నుంచి 27 వరకు అండమాన్, నికోబార్ దీవుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఐఎండీ హెచ్చరించింది. ఈ సమయంలో గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు వీస్తాయని తెలిపింది.

అల్పపీడన వ్యవస్థ బలపడే కొద్దీ గాలి వేగం మరింత పెరిగే ప్రమాదం ఉందని, అందువల్ల మత్స్యకారులు తక్షణమే సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఇప్పటికే సముద్రంలో ఉన్నవారు వెంటనే సురక్షిత ప్రాంతాలకు తిరిగి రావాలని సూచించింది.

**గమనంపై వీడని ఉత్కంఠ**

ప్రముఖ ప్రైవేట్ వాతావరణ సంస్థ స్కైమెట్ వెదర్ కూడా ఈ వ్యవస్థ తుపానుగా మారుతుందని అంచనా వేసింది. అయితే, దాని మార్గంపై ఇప్పటికీ అనిశ్చితి నెలకొందని స్కైమెట్ చీఫ్ జి.పి. శర్మ పేర్కొన్నారు. ప్రస్తుత అంచనాల ప్రకారం, ఈ తుపాను తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తీరాలను వదిలిపెట్టి, పశ్చిమ బెంగాల్ లేదా బంగ్లాదేశ్ వైపు పయనించే అవకాశాలు ఉన్నాయని ఆయన విశ్లేషించారు.

అయినప్పటికీ, బంగాళాఖాతంలో ఏర్పడే తుపానుల గమనాన్ని ముందుగా అంచనా వేయడం చాలా కష్టమని, అల్పపీడన వ్యవస్థ మరింత బలపడ్డాకే దాని మార్గంపై ఒక స్పష్టత వస్తుందని తెలిపారు. భారతదేశ ప్రధాన భూభాగంపై దాని ప్రభావం ఏ మేరకు ఉంటుందో చెప్పడానికి మరికొన్ని రోజులు పడుతుందని అధికారులు స్పష్టం చేస్తున్నారు. ప్రజలు అనవసరమైన ఆందోళనకు గురికావొద్దని, అధికారిక ప్రకటనల కోసం వేచి చూడాలని సూచించారు.

## సీఎం చంద్రబాబుపై ఘాటు విమర్శలు చేసిన జగన్

- మొదటి పేజి తరువాయి

ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రైతులు తమ పంటలను తామే ట్రాక్టర్లతో దున్నేసుకునే దయనీయ పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ మేరకు జగన్ ఒక సుదీర్ఘ ప్రకటన విడుదల చేశారు. "చంద్రబాబు గారూ, మీ దుర్మార్గ పాలనతో రైతుల ఒంటి మీద చొక్కా కూడా లేకుండా చేసి, ఇప్పుడు మళ్లీ వారి కాలర్ ఎగరేసేలా చేస్తామంటూ ప్రగల్భాలు పలకడం సిగ్గుచేటు. రైతుల కష్టాలు, కన్నీళ్లు కనిపించకుండా చేసేందుకే 'రైతన్నా.. మీకోసం' పేరుతో డైవర్షన్ పబ్లిసిటీ స్టంట్లు చేస్తున్నారు. గత 18 నెలల కాలంలో మీరు రైతుల కోసం ఎక్కడ, ఎప్పుడు నిలబడ్డారో చెప్పాలి" అని జగన్ నిలదీశారు.ప్రభుత్వం దుబారా ఖర్చులు చేస్తోందంటూ జగన్ తీవ్రంగా స్పందించారు. "మీరు తిరగడానికి మూడు విమానాలు, ఆరు హెలికాప్టర్లు, మీ విదేశీ పర్యటనలు, రాజకీయ కక్ష సాధింపు కేసుల కోసం లాయర్లకు, మీ పబ్లిసిటీ పిచ్చికి, మీకు డప్పు కొట్టే ఎల్లో మీడియాకు కోట్లాది రూపాయలు తగలేస్తున్నారు గానీ, రైతులను ఆదుకోవడానికి మాత్రం మీకు మనసు రావడం లేదు" అని ఆయన ఆరోపించారు. పది వేల మందితో టెలికాన్ఫరెన్స్ పెట్టామని గొప్పలు చెప్పుకోవడం కాదని, పది మంది కలెక్టర్లకు ఫోన్ చేసి ధరల స్థిరీకరణకు నిధులు కేటాయించి రైతులను ఆదుకోవాలని ఎందుకు ఆదేశించలేకపోయారని ప్రశ్నించారు.ధాన్యం, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తితో పాటు గతంలో కందులు, మినుములు, మిర్చి, పొగాకు, ఉల్లి, మామిడి వంటి పంటల ధరలు దారుణంగా పడిపోయినా ప్రభుత్వంలో చలనం లేదని జగన్ విమర్శించారు. "ఈ 18 నెలల్లో 16 సార్లు ప్రకృతి విపత్తులు వస్తే ఒక్కసారైనా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చి ఆదుకున్నారా? రైతుల పక్షాన మేము పోరాడితే మాపై ఎదురుదాడి చేస్తూ, అన్యాయంగా కేసులు పెడుతున్నారు. మిర్చి, మామిడి రైతుల విషయంలో చేసిన హడావుడి ప్రకటనలు ఆచరణలో ఏమయ్యాయి?" అని ధ్వజమెత్తారు.తమ ప్రభుత్వ హయాంలో రైతులకు కల్పించిన భద్రత, భరోసాలను ఈ ప్రభుత్వం పూర్తిగా నిర్వీర్యం చేసిందని జగన్ ఆరోపించారు. "ఉచిత పంటల బీమాను రద్దు చేశారు. రైతులకు ఇవ్వాల్సిన రూ.600 కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీ బకాయిలు ఎప్పుడిస్తారు? ఎన్నికల్లో 'అన్నదాతా సుఖీభవ' కింద ఏటా రూ.20 వేలు ఇస్తామని చెప్పి, రెండేళ్లకు ఇచ్చింది కేవలం రూ.10 వేలు మాత్రమే. ఆర్బీకేలు, ఇ-క్రాప్, పొలం వద్దే పంట కొనుగోలు వంటి వ్యవస్థలన్నీ నాశనం చేశారు. రైతులు ఎరువుల కోసం బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించే దుస్థితికి తెచ్చారు" అని జగన్ విమర్శించారు.ఈ పరిస్థితుల్లో ప్రభుత్వ మోసాలను, వంచనను, నిర్లక్ష్యాన్ని ప్రశ్నిస్తూ, చంద్రబాబు కాలర్‌తో పాటు ఆయన పార్టీ నేతల కాలర్‌ను పట్టుకోవడానికి రైతులు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని మర్చిపోవద్దని జగన్ తీవ్రంగా హెచ్చరించారు.

## ప్రమాదంశాత్తు మరణించిన కార్యకర్తల కుటుంబాలకు అండగా జనసేన పార్టీ



**గాజువాక :పెన్ పవర్ , నవంబర్ 23** జనసేన పార్టీ అధ్యక్షుడు , ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ జనసేన పార్టీ జెండా పట్టుకున్న ప్రతి కార్యకర్తకి కూడా ఆర్థిక భరోసా కల్పించాలని ఉద్దేశంతో క్రియాశీల సభ్యత్వ నమోదు ప్రారంభించారు . అందులో భాగంగా ప్రమాదవశాత్తు మరణించిన కుటుంబాలకు తాడేపల్లి అన్నపూర్ణ కన్వెన్షన్ లో జనసేన పార్టీ శాసనమండలి సభ్యుడు , ప్రధాన కార్యదర్శి నాగ బాబు , జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఏం ఎస్ ఏం ఈ చైర్మన్ శివశంకర్ రావు చేతుల మీదుగా ఇటీవలే రైలు ప్రమాదంలో మరణించిన కొనదం.మాధురి కుటుంబానికి 5 లక్షల రూపాయలు చెక్కుని అందజేశారు . ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం శాసనసభ్యుడు బొలిశెట్టి శ్రీనివాస్ , పలు కార్పొరేషన్ చైర్మన్లు డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం । మన్యం । విజయనగరం । విశాఖపట్నం । అనకాపల్లి । అల్లూరి జిల్లా

# ప్రజల కోసం కలెక్టర్ విజ్ఞప్తి 1100,
# మీకోసం సేవలను వినియోగించుకోండి



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 23 :**జిల్లా ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్క రించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని సోమవారం ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం వరకు కలెక్టరేట్‌లో నిర్వహి స్తున్నట్టు జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ తెలిపారు.కార్యక్రమంలో అన్ని శాఖల జిల్లా అధికారులు ఒకే చోట అందుబా టులో ఉంటారని, ప్రజలు తమ సమస్యలకు సంబం ధించిన అర్జీలను పూర్తి వివరాలతో సమర్పించా లని సూచించారు. గతంలో ఇచ్చిన అర్జీలకు సంబంధించిన రసీదులు తప్పనిసరిగా తీసుకుని రావాలని, తద్వారా సమస్యల పరి ష్కార ప్రక్రియ వేగవంతం అవుతుందని కలెక్టర్ తెలిపారు.అర్జీల స్థితి, సమస్య పరిష్కారం వంటి వివరాలు ఫోన్‌కు మెసేజ్ రూపంలో అందుతాయని చెప్పారు. నోటీసులు, ఎండా ర్స్మెంట్లు వాట్సాప్ ద్వారా పంపడంతో పాటు రిజిస్టర్డ్ పోస్టు ద్వారా కూడా పంపుతున్నట్టు వెల్లడించారు. అర్జీ పూరిస్తుంటే అత్యంత స్ప ష్టంగా, సరిగా వివరాలు నమోదు చేయాల్సింది గా సూచించారు.

కాల్ సెంటర్ 1100 ప్రజలకు అత్యంత ఉపయోగకర సేవ

అర్జీదారులు తమ ఫిర్యాదుల స్థితి తెలుసు కోవడానికి లేదా పరిష్కారం ఆలస్యమైతే కారణాలు తెలుసుకోవడానికి 1100 కాల్ సెంటర్ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ హరేంధిర ప్రసాద్ కోరారు.అదేవిధంగా, కొత్త అర్జీలు నమోదు చేసుకోవడానికి మీకోసం ఏపీ. జీవోవి .ఇన్ వెబ్‌సైట్‌ను ఉపయోగించవ చ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలకు త్వరిత పరిష్కారం పొందాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## అన్ని వర్గాలను ఆకట్టుకునే చిత్రం "లవర్స్ క్రైమ్"



విశాఖపట్నం : అన్ని వర్గాల ప్రజలను ఆకట్టుకునే విధంగా తమ చిత్రం లవర్స్ క్రైమ్ ఆకట్టుకుంటుందని చిత్ర యూనిట్ సభ్యులు తెలిపారు. నగరంలోని వీ జే ఎఫ్ ప్రెస్ క్లబ్ లో లవర్స్ క్రైమ్ చిత్ర యూనిట్ ఆదివారం సందడి చేసింది. ఈ సందర్భంగా చిత్ర దర్శకుడు ఉదయ్ కుమార్ మాట్లాడుతూ.. యువత పెడదోవ పట్టకుండా ఉండేందుకు తమ చిత్రం దోహదం చేస్తుందని తెలిపారు. చిత్ర కథానాయక నిహారిక మాట్లాడుతూ.. తను చిత్రంలో విద్యార్థి పాత్రను పోషిస్తున్నానని , నటనకు మంచి ఆస్కారం చిత్రంగా లవర్స్ క్రైమ్ నిలుస్తుందని అన్నారు. ఇదిలా ఉండగా తమ చిత్రం డిసెంబర్ లేదా జనవరి నెలలో విడుదలయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ మీడియా సమావేశంలో చిత్ర దర్శకుడు, కథానాయిక తో పాటు ఇతర నటులు, సాంకేతిక సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో యువకుడు శ్రీధర్ మృతి

- మృతుని భార్య పిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాము.
- ముంచంగిపుట్టు ఎస్ఐ జే రామకృష్ణ.







**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 23.**మండలంలో గల కించాయిపుట్టు పంచాయతీ, మర్రిపుట్టు గ్రామస్తుడు కిముడు శ్రీధర్ (25) విద్యుత్ షాక్ తో మరణించినట్లు ముంచంగిపుట్టు ఎస్సై జే రామకృష్ణ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీధర్ తన ఇంట్లో ఉన్న ఎలక్ట్రికల్ స్టవ్ ను రిపేర్ చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ విద్యుత్ షాక్ తగిలిందని, అంబులెన్స్ లో ముంచంగిపుట్టు హాస్పిటల్ కి తరలించగా సీహెచ్ సి లో చికిత్స పొందుతూ మరణించాడన్నారు. మృతుని భార్య కిముడు ఈశ్వరమ్మ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిందని, సదరు సంఘటనపై ముంచంగిపుట్టు స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు. మృతుడు శ్రీధర్ కు భార్యతో పాటు ఓ బాబు ఉన్నట్టు ఎస్ఐ తెలిపారు. జరిగిన ఘటనపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని ముంచంగిపుట్టు మండల టీడిపి అధ్యక్షురాలు కిల్లో సన్యాసమ్మ తెలిపారు. జరిగిన ఘటన తెలుసుకొని హుటాహుటిన వివిధ పార్టీలా నాయకులు ఆసుపత్రిలో వెళ్ళి ఘటనపై ఆరా తీసి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబాన్ని పరామర్శించిన వారిలో వైస్ ఎంపిపి పి సత్యనారాయణ, సర్పంచ్ లు కొర్ర త్రినాథ్, సీసా త్రినాథ్, మాజీ ఎంపీపీ కొండలరావు, గిరిజన సంఘం నాయకులు ఎంఎం శ్రీను, గణపతి తదితరుల పాల్గొన్నారు.

## పోలవరం ప్రాజెక్ట్ బాంబు పేలుళ్లు, దుర్గ కాలనీవాసులలో భయాందోళన,






- సమాచారం ఇవ్వకుండా బాంబు పేలుళ్లు
- తూతు మంత్రంగా అధికారులు పరిశీలన
- ఎమ్మార్పీఎస్ యూత్ నాయకులు తుమ్మలపల్లి పండు

**పాయకరావుపేట పెన్ పవర్ నవంబర్ 24 :** రాష్ట్ర అభివృద్ధి కొరకు రాష్ట్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు పనులు చేపట్టిన మాట విధితమే అనకాపల్లి జిల్లా పాయకరావుపేట మండలం పాయకరావుపేట గ్రామ దుర్గా కాలనీ పేదలు నివాసముంటున్న పరిసర ప్రాంతంలో పోలవరం వారు కొండను బ్లాస్టింగ్ చేసే విధానంలో సరైన విధి విధానాలను పాటించకుండా బాంబులు పేలుస్తున్నారని ఎమ్మార్పీఎస్ నాయకులు తుమ్మలపల్లి పండు పేర్కొన్నారు ఈ మేరకు ఆయన మాట్లాడుతూ అక్కడ సుమారు 30 సంవత్సరాలుగా నివాసం ఉంటున్నామని తెలిపారు అదేవిధంగా బాంబులు పేలుళ్ల వలన తమ ఇల్లు అదురుతున్నాయని గతంలో స్థానిక నాయకులు కూడా రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనితకు తెలియజేశారని వెంటనే ఆమె అధికారులకు తగు జాగ్రత్త తీసుకొని బాంబులు పేలుచాలని ఆదేశాలు ఇచ్చారని అయినా సరే అధికారులు, పోలవరం ప్రాజెక్టు వారు పట్టించుకోకుండా తమ ఇష్టానుసారంగా బాంబులు పేల్చి పేదల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా ఇప్పటికే రెండు మూడు సార్లు పోలవరం ప్రాజెక్టు వారు రెవెన్యూ వారు పాడైపోయిన ఇల్లు పరిశీలన చేసిన ఇంతవరకు దానికి సంబంధించి ఎటువంటి సమాచారం ఇవ్వలేదని వారు చెబుతున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలంటూ వారు ఈ సందర్భంగా తెలియజేశారు.



# సత్యసాయి శత జయంతి ఉత్సవాలు









- మానవ సేవే సత్యసాయి బోధనల సారాంశం
- జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 23 :**భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శత జయంతి ఉత్సవాలు ఆదివారం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సంద ర్భంగా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్ మాట్లాడుతూ, సత్యసాయి సేవా తత్వం శాశ్వ తం, ఆయన బోధనలు ప్రపంచానికే మార్గదర్శక మని పేర్కొన్నారు.సభ ప్రారంభంలో అతిథులు సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు సమ ర్పించి నివాళులర్పించారు. అనంతరం మాట్లా డిన జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, మాన వ సేవకే జీవిత పరమార్థం అని ప్రపంచానికి చాటి చెప్పిన యుగ పురుషుడు సత్యసాయి బాబా అన్నారు. మానవత్వం, ప్రేమ, సేవ అనే మూడు విలువలను సమాజంలో స్థిరపరచ డానికి ఆయన చేసిన కృషి నేటికీ లక్షలాది మందిని ప్రభావితం చేస్తోందన్నారు.విద్యా, వైద్య రంగాలలో సత్యసాయి స్థాపించిన సంస్థ లు లక్షలాది మందికి ఆశాకిరణాల్లా మారాయ న్నారు. తెలుగు నేలకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తిం పు తీసుకువచ్చిన మహనీయుడు సత్యసాయి అని ప్రశంసించారు. ఆయన చూపిన సేవామా ర్గాన్ని అనుసరించే కుటుంబాలు ప్రపంచవ్యాప్తం గా కోటి సంఖ్యలో ఉన్నాయని వివరించారు.

ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ రీజినల్ డైరె క్టర్ కల్యాణి, పర్యాటక అధికారిణి జె. మాధవి, సత్యసాయి సేవా సమితి జిల్లా యూత్

# గిరిజన సంక్షేమఆశ్రమ పాఠశాలకు మంచి నీటి బోరు





- 3 లక్షల రూపాయలు నిధులు
- జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య
- సర్పంచ్ దూరియా పుష్పలత


**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 23:-** చింతపల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాల బాలురు-2 నందు జెడ్పీటీసీ కి కేటాయించిన నిధుల నుండి మూడు లక్షల రూపాయలుతో మంచినీటి బోరును స్థానిక సర్పంచ్ దూరియా పుష్పలత, ఎంపిటిసి చిందాడ జయలక్ష్మి,,కో ఆప్షన్ సభ్యులు షేక్ నాజర్ వల్లీ కలిసి ప్రారంబించి జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలలో 480 మంది విద్యార్థులు వున్న మంచినీటి కోసం విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారనీ, తరగతి గదులకు కూడా రన్నింగ్ వాటర్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నారనీ ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్, ఉపాధ్యాయులు తన దృష్టికి తీసుకోరాగా స్వయంగా పరిశీలించి మంచి నీటి సమస్య పరిష్కారానికి తనకు కేటాయించిన నిధుల నుండి మూడు లక్షల రూపాయలు తో బోర్ వెల్ నిర్మాణం చేపట్టడం జరిగిందని అన్నారు.దీనితో మంచినీటి సమస్య పరిష్కారం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.తమ పాఠశాలకు అడిగిన వెంటనే మంచినీటి బోరును మంజూరు చేసిన జెడ్పీటీసీ గ్రామ సర్పంచ్ కు ధన్యవాదాలు తెలుపుతూ ఉపాధ్యాయులు విద్యార్థులు దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు నాగేశ్వరరావు, ఉపాధ్యాయులు, వార్డెన్ యు గణేశ్వరరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## పివిటిజి గ్రామాలలో ప్రధాన్ మోధి ప్రవేశపెట్టిన అన్ని సౌకర్యాలు కల్పించాలంటూ అనంతగిరి మహిళా సంఘం మండల అధ్యక్షురాలు కాసులమ్మ డిమాండ్



**అనంతగిరి నవంబర్ 23 పెన్ పవర్** పిఎం జన్మాన్ పథకంలో భాగంగా పి వి టి జి గ్రామాలలో ప్రధాని మోదీ ప్రత్యేకంగా ప్రవేశపెట్టిన 12 రకాల అభివృద్ధి పనులు చేపట్టాలని మహిళా సంఘం అనంతగిరి మండల అధ్యక్షురాలు స్వాభి కాసులమ్మ డిమాండ్ చేశారు. ఆదివారం ఆమె విలేకరుల సమక్షంలో మాట్లాడారు. పిఎం జన్మాన్ పథకం కింద 12 రకాల అభివృద్ధి పనులు చేయవలసి ఉండగా ఒకే ఒక్క గృహ నిర్మాణ పనులు మాత్రమే జరుగుతుందని, మిగిలిన 11రకాల అభివృద్ధి పనుల జాడే లేదని, ఆదిమ జాతి గ్రామాలలో సురక్షితమైన గృహాలు, స్వచ్ఛమైన త్రాగునీరు,కనెక్టివిటీ రోడ్లు, సిసి రహదారులు,, డ్రైనేజీ, అంగన్ వాడీ భవనాలు, విద్య,వైద్యం ఆరోగ్యం మరియు పోషకాహారానికి మెరుగైన ప్రాధన్య త, టెలికం కనెక్టివిటీ, విద్యుత్ సరఫరా, స్థిరమైన జీవన ఉపాధి అవకాశాలు వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించాలని, ఉండగా, పి వి టి జి గ్రామాలలో అభివృద్ధి పనులు జరగటం లేదని, తక్షణమే పీవీటిజి గ్రామాలాల్లో ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన పనులు జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు.

## సరియాపల్లి చెక్ డ్యామ్ మరా మత్తులు చెయ్యాలంటున్న నీటి సంఘం వైస్ చైర్మన్ జేష్ట వెంకట రమణ



**అనంతగిరి నవంబర్ 23. పెన్ పవర్** భీంపోలు పంచాయతీ సరియాపల్లి గ్రామంలో ఆదివారం మినీ రిజర్వేయర్ చెక్ డ్యామ్ ను గ్రామ రైతులతో కలిసి నీటి సంఘం వైస్ చైర్మన్ జేష్ఠ వెంకట రమణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్ల తో మాట్లాడుతూ మొంథా తుపాన్ ప్రభావం వలన చెక్ డ్యామ్ కొట్టుకుపోయిందని, ప్రభుత్వం స్పందించి వెంటనే మరా మ్మతులు చేయాలని డిమాండ్ చేశారు. ఖరీఫ్ పంటకి నీరు అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, తక్షణమే ప్రభుత్వ స్పందిచి రైతులు బాగు చేసే పంటలకు నీరు అందేలా చేద్దాం నిర్మాణ పనులు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాంగి పెంటయ్య,దోనేరి చిన్నయ్య, మాదల కన్నయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## గోమాంగిపాడు రోడ్డు పన్నులు చెయ్యకుండా బిల్లులు స్వాహా చేసిన గుత్తే దారుడి పై చర్యలు లెవా



**అనంతగిరి నవంబర్ 23. పెన్ పవర్** వేంగడ పంచాయతీ గోమాంగిపాడు రహదారి పనులు చేయకుండానే బిల్లులు స్వాహా చేసిన గుత్తే దారుడి పై చర్యలు లేవా అంటున్న ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు సివేరి కొండలరావు, ఆయన ఆదివారం విలేకరుల సమక్షంలో మాట్లాడాడు గోమంగిపాడు గ్రామ సందర్శించడం జరిగిందని, గోమాంగిపాడు గ్రామానికి రోడ్డు గత ప్రభుత్వం హయాంలో మంజూరు చేయబడిందని ప్రభుత్వాలు మారుతున్నాయి కానీ మారుమూల గ్రామాలకు రహదారి పనులు పూర్తిస్థాయిలో జరగటం లేదని అల్లూరి జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేసిన రోడ్డు పనుల పై నేటికీ చర్యలు లేవని, రోడ్డు పను లు చెయ్యడం లేదు. రోడ్డు పని చేయకుండానే, పూర్తి చేసినట్లు ఇంజనీరింగ్ అధికారులు గుత్తే దారునికి పూర్తిస్థాయిలో బిల్లులు మార్చి ఇవ్వడం జరిగిందని, జిల్లా అధికారులు గోమంగిపాడు రోడ్డుపై పూర్తిస్థాయిలో ఎంక్వయిరీ చేయించి గుత్తేదారుడుపై, గుత్తేదాడుకి సహకరించిన ఇంజనీరింగ్ అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, వీరు డిమాండ్ చేశారు, గోమంగి పాడు రోడ్డు పనులు జరిగేటట్లు జిల్లా కలెక్టర్ చర్యలు తీసుకోలంటూ వీరు కోరారు.

ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకుడు మజ్జి రామన్న. కేరంగి చిన్నయ్య అప్పలరాజు ఎర్రన్న. భాస్కరావు తదితరులు పాల్గొన్నారు

## శిశు మరణాలపై సమగ్ర అధ్యయనం చేసి శిశు మరణాలు అరికట్టాలి.

ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి: కూడ రాధాకృష్ణ.



**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 23:**అల్లూరి సీతారామరాజు జిల్లా ఆదివాసి ప్రాంతంలో శిశు మరణాలపై సమగ్రంగా అధ్యయనం చేసి శిశు మరణాలు అరికట్టాలని ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి కూడ రాధాకృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు: వారు మాట్లాడుతూ: ఆదివాసి ప్రాంతంలో గతంలో పెదబయలు మండలం రుడకోట, ఈ నెల రోజుల వ్యవధిలో ముంచంగిపుట్ మండలం దరెల కొన్ని గ్రామంలో పంచాయతీ డి కుమారిపుట్ లో వరుసగా ఐదుగురు శిశువులు మరణించారని,

డి. కుమ్మరిపుట్టు గ్రామానికి చెందిన 4 నెలల చిన్నారి హర్షశ్రీ శనివారం మృతి చెందాడు. మూడ్రోజుల నుంచి పాలు తాగకపో వడంతో నీరసించిపోయాడు. దీంతో తల్లిదండ్రులు శు క్రవారం స్థానిక సీహెచ్సీకి తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పాడేరులోని జిల్లా ఆస్పత్రికి రిఫర్ చేశారు. అక్కడ చికిత్స పొందుతూ శనివారం ఉదయం 7 గంటలకు మృ తిచెందినట్టు తల్లిదండ్రులు శ్రీకాంత్, రాజేశ్వరి తెలిపారు. ఇదే గ్రామానికి చెందిన లలితశ్రీ అనే 4 నెలల చిన్నారి కూడా ఈ నెల 11న మృతి చెందిం ది. అలాగే, చీవుకుచింతలో ఈ నెల 13న రెండు నెలల బాబు.. తలింబ గ్రామంలో ఈ నెల 5న రెండునెలల పాప మృతి చెందగా, ఇదే గ్రామానికి చెందిన నెల రోజుల బాబు గత నెల 29న మృతిచెందాడు.

ఆదివాసి ప్రాంతంలో అనేక చోట్ల శిశు మరణాలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టి పట్టినట్లు వ్యవహరించడం చాలా దారుణమని వాటిపై పూర్తి సమగ్ర అధ్యయనం చేయటం లేదని , ఆదివాసులకు ఆరోగ్య విషయాల పట్ల అవగాహన కల్పించడం లేదని వారన్నారు. ఆదివాసి ప్రాంతంలో ఉన్న ఆసుపత్రుల్లో ఆదివాసులకు సకాలంలో వైద్య సేవలు అందే పరిస్థితి లేదని, ప్రాణాపాయ స్థితిలో ఉన్న పేషెంట్లకు మెరుగైన వైద్యం అందించడం కోసం విశాఖపట్నం కేజీహెచ్ లో తీసుకు వెళ్లేసరికి మూడున్నర గంటల సమయం పడుతుందని, అనేకసార్లు ఆదివాసులు మార్గమధ్యంలోనే చనిపోయిన ఘటనలు అనేకం ఉన్నాయని వారన్నారు. మారుమూల ఆదివాసి గ్రామాలకు మెడికల్ క్యాంపులో ఏర్పాటు చేసి ఆదివాసులకు అవగాహన పరిచాలని, సకాలంలో వైద్య సేవలు అందేలా ప్రభుత్వం దృష్టి సారించాలని వారు ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు.

## అల్లూరి జిల్లా గిరిజనులకు సత్యసాయి సేవా ట్రస్ట్ అద్భుత సేవలు

రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం వి ఎస్ లోకేశ్వరరావు




**పాడేరు, పెన్ పవర్,నవంబర్ 23:** అల్లూరి సీతారామరాజు జిల్లాలోని సుమారు 750 గిరిజన గ్రామాల్లో మంచినీటి సదుపాయం కల్పించి, గిరిజన ప్రజల దాహార్తిని తీరుస్తున్న సత్యసాయి ఫౌండేషన్ (సత్య సాయి సేవా ట్రస్టు) సేవలు అత్యంత ప్రశంసనీయమని రెవెన్యూ డివిజనల్ అధికారి ఎం వి ఎస్ లోకేశ్వరరావు కొనియాడారు.

ఫౌండేషన్ కేవలం తాగునీటికే పరిమితం కాకుండా, మారుమూల ప్రాంతాలలోని గిరిజనులకు నిత్యావసర సరుకులు అందజేయడంతో పాటు, తరచూ మెడికల్ క్యాంపులు నిర్వహిస్తూ వారి ఆరోగ్యానికి భరోసా కల్పిస్తోంది. గిరిజనుల దైనందిన జీవితంలో సత్యసాయి ఫౌండేషన్ నిస్వార్థంగా చేస్తున్న ఈ సేవలు ప్రపంచంలోనే అతి గొప్ప సేవగా గుర్తింపు పొందాయని జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సత్య సాయి జన్మదిన వేడుకలలో సత్యసాయి చిత్రపటానికి ఆర్డిఓ పూలమాల వేసి బూత్ ప్రచురణ గావించారు.

సత్య సాయి సేవ ట్రస్టు, ఫౌండేషన్ సంస్థలు చేస్తున్న ఈ అత్యద్భుతమైన కృషిని ప్రభుత్వం గుర్తించింది. ఈ సందర్భంగా, ప్రభుత్వం ఈ సేవా సంస్థల పనితీరులో భాగమై, ఈ రోజు సత్యసాయి బాబా వారి జన్మదిన వేడుకలను అధికారికంగా రాష్ట్ర పండుగగా జరుపుకుంటున్నట్లు ప్రకటించిందన్నారు. సంస్థలో సభ్యులు చాలామంది తమ వ్యక్తిగత జీవితాన్ని పణంగా పెట్టి, నిస్వార్థంగా సేవ చేస్తూ, గిరిజనులకు ప్రాథమిక అవసరాలైన మంచినీటి, వైద్య సదుపాయాలు అందిస్తుండటం గొప్ప విషయం. ఈ సేవా స్ఫూర్తి దయాకమన్నారు.

జనసేన పార్టీ వి.గంగులయ్య కలెక్టర్ ఆఫీసు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రసాద్, సబ్ కలెక్టర్ ఆఫీసు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అప్పలస్వామి సిబ్బంది, సత్యసాయి బాబా ట్రస్టు వారు చీపురు రమాదేవి, ఉప్పల వెంకట రత్నం, వైదేహి, కొట్టగుల్లి భాగ్య లక్ష్మి, కిముదు ప్రభాకర్ కాత్యాయనీ, పోతురాజు తదితరులు ఉన్నారు.

# తాజంగి రిజర్వాయర్ లో పంటకాలువల్లో నీటి కొరత

**జాయింట్ కలెక్టర్‌ను కలిసి రైతు సంఘం**

**నీటి సంఘం చైర్మన్ బోనంగి బాలయ్య పాడల్**



**చింతపల్లి పెన్ పవర్ నవంబర్ 22 :-** చింతపల్లి మండలం తాజంగి రిజర్వాయర్ కాలువల్లో నీటి ప్రవాహం అనుకున్న స్థాయిలోలేకపోవడంతో రైతుల పంటలు ఎండిపోతున్నాయని రైతు పంటలు మొదలైన నేపథ్యంలో సాగునీటి కొరత తీవ్రరూపం దాల్చింది. సంఘాల ప్రతినిధులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యలపై జాయింట్ కలెక్టర్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. జాయింట్ కలెక్టర్ మండలంలోని ప్రధాన కాలువలను పరిశీలించిన అనంతరం నిర్వహించిన సమీక్ష సమావేశంలో నీటి సంఘం చైర్మన్ బోనంగి బాలయ్య పడాల్ మాట్లాడుతూ పై కాలువల వద్ద కలుపుమొక్కలు తొలగింపు పూర్తికాకపోవడం, పంపులను సమయానికి ఆన్ చేయకపోవడం వల్ల దిగువప్రాంతాలకు నీరు చేరడం ఆలస్యం అవుతోంది. రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అని తెలిపారు. నీటి సంఘం ఉపాధ్యక్షులు తమర్భ విశ్వనాథం మాట్లాడుతూ గ్రామాలకు ముందుగానే నీటి పంపిణీ షెడ్యూల్‌ను తెలియజేయాలని కోరారు. పేసా కమిటీ అధ్యక్ష కార్యదర్శులు కిముడు గోపాల్, సీసా లవకుశ మాట్లాడుతూ కాలువలలో అక్రమ మోటార్లు, పైభాగాల్లో నీటి నిల్వ, నీటి దుర్వినియోగం వంటి సమస్యలను వివరించారు. విద్యా కమిటీ చైర్మన్ శెట్టి మోహన్ రావు మాట్లాడుతూ నీటి సంక్షోభం రైతులను మాత్రమే కాదు, పాఠశాల విద్యార్థుల కుటుంబాలను కూడా ప్రభావితం చేస్తోంది. తల్లిదండ్రులు పనులు వదిలేసి కాలువల వద్ద తిరగాల్సి వస్తోంది. దీంతో విద్యపై ప్రతికూల ప్రభావం పడుతోంది అన్నారు. స్థానిక సర్పంచ్ వంతల మహేశ్వరీ మాట్లాడుతూ సాగునీటి సమస్యతో పాటు కాలువల పక్కన నివసించే వందలాది కుటుంబాలు త్రాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు.

కూటమి నాయకుడు అందరాబు లక్ష్మయ్య మాట్లాడుతూ ప్రభుత్వ విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం వల్లే సమస్యలు మరింత తీవ్రతరం అవుతున్నాయి. వెంటనే యంత్రాంగం కదిలి చర్యలు తీసుకోవాలి అని డిమాండ్ చేశారు.సమావేశంలో మాట్లాడిన జాయింట్ కలెక్టర్ అన్ని సమస్యలను శ్రద్ధగా విని స్పందిస్తూ కాలువల్లో సిల్ట్ తొలగింపుకు ప్రత్యేక బృందం ఏర్పాటు చేస్తాం. సాగునీటి పంపిణీపై రోజువారీ సమీక్ష ఉంటుంది. అక్రమ మోటార్లు వాడుతున్న వారిపై చర్యలు తీసుకుంటాం అని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు, మహిళా సంఘాల ప్రతినిధులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# శిశు మరణాలు సంభవించిన కుటుంబ సభ్యులకు పరామర్శ

- మృతి చెందిన కుటుంబ సభ్యులకు పౌష్టిక ఆహారం అందించాలి.
- క్రమం తప్పకుండా వైద్య శిబిరం ఏర్పాటు చేయాలి.
- ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు.



**ముంచంగిపుట్టు, పెన్ పవర్, నవంబర్ 23.** మండలంలో గల దారేల పంచాయతీ పరిధిలో శిశుమరణాలు సంభవించిన గ్రామాలలో పర్యటించి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించినట్లు గిరిజన సంఘం నాయకులు కొర్ర త్రినాధ్, కొర్ర నర్సయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం వారు పాత్రికేయులతో మాట్లాడుతూ.. దారెల పంచాయితీ పరిధిలో కుమ్మరిపుట్టు, తల్లింబ, చివుకుచింత గ్రామాల్లో గత రెండు వారాల క్రితం ఐదుగురు శిశువులు మృతి చెందిన వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి వారికి భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించమన్నారు. మృతి చెందిన శిశువుల తల్లులు వి రాజేశ్వరి, జి కాంతమ్మలకు ఆరోగ్యం బాగులేదని, ఆ గ్రామాల్లో సందర్శించిన జిల్లా కలెక్టర్, ఇతర అధికారులు సరైనా చర్యలు తీసుకోక తూతూ మంత్రంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్నారన్నారు. మృతి చెందిన శిశువుల తల్లులు ఆరోగ్య పరంగా చాల నీరసంగా ఉన్నారని, ప్రభుత్వం వారికి పౌష్టిక ఆహారం అందించుటకు ఉచితంగా ఒక బస్తా బియ్యం, పప్పు, మంచి నూనే ఇతర నిత్యావసర సరుకులు పంపిణీ చేసి ఆర్ధికంగా సహకారం అందించాలన్నారు. అనారోగ్యానికి గురైనా తల్లులకు ఉన్నత వైద్యం అందించాలని, ముంచంగిపుట్టు సిహెచ్సి, కిలగడ పీహెచ్సీలో అన్ని రకాల మందులు అందుబాటులో ఉంచాలని, ఆశా వర్కర్లు దగ్గర సరిపడా మందులు ఉంచాలన్నారు. గ్రామాల్లో వైద్య అధికారులు విస్తృతంగా పర్యటనలు చేయాలని విజ్ఞప్తి చేశారు. గ్రామాల్లో నిల్వ ఉండే నీరు, బురద నివారణ కోసం సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇంకుడు గుంతలు నిర్మాణం చేయాలనీ వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు వి లైకోన్, కె శ్రీను, దేవన్న, గ్రామస్థులు పి సహదేవ్, కామేష్, త్రినాధ్, సాధురాం తదితరులు పాల్గొన్నారు.


## కార్యకర్త కుటుంబానికి అండగా జనసేన



**-5లక్షల చెక్కు అందజేసిన నాగబాబు**

**నర్సీపట్నం, పెన్ పవర్ (నవంబర్ 23) :** ఐదు నెలల క్రితం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ కు గురై మృతి చెందిన గొలుగొండ గ్రామానికి చెందిన జనసేన పార్టీ క్రియాశీల సభ్యుడు పాసంబిల్లి చిరంజీవి భార్య దుర్గాభవానీకి ఆదివారం మంగళగిరిలో జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదెల నాగబాబు చేతుల మీదుగా రూ.5లక్షల ఇన్స్యూరెన్స్ చెక్కును జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్ఛార్జ్ రాజాన వీర సూర్యచంద్ర సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నాగబాబు మాట్లాడుతూ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ గొప్ప మనస్సుతో ఇన్స్యూరెన్స్ కంపెనీ ద్వారా ఆర్థిక భరోసా కల్పిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం మార్కెట్ యార్డు డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి తదితరులు పాల్గొన్నారు.

## కురుపాం మార్కెట్ కన్యకాపరమేశ్వరి ఆలయ పునరుద్ధరణ వేడుకలు వైభవంగా





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 23 :** 149 ఏళ్ల చారిత్రక ప్రాధాన్యం గల కురుపాం మార్కెట్ కన్యకాపరమేశ్వరి ఆలయం పునరుద్ధరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఆలయ గర్భాలయంలో మూలవిరాట్‌కు ఆగమశాస్త్ర ప్రకారం జీర్ణోద్ధరణ, కలాపకర్షణ క్రతువులు నిర్వహించగా, నూతనంగా నిర్మించిన బాలాలయంలో అమ్మవారి ప్రతిష్టాపనను ఆలయ నిర్వాహకులు సంప్రదాయబద్ధంగా పూర్తి చేశారు. ఈ కార్యక్రమాల వివరాలను దేవాలయ సంఘ అధ్యక్షులు, కార్యదర్శులు ఆరిశెట్టి దినకర్, పెనుగొండ కామరాజు, కోశాధికారి దోమా వెంకట బాలాజికుమార్ తెలియజేశారు,

**రోడ్డు విస్తరణతో నష్టపోయిన ఆలయం పునర్నిర్మాణమే మార్గం**

2023లో రోడ్డు విస్తరణ కారణంగా ఆలయ ముఖద్వారం, ధ్వజస్తంభం, నవగ్రహ మండపం సహా సుమారు 16 అడుగుల విస్తీర్ణం కోల్పోయింది. ఈ నేపథ్యంలో దేవాలయం మొత్తాన్ని పునర్నిర్మించాలని నిర్ణయం తీసుకున్నారు. అగనంపూడి వాస్తవ్యులు, పండితశిరోమణి శ్రీ శ్రీ శ్రీ కొత్తలంక పల్లంరాజు గారి మార్గదర్శకత్వంలో, ప్రధాన అర్చకుడు ఆర్.బి.బి. కుమార్ శర్మ గారి నేతృత్వంలో విగ్నేశ్వర పూజ, పుణ్యాహవచ నం, పంచగవ్య ప్రాశనం, మండపారాధన, వాస్తుహోమం, వాస్తుబలి వంటి క్రతువులు నిర్వహించారు. తదుపరి వాసవి అమ్మవారి మూలవిగ్రహ ఉద్వాసన (నిర్మూలన), ఆవు, దర్భముడితో గవ్యాంత మార్జనలు చేసి, బాలాలయంలో ప్రతిష్టాపనను శాస్త్రోక్తంగా పూర్తి చేశారు. భక్తుల విరాళాలతో ఏడు కోట్ల పునర్నిర్మాణం

దేవాలయం పునర్నిర్మాణ పనులు సుమారు ?7 కోట్ల అంచనాతో జరుగుతున్నాయని, నగర ఆర్యవైశ్య ప్రముఖులు పైడా కృష్ణ ప్రసాద్, కంకటాల మల్లిక్ ఆధ్వర్యంలో ఆర్యవైశ్యుల విరాళాలతో ఈ మహోన్నత కార్యక్రమం కొనసాగుతోందని నిర్వాహకులు తెలిపారు.

**భక్తుల రద్దీ అన్నప్రసాదం విందు**

అమ్మవారి దర్శనార్థం భారీ సంఖ్యలో చేరుకున్న భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తులందరికీ మధ్యాహ్నం మహా అన్నప్రసాదాన్ని దేవాలయ కమిటీ అందించింది.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలు

**సత్యసాయి బాబా చిత్రపటానికి నివాళులర్పించిన అనకాపల్లి జిల్లా పోలీసులు**





**అనకాపల్లి, పెన్ పవర్, నవంబర్ 23 :** భగవాన్ శ్రీ సత్యసాయి బాబా శతజయంతి వేడుకలను పురస్కరించుకొని, ఆయన మానవతా సందేశాలు, సేవ, శాంతి, సత్యం, ధర్మం, ప్రేమను స్మరించుకుంటూ అనకాపల్లి జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమ ప్రారంభంలో భగవాన్ శ్రీ సత్యసాయి బాబా చిత్రపటానికి పుష్పమాలలు సమర్పించి, ఆయన సేవా సిద్ధాంతాలను నెమరువేసుకున్నారు. అనంతరం అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జి. అశోక్ కుమార్ మరియు ఇతర సిబ్బంది కలిసి బాబా బోధించిన మానవతా మార్గాన్ని అనుసరించేందుకు సంకల్పం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు పేర్కొంటూ "ప్రేమస్వరూపులైన భగవాన్ శ్రీ సత్యసాయి బాబావారి దివ్య అనుగ్రహం ప్రతి కుటుంబానికి శాంతి, సుఖశాంతులను అందించాలని మనసారా కోరుకుంటున్నామని, స్వామివారి సద్గుణాలు ప్రజలకు సేవ చేసే మార్గంలో మాకు ఎల్లప్పుడూ ఆదర్శప్రాయంగా నిలుస్తాయని తెలిపారు. పోలీసు సిబ్బంది ప్రజాసేవలో మరింత నిబద్ధతతో పనిచేయడానికి స్వామివారి బోధనలు ప్రేరణనిస్తాయని, ఈ శతజయంతి వేడుక తమలో కొత్త ఉత్సాహం నింపిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంతో జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శతజయంతి వేడుకలు సార్థకంగా సాగాయి.

## డేరాల గ్రామంలో శ్రీ సత్య సాయి విగ్రహ ప్రతిష్ఠ- భక్తుల సందడి



**గూడెం కొత్త వీధి, పెన్ పవర్, నవంబర్ 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా జీకే వీధి మండలం డేరాల గ్రామంలో శ్రీ సత్య సాయిబాబా జన్మదినాన్ని పురస్కరించుకుని సాయి విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోనే విశేష స్పందన లభించగా, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. విగ్రహ దాతగా వ్యవహరించిన కె. నారాయణమ్మ (మాజీ సర్పంచ్) ముఖ్య అతిథిగా హాజరైన డిప్యూటీ తహసీల్దార్ దుమంతి సత్యనారాయణ స్వామివారి విగ్రహం ప్రారంభించగా, పూజారులు ప్రత్యేక పూజలు చేసి ఆశీర్వచనాలు అందించారు. సుమారు 300 మంది సాయి భక్తులు పాల్గొన్న ఈ వేడుకలో సాయిరాముడి భజనలు, సత్సంగాలు నిర్వహించడంతో గ్రామమంతా భక్తి శ్రద్ధలతో మారుమోగింది. అనంతరం స్వామివారి పల్లకి సేవను భక్తులు ఎంతో భక్తి భావంతో నిర్వహించారు. గ్రామంలో ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు జరుగడం ప్రశంసనీయం అనే అభిప్రాయం స్థానికులు వ్యక్తం చేశారు.

## సంకాడ గ్రామంలో టిడిపి గ్రామ కమిటీ సమావేశం

- స్థానిక సంస్థల ఎన్నికలలో సమిష్టిగా పనిచేయాలని నిర్ణయం



**గూడెం కొత్తవీధి, పెన్ పవర్, నవంబర్ 23:** అల్లూరి జిల్లా జీకే వీధి మండలం సంకాడ పంచాయతీలో టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు దేశగిరి గోవిందరావు ఆధ్వర్యంలో గ్రామ కమిటీ సమావేశం నిర్వహించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు లక్ష్యంగా ప్రతి కార్యకర్త కృషి చేయాలని ఈ సందర్భంగా నాయకులు సూచించారు. అభ్యర్థుల ఎంపిక విషయమై నాయకుల అభిప్రాయాలను సేకరించిన అధ్యక్షులు, అందరూ కలిసికట్టుగా పనిచేసి పార్టీ విజయాన్ని సాధించాలని సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మొట్టడం లక్ష్మణరావు, యూనిట్ ఇంచార్జ్ మామిడి చంటిబాబు, మండల తెలుగు యువత ఉపాధ్యక్షులు దేశగిరి గంగాధర్, పెసా ఉపాధ్యక్షులు సడ్డ బొజ్జిపాడల్, లోచెల భీమరాజు, కిలో గురుమూర్తి, ట్రెజరర్ దేశగిరి సంజీవరావు, పేసా కార్యదర్శి ఊలం బాబురావు, గ్రామ కమిటీ ఉపాధ్యక్షురాలు మామిడి సుభద్ర, తెలుగు మహిళ నాయకురాలు దేవరాజు ఈశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు. సమావేశం సానుకూల వాతావరణంలో కొనసాగి, పార్టీ బలోపేతానికి అందరూ ఒకే ధాటిగా పనిచేయాలని నిర్ణయించారు.

## ఎమ్మెల్సీ నాగేంద్రబాబు తో కలిసి చెక్కుల పంపిణీ చేసిన గెడ్డం బుజ్జి





**పాయకరావుపేట పెన్ పవర్ నవంబర్ 24:** జనసేన పార్టీలో క్రియ శీలత సభ్యత్వం యాజమాని లేని లోటు తీరుస్తుందని దానిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ నాగేంద్రబాబు అన్నారని పాయకరావుపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ నాయకులు గెడ్డం బుజ్జి పేర్కొన్నారు. ఈ మేరకు నియోజకవర్గ క్రియాశీలత సభ్యులు లెక్క పల్లి మండలం సీతంపాలెం గ్రామం చెందిన అల్లు సింహాద్రి కి, రాజీవ్ పేట గ్రామం నికి చెందిన ముసనా అప్పలరాజు కు, న్యాయం పూడి గ్రామానికి చెందిన సిహెచ్ ఆనంద్ రావుకు తాడేపల్లిగూడెం అన్నపూర్ణ కన్వెన్షన్ హాల్లో నాయకులు ఎమ్మెల్సీ కొణిదెల నాగేంద్రబాబు మరియు నియోజకవర్గ ఇన్చార్జి గడ్డం బుజ్జి చేతుల మీదుగా ఇన్సూరెన్స్ చెక్కుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. అదేవిధంగా కుటుంబాన్ని యజమానిని కోల్పోయిన కుటుంబ సభ్యులు జనసేన పార్టీ మాకు అండ ఉందని ప్రతి ఒక్కరికి తెలియజేసి పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని వారు తెలియజేసారని సందర్భంగా తెలియజేశారు.

## అనాధగా మిగిలిన బాలికకు మానవత్వం చాటిన రెవిన్యూ ఉద్యోగి

**కొండసంత గ్రామంలో దుమంతి సత్యనారాయణ సాయం**



**గూడెం కొత్త వీధి/కొయ్యూరు, పెన్ పవర్, నవంబర్ 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం మూలపేట పంచాయతీ పరిధిలోని కొండసంత గ్రామంలో చోటుచేసుకున్న హృదయ విదారక ఘటన స్థానికులను కలచివేసింది. 14 ఏళ్ల మునోజి అనిత లక్ష్మి గత ఐదేళ్లుగా తల్లి భవాని మరణంతోనే జీవిత పోరాటం ప్రారంభించింది. తండ్రి మునోజి పోతురాజు, అమ్మమ్మ దేవుడమ్మ ప్రేమతో ఆమెను ఆదుకుంటూ వచ్చారు. అయితే దురదృష్టవశాత్తూ పది రోజుల క్రితం తండ్రి బ్రెయిన్ స్ట్రోక్‌తో, అమ్మమ్మ అనారోగ్యంతో ఒకే రోజు మరణించడంతో అనిత ఏ ఆధారమూ లేకుండా పూర్తిగా అనాధగా మిగిలిపోయింది. ఈ దుర్ఘటన పత్రికా కథనాల ద్వారా తెలుసుకున్న గూడెం కొత్త వీధి మండలంలో పనిచేస్తున్న రెవెన్యూ ఉద్యోగి దుమంతి సత్యనారాయణ తన మనవత్వాన్ని చాటుకున్నారు. తేదీ 23.11.2025 న కొండసంత గ్రామానికి వెళ్లి అనిత లక్ష్మి పరిస్థితిని తెలుసుకుని, హైదరాబాద్‌కు చెందిన సూర్యనారాయణ సహకారంతో ఆమెకు రూ.7,000/- ఆర్థిక సహాయం అందించారు. అనాధగా మారిన ఈ బాలికకు ప్రభుత్వ సహాయం, సమాజం నుంచి మద్దతు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని సత్యనారాయణ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దుమంతి భవాని, ఓంకార్, గ్రామస్తులు గోకిరి శ్రీను, పాంగీ శ్రీను, అనిల్, లోత సోమలింగం తదితరులు పాల్గొన్నారు. ఈ సంఘటన మరోసారి సమాజంలో బాధ్యత, కరుణ, సానుభూతి ఎంత ముఖ్యమో గుర్తు చేసింది. అవసరంలో ఉన్నవారిని ఆదుకోవడం మనుషులుగా చేయాల్సిన కనీస కర్తవ్యం అని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.

# విశాఖ పశ్చిమలో వరుసగా సేవా, అభివృద్ధి కార్యక్రమాలు





ఎమ్మెల్యే గణబాబు పర్యటనలతో మూడు కార్యక్రమాలు విజయవంతం

**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 23 :** స్థానిక పశ్చిమ నియోజకవర్గంలో ఈరోజు సామాజిక సేవ, క్రీడా ప్రోత్సాహం, అభివృద్ధి మరియు భక్తిపూర్ణ కార్యక్రమాలకు ఉజ్వల ముద్ర పడింది. ప్రభుత్వ విప్ మరియు విశాఖ పశ్చిమ ప్రాంత ఎమ్మెల్యే గణబాబు పలు కార్యక్రమాల్లో పాల్గొని అభివృద్ధి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పశ్చిమ ఎమ్మెల్యే తనయుడు, యువనేత మౌర్యసింహ జన్మదిన వేడుకల్లో భాగంగా "షెటిల్ బ్యాడ్మింటన్ కప్" అట్టహాసంగా ప్రారంభించారు. యువనేత మౌర్యసింహ జన్మదినాన్ని పురస్కరించుకుని, లక్కీ షాపింగ్ మాల్ అధినేత సహకారంతో ఏర్పాటు చేసిన షెటిల్ బ్యాడ్మింటన్ కప్ ఈరోజు గోపాలపట్నం హైస్కూల్ ఇండోర్ స్టేడియంలో ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కార్పొరేటర్లు బొమ్మిడి రమణ, దాడి రమేష్, శరగడం రాజశేఖర్, ట్రాఫిక్ సీఐ సురేష్, లా అండ్ ఆర్డర్ సీఐ సన్యాసినాయుడు తదితరులు ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా ఆత్మను ప్రోత్సహిస్తూ ప్రతిభావంతులైన యువతకు వేదిక కల్పించడం పట్ల అతిథులు సంతోషం వ్యక్తం చేశారు.

కార్యక్రమంలో 92వ వార్డ్ ఇంచార్జి దాడి రమేష్ నాయుడు, 90వ వార్డ్ ఇంచార్జి బాబీ, కంపర ఆనంద్, 91వ వార్డ్ అధ్యక్షులు నారిపిన్ని సత్తిరాజు, పొలిమేర సీతారాం, అల్లం రమేష్, చింతల భాస్కర్, మళ్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు. బుచ్చిరాజుపాలెం పైడిమాంబ కాలనీలో సామాజిక భవనం ప్రారంభోత్సవం, బుచ్చిరాజుపాలెం పైడిమాంబ కాలనీ రజకవీధిలో రూ.19.90 లక్షల జీవీఎంసీ నిధులతో నిర్మించిన సామాజిక భవనంను ఎమ్మెల్యే గణబాబు ప్రారంభించారు. సమాజిక కార్యక్రమాలు, వృత్తిపరమైన సమావేశాలు, సామూహిక వేడుకల నిర్వహణకు ఈ భవనం ఉపయోగపడనుంది. స్థానిక రజక వాసులు భవనం ప్రారంభంపై ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కూటమి ప్రభుత్వం రావడంతో అభివృద్ధి వేగం పెరిగిందని పేర్కొన్నారు.

ఎమ్మెల్యే గణబాబు అభివృద్ధి పథకాలకు, అలాగే ప్రారంభోత్సవం నిర్వహించిన కార్పొరేటర్ బొమ్మిడి రమణకి ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో 90వ వార్డ్ అధ్యక్షులు శరగడం అరుణ్, జనసేన నాయకులు జగన్, పార్లమెంట్ ఉపాధ్యక్షులు నరవ పైడిరాజు, తెలుగుదేశం సీనియర్ నాయకులు యలమచిలీ ప్రసాద్, పిల్లల మాణిక్యం, కరిమిజ్జి రమణ, శ్రీను పట్నాయక్, పోతల సతీష్, వెంకటలక్ష్మి, ధనలక్ష్మి, సత్యవేణి, గౌతమీ, యాళ్లయమ్మ, రామకృష్ణ, మద్ది శ్రీను, రజక కాలనీ అధ్యక్షుడు నాగరాజు, వైస్ ప్రెసిడెంట్ నాగరాజు తదితరులు హాజరయ్యారు.

సత్యసాయిబాబా శతజయంతి వేడుకల్లో పేదలకు దుప్పట్లు పంపిణీ..

భగవాన్ శ్రీ సత్యసాయిబాబా శతజయంతి సందర్భంగా, 90వ వార్డ్ బుచ్చిరాజుపాలెంలో సత్యసాయి భజన మండలి గోపాలపట్నం యాజమాన్యంలో విశేష భక్తి కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో భాగంగా పేదలకు దుప్పట్ల పంపిణీని ఎమ్మెల్యే గణబాబు మరియు కార్పొరేటర్ బొమ్మిడి రమణ కలిసి పంపిణీ చేశారు. తదనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలోనూ వారు పాల్గొని, సాయిబాబా సేవా సిద్ధాంతాన్ని ప్రజలకు చేరువ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ బొమ్మిడి రమణ మాట్లాడుతూ సదా మీ సేవలో అంటూ 90వ వార్డ్ కార్పొరేటర్, మాజీ స్టాండింగ్ కమిటీ సభ్యులు బొమ్మిడి రమణ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, అభివృద్ధి మరియు సేవా కార్యక్రమాలు మరింత వేగంగా కొనసాగుతాయని తెలిపారు.



## ప్రజల మధ్యలో రోజంతా పర్యటించిన -ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, నవంబర్ 23. :**దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ నేడు నియోజకవర్గంలోని పలు ప్రాం తాల్లో జరిగిన వివిధ కార్యక్రమాలలో పాల్గొని ప్రజలనుద్దేశించి సేవాభావంతో ముందుకు సాగారు. 30వ వార్డు పరిధిలోని మీదరెల్లి వీధిలో శ్రీ మరిడిమాంబ అమ్మవారి జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమా నికి విచ్చేసిన ఎమ్మెల్యే భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ స్థానిక అధ్యక్షురాలు యజ్ఞశ్రీ, కూటమి నేతలు మహి, తేజ, ఆనంద, ప్రసాద్, రాజేష్, తాతారావు, వార్డు ఇన్చార్జ్ భాను తది తర నాయకులు పాల్గొన్నారు. తదుపరి 39వ వార్డులో స్వర్గస్తులైన సోమనాయుడు స్మరణ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే వారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమవంతు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్ర మంలో స్థానిక నేతలు పాల్గొన్నారు. రోజు చివ రగా వైజాగ్ కన్వెన్షన్‌లో జరిగిన వివాహ మహో త్సవానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే, తరువాత తాండ్రపా పారాయుడు కళ్యాణ మండపంలో నిర్వహించి న రజస్వల వేడుకలో పాల్గొన్నారు. ప్రజలతో అనుబంధాన్ని మరింత బలపర్చుకుం టూ సేవా కార్యక్రమాల్లో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ పర్యటన కొనసాగింది.ం

## దేపూరు వారి రజస్వల వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర జానపద కళలు సృజనాత్మకత అకాడమీ చైర్మన్



**గూడెం కొత్త వీధి/చింతపల్లి,పెన్ పవర్,నవంబర్ 23:** అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతపల్లి మండలం, చౌడుపల్లి గ్రామంలో దేపూరు శశికుమార్, వసంత కుమారిల కుమార్తె యొక్క రజస్వల వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ డాక్టర్ వంపూరు గంగులయ్య విచ్చేసి చిరంజీవి తేజితను ఆశీర్వదించారు. డాక్టర్ గంగులయ్య తో పాటు చింతపల్లి, గూడెం కొత్త వీధి మండలాల జనసేన పార్టీ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి ఉల్లి సీతారం, అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీర వెంకట్, పిఎసిఎస్ తల్లె త్రిమూర్తులు, నాయకులు సుర్ల వీరేంద్ర, గాజుల శ్రీను, గుండ్ల రఘువంశీ, గబులంగి గణేష్, పాంగి శ్రీను తదితరులు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.ం

## గతం లో పాడేరు మెయిన్ రోడ్డు ట్రాఫిక్ విషయం లో ఎస్ ఐ,లను నిలదీసిన విషయం లో మన్యం గాయకుడిపై పోలీసులు కేసు పెట్టిన విషయం తెలిసిందే. ఐతే ఈ కేసు వాయిదా విషయం లో రేపు కోర్టుకి అటెండ్ కాబోతున్నారు.



**పాడేరు, పెన్ పవర్, నవంబర్ 23:** కొన్నేళ్లుగా నలుగుతున్న పాడేరు రోడ్డు విస్తరణ జాప్యం మనకు తెలిసిందే. ఈ రోడ్డు ట్రాఫిక్ విషయం లో తన గానం తో ప్రజలను చైతన్య పరుస్తున్నందున, దీన్ని రెచ్చగొడుతున్నాడు అన్న కోణం లో, పాడేరు వర్తక సంగం పెద్దలు, పోలీసులతో కుమ్మక్కయ్యి తన కార్ పార్కింగ్ వంకతో మూడేళ్ల క్రితం రెండుసార్లు అరెస్ట్ చేసారు. దసరా ముందురోజు, మళ్ళీ సంక్రా%ూ%తి ముందు రోజు. మీ విధానం తప్పు అని ప్రశ్నించినందుకు విధులకు ఆటంకం కలిగించాడని, యూనిఫామ్ లో వున్న ఎస్ ఐ,పై చెయ్యి చేసుకున్నానని ఇలా పలు కేసులు పెట్టి వేదిస్తున్నారు. ఈ పద్ధతి మార్చుకోవాలని, అరెస్ట్ లతో ప్రశ్నించే గొంతును ఆపలేరని మన్యం గాయకుడు మీడియతో తెలిపారు.

## ఘనంగా శ్రీ గౌరీ సేవా సంఘం ఆత్మీయ సమ్మేళనం

దాసర పైడిమాంబ అమ్మవారి సన్నిధిలో 150 కుటుంబాల సందడి







**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, నవంబర్ 23 :** శ్రీ గౌరీ సేవాసంఘం, నాతయ్యపాలెం, అక్కిరెడ్డిపాలెం గౌరీ కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశం ఈరోజు ఎయిర్పోర్ట్ సమీపంలోని దాసర పైడిమాంబ అమ్మవారి దేవాలయం ప్రాంగణంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి సంఘం అధ్యక్షులు, స్టాండింగ్ కమిటీ మెంబర్, 89 వ వార్డు కార్పొరేటర్ దాడి వెంకట రమేష్ అధ్యక్షత వహించారు. సుమారు 150 కుటుంబాలతో కుటుంబ సమ్మేళనంలో పాల్గొని సందడి మయం చేశారు. సుదీర్ఘకాలంగా బంధుమిత్రుల మధ్య దూరం పెరుగుతున్న నేపథ్యంలో కుటుంబ సభ్యుల్ని ఒకే తాటిపైకి తీసుకువచ్చి పరస్పర బంధాలను బలపరిచే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధ్యక్షులు రమేష్ పేర్కొన్నారు. పెద్దలు, చిన్నారులకు అనేక రకాల వినోద కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లల కోసం ప్రత్యేక ఆటల పోటీలు, పెద్దల కోసం మ్యూజికల్ చైర్స్, లెమన్, స్పూన్, సాంప్రదాయ ఆటలు వంటి పోటీలు నిర్వహించగా, పాల్గొన్నవారి ఉత్సాహం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ప్రతి విభాగంలో విజేతలకు బహుమతులు అందజేసి వారికి ప్రోత్సాహం అందించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా తన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ రమేష్ మాట్లాడారు. కుటుంబాల మధ్య ఐక్యత, ఆనందం, పరస్పర సహకార భావనలు మరింత పెంపొందడానికి ఇలాంటి కార్యక్రమాలు తరచుగా నిర్వహించాలని సభ్యులు అభిప్రాయం వ్యక్తం చేశారు.

## ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శతజయంతి ఉత్సవాలు

-ప్రత్యేక పూజల్లో పాల్గొన్న బి జె పి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా.కరణంరెడ్డి నరసింగరావు





**కూర్మన్నపాలెం :పెన్ పవర్,నవంబర్ 23**

పారిశ్రామిక ప్రాంతం గాజువాక వడ్లపూడి లక్ష్మీపురం కాలనీలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా శత జయంతి ఉత్సవాలు ఆలయ కమిటీ సభ్యులు ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు . బిజేపి రాష్ట్ర మీడియా పేనలిస్ట్ డా.కరణంరెడ్డి నరసింగరావు పాల్గొని ప్రత్యేక పూజలు చేసి, బాబాకు హారతులు ఇచ్చారు . ఈ సందర్భంగా కేఎన్ఆర్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయిబాబా మానవ సేవే మాధవ సేవ అని , ప్రేమించు అందరినీ, సేవించు అందరినీ అనే బాబా సందేశాన్ని ఇచ్చారని అన్నారు. దాన్ని ఆచరిస్తూ నేటికి వారి ట్రస్ట్ ద్వారా భారీ స్థాయిలో ఉచిత వైద్య శిబిరాలు, రక్తదాన శిబిరాలు, అన్నదానం ,వస్త్రదానం మరియు పేద విద్యార్థులకు సైకిళ్ళ పంపిణీ వంటి బృహత్తర సేవా కార్యక్రమాలు చేస్తున్నారని అన్నారు. మానవత్వానికి మార్గదర్శనం చేస్తూ, విద్య, వైద్యం, త్రాగునీటి సరఫరా వంటి బృహత్తర సేవా కార్యక్రమాలను ఉచితంగా అందిస్తున్నారని అన్నారు. బాబా స్థాపించిన సేవా సంస్థలు ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మందికి సేవలు అందిస్తున్నాయని,శ్రీ సత్యసాయి యూనివర్సిటీ తో పాటు ఉచితంగా నాణ్యమైన విద్యను అందించే లెక్కలేనన్ని పాఠశాలలు మరియు కళాశాలలు ఉన్నాయని భగవాన్ సత్యసాయి బాబా సేవలను,సామాజిక భాద్యతలను కొనియాడారు .

ప్రపంచ స్థాయి కార్డియాక్ మరియు జనరల్ ఆస్పత్రులు ఉచితంగా వైద్య సేవలను అందిస్తున్నాయని అన్నారు.

సత్య సాయిబాబా శత జయంతి సందర్భంగా, వారి ఆశయాలను ప్రపంచవ్యాప్తంగా విస్తరించడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పుట్టపర్తిలో జరుగుతున్న బాబా శతజయంతి ఉత్సవాల్లో దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, బిజేపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, రాష్ట్ర ఐటి మంత్రి లోకేష్ బాబు, ప్రముఖ మాజీ క్రికెట్ దిగ్గజం సచిన్ టెండుల్కర్, సినీ హీరోయిన్ మాజీ ప్రపంచ సుందరి ఐశ్వర్యారాయ్ బచ్చన్ తదితర ప్రముఖులు పాల్గొన్నారని తెలిపారు. అనంతరం భక్తులకు బారీ అన్న ప్రసాదం పంపిణీ కార్యక్రమం ప్రారంభించారు. కేఎన్ఆర్ సౌజన్యంతో కొంత మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేసారు.

కార్యక్రమంలో బిజేపి నేతలు గూటూరు శంకరరావు ,అశోక్ ,కరణం వెంకటరావు ,చిరు ,ఆలయ కమిటీ సభ్యులు శ్రీరాములు, రవీంద్ర, వీర్రాజు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు జ్ఞాపికను అందజేశారు.

# ధాన్యం రాశులపై ఆటో బోల్తా



**సీతానగరం, పెన్ పవర్, నవంబర్ 23:**ధాన్యం రాశులపై ఆటో బోల్తా పడి పలువురికి స్వల్ప గాయాలైన సంఘటన మండలంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని సీతానగరం నుంచి రాజమహేంద్రవరం ప్రధాన రహదారి వైపుకు వెళుతున్న ఆటో మునికూడలి గ్రామంలో ధాన్యం రాశులపై బోల్తా పడింది. రహదారులపై ధాన్యం రాశులు కళ్లాలుగామారడంతో వాహనాలు తిరిగే రోడ్లపై ఆరబోయడం వల్ల రోడ్డు ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారు. దీని పై పంచాయతీ అధికారులు ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీ సత్య సాయి బాబా జయంతి వేడుకలు




**వై రామవరం, పెన్ పవర్, నవంబర్ 23:** భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి వేడుకలు వైరామవరం ఎంపీడీవో ఆఫీసులో ఘనంగా నిర్వహించారు.

భగవాన్ శ్రీ సత్య సాయిబాబా జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. సాయిబాబా చేసిన సేవలను ఈ సందర్భంగా పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కే బాపన్న దొర, వీఆర్వోలు, మండల పరిషత్ సిబ్బంది, ఉపాధి హామీ సిబ్బంది,రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు,సాయిబాబా అభిమానులు పాల్గొన్నారు.

# దళితబిడ్డలకు ఎక్కడఅన్యాయం జరిగినా ఊరుకునే ప్రశక్తిలేదు

- న్యాయవాది,దళితసంఘంనాయకులు ఎ.సత్యనారాయణ
- దళితకుటుంబ సంక్షేమసంఘంఅధ్యక్షులు కుమార్






**వి.ఆర్.పురం పెన్.పవర్.నవంబర్.23:**డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్,ఆశయాలను ముందుకుతీసుకొనివెళ్లే తరుణంలో అందరూకలసి కట్టుగాఉండి దళితబిడ్డలకు న్యాయం చేసేదిశగా అడుగులు వేయాలని,న్యాయవాది,దళిత సంఘం నాయకులు,ఆవులూరి సత్యనారాయణ,దళిత కుటుంబసంక్షేమ సంఘం,చింతూరు డివిజన్ అధ్యక్షులు,శుదర్శన్,కుమార్, స్పష్టంచేశారు. ఆదివారం,డాక్టర్,బాబాసాహెబ్ అంబేద్కర్,జయంతిని పురస్కరించుకుని సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగాన్యాయవాది, దళితసంఘంనాయకులు ఆవులూరిసత్యనారాయణ మాట్లాడుతూ స్వాతంత్ర్యం వచ్చి76 సంత్సరాలు కావస్తున్నా ఇంకా దళితులు వివక్షకు గురవుతున్నారని ఆరోపించారు.కంచేసేనుమేసేవిధంగా కాకుండా ఐక్యంతో ముందుకెళ్దామని సూచించారు.మనలోమనకు ఎన్ని సమస్యలు ఉన్నా వాటిని అధికమించి ఐక్యంతో కలిసి జాతిమనుగడ కోసం పని చేద్దామని పిలుపునిచ్చారు మనకు తల్లిదండ్రులు అంటే ఎంత గౌరవం ఇస్తున్నామో!మన దళిత సంఘాల అభివృద్ధికి అదేవిధంగా గౌరవిం చాలని సూచించారు.వరరామచంద్రాపురం,మండల బి.సి.కాలనీలోఇటీవలమనదళిత బిడ్డకు జరిగిన అన్యాయంపై శాంతియుతంగా పోరాటం చేద్దామని కోరారు.రహదారికుఅడ్డంగా ఉందని చిన్నదుకాణాన్ని జె.సి.బి.తో కూల్చడం న్యాయంగాఉందా అంటూ ప్రశ్నించారు.ఒక నిరుపేద దళిత బిడ్డకు జరిగిన అన్యాయంపై అవసరమైతే కోర్టుని ఆశ్రయిస్తామని తెలిపారు.సమస్య ఎక్కడ మొదలైంది,ముగింపు ఏలా ఇవ్వాలి,అనే అంశంపై పూర్తి ఆధారాలతో అవసరమైతే పోరాటం చేయడానికి వెనుకాడమని చెప్పారు.నేల మట్టమైన దుకాణాన్ని పరిశీలించారు.ఈసమావేశంలో దళితసంఘం నాయకులు గుప్పల ఆనంద్,దళిత సంఘం యూత్ నాయకులు విజయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడు పోలీస్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆధ్వర్యంలో...





## ఏలేశ్వరంలో కార్డెన్ అండ్ సర్చ్.
## తనిఖీల్లో పట్టుబడ్డ 45 మోటర్ బైక్ లు.

**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 23:** ప్రతిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ బి సూర్య అప్పారావు ఆధ్వర్యంలో ఏలేశ్వరంలో కార్డెన్ అండ్ సర్చ్ ఆదివారం చేపట్టారు.

దేశంలో జరుగుతున్న ఉగ్రదాడులు, మావోయిస్టు కార్యకలాపములు నేపథ్యంలో, జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఆదేశాలమేరకు, సీఐ కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఏలేశ్వరం నగర పంచాయతీ దిబ్బల పాలెం పరిసరములలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ (సి ఏ ఎస్ ఓ) నిర్వహించిన తనిఖీల్లో ఏలేశ్వరం ఎస్సై ఎన్ రామలింగేశ్వరరావు, ప్రత్తిపాడు ఎస్ఐ లక్ష్మీకాంతం, అన్నవరం ఎస్ఐ హరిబాబు, ప్రసాద్ లు పాల్గొన్నారు. ఎస్సైల ఆధ్వర్యంలో బృందాలుగా ఏర్పడి పట్టణ వీధుల్లో, కూడళ్ళ వద్ద వాహనాల తనిఖీలు చేపట్టారు. దిబ్బల పాలెం వీధుల్లో ఆదివారం తెల్లవారుజాము నుంచి తనిఖీలు నిర్వహించి కాలేజీ రోడ్లో బ్రాంచ్ లైబ్రరీ సమీపంలో

సరియైన పత్రములు లేని 45 మోటార్ సైకిల్ లనుపోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

కొత్త ప్రాంతాల నుండి వచ్చి నివాసము ఉంటున్న వారి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

అసాంఘిక, అనైతిక కార్యక్రమాలు పాల్పడుతున్న వారిపైన ప్రత్యేక దృష్టి సారించి విస్తృత తనిఖీలు చేశారు. సరైన ధృవ పత్రాలు లేని 45 మోటార్ సైకిల్ ను ఏలేశ్వరం పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ సూర్య అప్పారావు ఏలేశ్వరం పోలీస్ స్టేషన్లో మీడియాతో మాట్లాడారు. స్థానిక యువతకు హెల్మెట్స్ వాడకం, డ్రైవింగ్ లైసెన్సులు, మోటార్ వెహికల్ యాక్ట్ రూల్స్ పై అవగాహన కల్పించారు. సెల్ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపడం, త్రిబుల్ డ్రైవింగ్, హెల్మెట్ల ధరించకుండా వాహనాలు నడపడం, మైనర్ ల డ్రైవింగ్ నేరమేనన్నారు. బైకులు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, సరేనా ధ్రువపత్రాలు లేని వాహనాలు కొనరాదని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చట్టరీత్యాచార్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తమ ప్రాంతాల్లో దూరప్రాంతాల నుంచి వచ్చి నివసించే వారి వివరాలు తప్పనిసరిగా తెలుసుకోవాలని, అనుమానితులు ఎవరైనా వీధుల్లో సంచరిస్తే స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని సీఐ తెలిపారు.నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతుందని అన్నారు. అలాగే స్థానిక బాలాజీ చౌక్ సెంటర్, మండల పరిధిలోని యర్రవరం జాతీయ రహదారి కూడలి వద్ద వాహనాల తనిఖీ నిర్వహించి, నిబంధనలను ఉల్లంఘించి డ్రైవింగ్ చేస్తున్న వాహనదారులకు ఫైన్ విధించారు. ఈ తనిఖీల్లో పోలీస్ అధికారులు, సిబ్బంది, స్పెషల్ పార్టీ పోలీసులు పాల్గొన్నారు.కాగా తెల్లవారుజాము నుంచే వీధుల్లో పోలీసులు ఇంటింటికి తిరిగి సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తుండటంతో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఇటీవల రాష్ట్రంలో రాజధాని పరిసర ప్రాంతాల్లో నక్సలైట్ల ఉనికి , ఢిల్లీలో ఉగ్ర మూకల దాడులు నేపథ్యంలో రాష్ట్రమంతా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నట్లు తెలియ రావడంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## పెనుమర్తిలో ఎన్ ఎస్ ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం






**కాకినాడ రూరల్, పెన్ పవర్, నవంబర్ 23:**ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం ఎంఎస్ఎన్ క్యాంపస్, కాకినాడకు చెందిన ఎన్ ఎస్ ఎస్ యూనిట్1 ఆధ్వర్యంలో రాష్ట్ర ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ సూచనల మేరకు 7 రోజుల ప్రత్యేక శిబిరం పెనుమర్తి గ్రామంలో ప్రారంభమైంది. గ్రామ పంచాయతీ సర్పంచ్ పెంకే ఆనంద్ కుమార్ ఈ శిబిరాన్ని ప్రారంభించి,సేవా కార్యక్రమాల్లో పాల్గొనే యువ స్వచ్ఛంద సేవకుల నిబద్ధతను అభి నందించారు. శిబిరపు తొలి రోజున గ్రామంలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించబడింది. గ్రామ పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత ఆరోగ్యం, పర్యావరణ సంరక్షణ వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా యూనిట్%-%1 ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.ఎం.శ్రీదేవి మాట్లాడుతూ, ఈ ప్రత్యేక శిబిరం ద్వారా విద్యార్థుల్లో సామాజిక బాధ్యతాభావం, సేవా విలువలు మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందించడమే లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్లు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేటి నుండి రైతన్న మీకోసం వారోత్సవాలు

**వై రామవరం, పెన్ పవర్,నవంబర్ 23:** మండలంలో రైతన్న మీకోసం వారోత్సవాలు ఈనెల 24 నుండి 29వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

ముఖ్యంగా రైతన్న మీకోసం కార్యక్రమంలో పండించే పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. రైతులకు పంటలపై అవగాహన కార్యక్రమం ప్రతి పంచాయతీలో మండల స్థాయి అధికారుల ఆధ్వర్యంలో నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులందరూ పాల్గొని అధికారులు తెలియజేసే సలహాలు సూచనలు పాటించి అధిక దిగుబడి సాధించేందుకు కృషి చేయాలని ఎంపీడీవో కోరారు.

## 100వ సత్య సాయి బాబా శత జయంతి వేడుక..




**ఎంపీడీవో అశోక్ కుమార్ ఆధ్వర్యంలో**

**కోరుకొండ,పెన్ పవర్, నవంబర్ 23:** మండల కేంద్రమైన కోరుకొండ మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో భగవాన్ శ్రీ సత్య సాయిబాబా 100వ జయంతి వేడుకలు ఎంపీడీవో కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివారం ఉదయం ఎంపీడీవో అశోక్ కుమార్, కూటమి నాయకులు, సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్ సిబ్బంది

సత్య సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీరంగపట్నం సొసైటీ చైర్మన్ అడపా వీరబాబు మాట్లాడుతూ సత్య సాయిబాబా పేరు చెపితే వెంటనే మనకు గుర్తుకు వచ్చేది మంచినీటి పథకం అని అటువంటిది ఈ పథకం చాలా మంది పేదలకు నీళ్లు అందించడంలో సత్యసాయిబాబా ట్రస్ట్ ముందు ఉందని అటువంటిది ఇప్పుడు నీళ్లు అందక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు స్పందించి పేద ప్రజలకు నీళ్లు అందించాలని ఆయన సభాముఖంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అశోక్ కుమార్, కుశలవ దొర, జనసేన నాయకులు కర్రీ గణేష్, మారిశెట్టి రమణ, సుంకర శ్రీను, మండల సెక్రెటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి శత జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్.



**కిర్లంపూడి, పెన్ పవర్, నవంబర్ 23:**జగ్గంపేట నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ సత్యసాయి జిల్లా పుట్టపర్తిలో ప్రశాంతి నిలయంలో జరిగిన సత్యసాయి శత జయంతి ఉత్సవాలలో పాల్గొని స్వామివారి సమాదిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతు 'సత్యసాయి 1940లో తన 14వ ఏట 'అందిరినీ ప్రేమించు.. అందరినీ సేవించు' అనే సేవా మార్గాన్ని పుట్టపర్తిలో ప్రారంభించారన్నారు. ఆయనకు జన్మభూమి, కర్మభూమి పుట్టపర్తి. సత్యసాయి భక్తులు, విద్యార్థులు, సేవాదళ్ సహకారంతో సత్యసాయి శివైక్యం అయిన తరువాత 15 సంవత్సరాలుగా ఆయన చేపట్టిన సేవలను పారదర్శకంగా కొనసాగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ తుమ్మలపల్లి సాయి గుణశేఖర్, జనసేన స్టేట్ ప్రోగ్రామింగ్ కమిటీ కోఆర్డినేటర్ తుమ్మలపల్లి సాయి చందు, మాదారపు వీరబాబు,రేవూరి శ్రీను, వీరబాబు మాస్టారు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు పరీక్షలు విజయవంతం





**గంగవరం, పెన్ పవర్ ,నవంబర్ 23:** జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు ఆదివారం ముసిరిమిల్లి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల లో జిల్లాస్థాయి చెకుముకి సంబరాలు పరీక్షలు నిర్వహించారు. చెకుముకి సైన్స్ సంబరాలులో ప్రభుత్వ పాఠశాల విభాగంలో మొదటి బహుమతిగా రాజవొమ్మంగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఉన్నత పాఠశాల, ద్వితీయ బహుమతి దామనపల్లి గిరిజన సంక్షేమ బాలిక ఉన్నత పాఠశాల , తృతీయ బహుమతి గోంటివానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కైవసం చేస్తున్నారు. ప్రైవేట్ పాఠశాలల విభాగంలో ప్రథమ బహుమతిగా వేటమామిడి హెూసన్నా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ , ద్వితీయ బహుమతి రంపచోడవరం లెనోరా హై స్కూల్ స్థానాలు కైవసం చేసుకున్నాయి .

జిల్లాస్థాయిలో విజేతలైన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు గా మెమొంటోస్, ప్రశంసాపత్రము, ప్రతి పాఠశాల ఉపాధ్యాయులకు జ్ఞాపికలు క్రీ.. శే.మంపా సోమరాజు, సన్యాసమ్మ గార్ల జ్ఞాపకార్థం వారి కుమార్తె మంపా శాంతి ప్రియ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాజవొమ్మంగి వారి ఆర్థిక సహాయంతో మెమెంటోస్ మరియు మెడల్స్, జ్ఞాపికలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా జన విజ్ఞాన వేదిక అధ్యక్షులు టీ. బొజ్జియ్య, గౌరవ అధ్యక్షులు విశ్వ రాజు, ఉపాధ్యక్షులు శారపు చిన్న బాబు , కారం శ్రీను , కోశాధికారి నెరం వెంకటరమణ , యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కారం సూరిబాబు , రంపచోడవరం యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సనాతన బాబు, వెంగళరావు , దేవీపట్నం మండల అధ్యక్షులు కుంజం శ్రీనివాస్ దొర, మారేడుమిల్లి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మహేష్, కృష్ణారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మామిడి బాలరాజు , డిప్యూటీ వార్డెన్ విజయ రాజారావు ,జిల్లాలోని పాఠశాల సైన్స్ ఉపాధ్యాయులు, 42 మంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా లోని 63 వసతి గృహాల విద్యార్థులకి వైద్య పరీక్షలు



- కలెక్టర్ ఆదేశాలు మేరకు ప్రత్యేక డ్రైవ్
- డి ఎమ్ హెచ్ వో వెంకటేశ్వర రావు

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 23** తూర్పు గోదావరి జిల్లా కలెక్టర్ జిల్లా మేజిస్ట్రేట్ కలెక్టర్ కీర్తి చేకూరి ఆదేశాల మేరకు ఆదివారం జిల్లా వ్యాప్తంగా ఉన్న 63 రెసిడెన్షియల్ హాస్టళ్లలోనీ విద్యార్థులకి సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కే. వెంకటేశ్వర రావు తెలిపారు. పది గిరిజన సంక్షేమ, 21 వెనుకబడిన తరగతుల, 32 సాంఘిక సంక్షేమ వసతి గృహాలను వైద్యాధికారులు, పారా మెడికల్ సిబ్బందితో సమగ్ర ఆరోగ్య పరీక్షలు నిర్వహించా మన్నారు. విద్యార్థుల ఆరోగ్య స్థితిని అంచనా వేయడానికి జనరల్ చెకప్, పోషకాహార స్థితి, వ్యక్తిగత పరిశుభ్రత, సాధారణ వ్యాధుల గుర్తింపు వంటి అంశాలను విపులంగా పరిశీలించామన్నారు. ఆ వివరాలు జాగ్రత్త చేయడం జరిగిందనీ తెలిపారు. పిల్లల ఆరోగ్యం దృష్ట్యా స్నేహపూర్వక కౌన్సిలింగ్ సెషన్లు ఏర్పాటు చేసి, ఒంటరితనం, ఒత్తిడి, నిరుత్సాహం వంటి సమస్యలపై విద్యార్థులతో ఆత్మీయంగా సంభాషించి అవసరమైన సూచనలు అందించామన్నారు. ఆశావహ దృక్పథం ప్రాముఖ్యతను వివరించి, శారీరక%–%మానసిక ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన మార్గదర్శకాలు ఇచ్చా మన్నారు. ఈ ప్రత్యేక డ్రైవ్ విద్యార్థుల సమగ్ర ఆరోగ్యాభివృద్ధికి కీలకమైన ముందడుగని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి కె. వెంకటేశ్వరరావు తెలిపారు.

# నేటి నుండి రైతన్నా... మీకోసం

**మండల వ్యవసాయ అధికారి కె విశ్వనాథ్**



**గంగవరం, పెన్ పవర్, నవంబర్ 23:** ఈనెల 24 నుండి 29 వరకు వారం రోజులపాటు వ్యవసాయ అనుబంధ రంగాల ఆధ్వర్యంలో రైతన్నా మీకోసం కార్యక్రమం మండలం లో నిర్వహించడం జరుగుతుందని మండల వ్యవసాయ అధికారి కే విశ్వనాథ్ తెలిపారు. ఈనెల 24న కొత్తడా, చిన్నపాలెం,బి.శివరాంపట్నం జడేరు,పిడతమామిడి,చిన్న గార్లపాడు, మర్రిపాలెం,జగ్గంపాలెం, గంగవరం, మోహనపురం గ్రామాల్లోని రైతు కుటుంబాలను ఇంటింటి అగ్రికల్చర్ సర్వే చేయడం జరుగుతుందన్నారు. అగ్రికల్చర్ అసిస్టెంట్ కన్వీనర్ గా ఉండే కమిటీ లో గ్రామ రెవెన్యూ అధికారి,వెటర్నరీ అసిస్టెంట్, ఇంజనీరింగ్ అసిస్టెంట్,ఎనర్జీ అసిస్టెంట్, సొసైటీ సిబ్బంది ఉంటారన్నారు. వారు వ్యవసాయ సర్వే తో పాటు,వ్యవసాయ ప్రభుత్వ పథకాలు–సమస్యలు నమోదు చేసుకొంటారని ఆయన తెలిపారు . గ్రామాల్లో ఉండే ప్రతీ ఒక్క రైతు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి, ప్రోగ్రామ్ కన్వీనర్ కె. విశ్వనాథ్ కోరారు.

# అగ్ని ప్రమాద కుటుంబానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అండ.

- 20 వేలు ఆర్థిక సహాయం నిత్యవసరాలు అందజేత.





**కె. గంగవరం పెన్ పవర్ నవంబర్ 23 :** ప్రమాదవశాత్తు జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లుతో పాటు సర్వం కోల్పోయిన ఒక కుటుంబానికి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించారు. వివరాల్లోకెళితే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కె గంగవరం మండలంలోని కోట గ్రామానికి చెందిన గంగుమళ్ల ధర్మయ్య గృహం అగ్నిప్రమాదంలో కాలిపోయింది. కట్టుబట్టలతో, నిలువ నీడలేని పరిస్థితి. ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ విచారం వ్యక్తం చేస్తూ తన తండ్రి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ వాసంశెట్టి సత్యంకు ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని సూచించారు. మంత్రి సుభాష్ ఆదేశాల మేరకు వాసంశెట్టి సత్యం ఆదివారం గంగుమళ్ల ధర్మయ్య కుటుంబానికి రూ. 20 వేలు ఆర్థిక సహాయం అందించడంతోపాటు, నిత్యవసరాలు బియ్యం, కూరగాయలు, దుస్తులు అందించి ధైర్యం చెప్పారు. ఆ కుటుంబానికి గృహ నిర్మాణ పథకం ద్వారా ఇల్లు మంజూరు చేయించి, నూతన గృహం నిర్మించుకునేందుకు సహకరిస్తామని హామీ ఇచ్చారు. కష్టంలో ఉన్న తమకు మానవత్వంతో ఆర్థికంగా సహాయం అందించిన మంత్రి సుభాష్ కు, సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలిపారు. కూటమి పార్టీ నాయకులు కంచుమర్తి బాబురావు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లేబర్ కోడ్ అమలును వ్యతిరేకిస్తూ నిరసన




**జగ్గంపేట, పెన్ పవర్, నవంబర్ 23:** కార్మిక వ్యతిరేక 4 లేబర్ కోడ్ ల అమలు జీవోను వ్యతిరేకిస్తూ ఆదివారం జగ్గంపేట మండలం రామవరం గ్రామపంచాయతీ రంగవల్లి నగర్ లో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఏ.పీ. ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్ లు అమలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ప్రతి సంవత్సరం పెట్టుబడిదారుల సదస్సు నిర్వహిస్తున్న కేంద్ర ప్రభుత్వం, కార్మికుల సమస్యల ప్రస్తావన చేసే లేబర్ కాన్ఫరెన్స్ నిర్వహణ 2015 నుంచి మానేసి తన వర్గ స్వభావాన్ని చూపించుకుందన్నారు. ఈ 4 లేబర్ కోడ్లు కార్మికుల హక్కుల పాలిట ఉరితాడుగా మరతాయని, నయా బానిసలుగా మారకముందే కార్మికులందరూ ఐక్యంగా బిజెపి ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలపై రాజకీయ పోరాటానికి సిద్ధపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రంగవల్లి నగర్ నాయకులు డాన్ శీను, సోమరాజు, దేవి, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా సత్య సాయిబాబా కు నివాళులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 23** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ ఆదేశాల మేరకు ఆధ్యాత్మిక గురువు భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి ఉత్సవాలు జిల్లా పోలీస్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్. బి.ఎం. మురళీకృష్ణ , అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్) ఏ.వి సుబ్బరాజు, అడిషనల్ ఎస్పీ (ఏ ఆర్) యల్. చెంచి రెడ్డి ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొని, భగవాన్ శ్రీ సత్య సాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


# వలసపాకలలో సత్యసాయి ధ్యాన మండలి వార్షికోత్సవ వేడుకలు





**కాకినాడ రూరల్, పెన్ పవర్, నవంబర్ 23:** కాకినాడ రూరల్ మండలంలోని వలసపాకల మత్స్యకార సంఘ భవనంలో శ్రీ సత్య సాయి ధ్యాన మండలి వార్షికోత్సవ వేడుకలు ఆదివారం భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ ముఖ్య అతిథిగా హాజరై భగవాన్ సత్యసాయి బాబా సేవామతం, సద్భావన, మానవతా భావాలతో నిండిన బోధనలు సమాజానికి ఎంతో అవసరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్యసాయి బాబా "సేవే ధర్మం, ప్రేమే మార్గం" అనే సందేశంతో లక్షలాది మందిని ఆధ్యాత్మికత వైపు దారితీశారని చెప్పారు. సమాజానికి మంచి చేయాలనే దృక్పథంతో ఆయన ప్రారంభించిన సేవా కార్యక్రమాలు నేటికీ అనేకమందికి ఆదర్శమని అభినందించారు. వేడుకలలో ధ్యాన మండలి సభ్యులు భజనలు, సేవా కార్యక్రమాలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డ్వామా పీడీ అడపా వెంకట లక్ష్మి, స్థానిక కూటమి నాయకులు, సత్యసాయి ధ్యాన మండలి ప్రతినిధులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

## సంఘం వాగులో మునిగి విద్యార్థి మృతి



**జీలుగుమిల్లి, పెన్ పవర్ ,నవంబర్ 23:** సరదాగా వాగులో స్థానం చేయడానికి వచ్చి విద్యార్థి మృతి చెందిన సంఘటన ఆదివారం సంఘం వాగులో చోటుచేసుకుంది. కామయ్యపాలెం పంచాయతీ బొత్తప్పగూడెం సమీపంలో సంఘం వాగు వద్దకు వచ్చి మునిగి గుమ్మల యశ్వంత్ ( 15) మృతి చెందాడు .తెలంగాణ రాష్ట్రం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలం దొంతికుంట గ్రామానికి చెందిన గుమ్మల్ల యశ్వంత్ తో పాటు మరో ఐదుగురు సంఘం వాగు కు వచ్చారు .ముందుగా స్థానానికి ముగ్గురు దిగగా వారు మునిగిపోతున్నారని మరో ముగ్గురు కేకలు వేయగా స్థానికులు వచ్చి ఇద్దరినీ కాపాడారు కానీ యశ్వంత్ ని కాపాడలేకపోయారు .యశ్వంత్ అశ్వరావుపేటలోని జిల్లా పరిషత్ హై స్కూల్ పదవ తరగతి చదువుతున్నాడు. స్థానానికని వెళ్లి విగతజీవిగా కనిపించడంతో తల్లిదండ్రులు, బంధువులు బోరున విలపించారు.

## గొల్లపాలెంలో ఘనంగా శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలు






**కాజులూరు, పెన్ పవర్, నవంబర్ 23:** కాజులూరు మండలంలోని గొల్లపాలెం గ్రామంలో ఆదివారం శ్రీ సత్యసాయి బాబా జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గంటా ధనరాజ్, సరోజిని ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముందుగా భగవాన్ సత్యసాయి బాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా ధనరాజ్ మాట్లాడుతూ భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మానవ సేవే మాధవ సేవ అన్న భావనతో ఆధ్యాత్మిక మార్గంలో కోట్లాది మందికి దిశానిర్దేశం చేశారని, ఆయన బోధనలు నేటికీ అనేకమందికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. వేడుకల భాగంగా సత్యసాయి సేవా సమితి సభ్యులు భక్తులతో కలిసి గొల్లపాలెం మెయిన్ రోడ్, మార్కెట్ సెంటర్, పెద్ద వీధుల మీదుగా సత్యసాయి బాబా చిత్రపటంతో ఊరేగింపు నిర్వహించారు. అనంతరం కాజులూరు సెంటర్‌లోని సత్యసాయి మందిరంలో భక్తులకు సేవా సమితి తరపున దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దాసరి బాబులు, అంగర కృష్ణ, నక్క శ్రీను, గంటా రమేష్, ఐరెడ్డి సత్యనారాయణ, గొల్లపల్లి గంగారావు, చిటికెన చిన్నబాబు, నక్క దేవి, అంగర శ్రీను సహా పలువురు భక్తులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవనానికి 8 సెంట్లు స్థలం ఇచ్చిన పాతూరి నాని





* రూ.32 లక్షలు నిధులు మంజూరు
* శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే ధర్మరాజు

**పెన్ పవర్, ఉంగుటూరు:**గ్రామాల్లో మౌళిక సదుపాయాల కోసం ప్రభుత్వం ఇస్తున్న నిధులకు తోడుగా గ్రామస్థులు భూ మిని ఉచితంగా ఇవ్వడం అభినందనీయమని ఉంగుటూరు ఎమ్మెల్యే వత్సమట్ల ధర్మరాజు అన్నా రు. నల్లమాడులో రాష్ట్రీయ గ్రామ స్వరాజ్య అభియాన్ (ఆర్ఎస్ఎ) కింద రూ.25 లక్షలు, మ హాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ (ఎంఎన్ఆర్జీఎస్) పథకం నుంచి రూ. 7 లక్ష లు, మొత్తం రూ.32 లక్షలతో నూతనంగా పంచాయతీ కార్యాలయం భవన నిర్మాణానికి అను మతులు మంజూరయ్యాయి. ఈక్రమంలో ఆదివారం పనుల శంఖుస్థాపనకు ఎమ్మెల్యే ముఖ్యఅతి థిగా పాల్గొన్నారు. నల్లమాడు గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు పాతూరి నారాయణస్వామి (నాని) 8 సెంట్లు స్థలాన్ని ఉచితంగా ఇచ్చారు. అందులో కొత్త పంచాయతీ కార్యాలయం నిర్మిస్తున్నారు. సర్పంచి జి. రాము, అఫ్కాబ్ ఛైర్మన్ గన్ని వీరాంజనేయులు, సొసైటీ త్రిసభ్య కమి టీ సభ్యుడు గౌతు బాల భాస్కర్, తెదేపా, జనసేన మండల కమిటీ అధ్యక్షుడు వేములపల్లి సుధీర్ .వి.రాంబాబు, కూటమి నాయకులు సుంకవల్లి మధు, పాతూరి నాని, డిప్యూటీ ఎంపీడీవో గెద్దం రమేష్, వణేంద్ర, వీఆర్ డీఈ, ఏఈలు పాల్గొన్నారు.

# శ్రీ సత్య సాయి బాబా సేవలు యువత ప్రేరణ గా తీసుకోవాలి

ఘనంగా జిల్లాలో సత్యసాయి బాబా శత జయంతి వేడుకలు






**రాజమహేంద్రవరం, పెన్ పవర్, నవంబర్ 23:**శ్రీ సత్య సాయి బాబా ప్రజల కోసం చేసిన సేవలు యువతకు అనుసరణీయమని జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి, రుడా చైర్పర్సన్ బొడ్డు వెంకట రమణ లు అన్నారు. ఆదివారం జిల్లా కలెక్టర్ పీవీఆర్ఎస్ సమావేశ మందిరంలో శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన, వేదపారాయణం, భజనలు, కీర్తనలు, నృత్య ప్రదర్శనలతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మేఘా స్వరూప్ మాట్లాడుతూ, శతాబ్దం దాటి పోయినా సత్య సాయి బాబా ఇచ్చిన ప్రేమ, సేవ, దయ సందేశాలు సమాజాన్ని నడిపించే వెలుగులని పేర్కొన్నారు. “సేవే పరమ ధర్మం” అనే సిద్ధాంతాన్ని జీవితాంతం ఆచరించి చూపిన ఆయన జీవితం స్ఫూర్తిదాయకమన్నారు. ఆరోగ్య, విద్య, శుద్ధ జల ప్రాజెక్టులు, పేదల సంక్షేమం, విపత్తుల సహాయం వంటి సేవలు దేశానికే మార్గదర్శకమని ఆయన అభిప్రాయ పడ్డారు. యువత తమ శక్తి, ప్రతిభ, సమయాన్ని సమాజ సేవలో వినియోగిస్తే దేశ అభ్యున్నతి వేగవంతం అవుతుందని సూచించారు. సభాధ్యక్షులు రూరల్ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ, పుట్టపర్తి వంటి వెనుకబడిన ప్రాంతాన్ని ప్రపంచ పటంలో నిలబెట్టింది సాయి బాబా సేవలేనన్నారు. ఎంఎల్సీ సోము వీర్రాజు మాట్లాడుతూ, భారతీయత సారాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనుభావుడు సత్య సాయి బాబా అని తెలిపారు. 140 దేశాల్లో ఆయన సేవా కార్యక్రమాలు నడుస్తుండటం ఆయన విశ్వసేవకు నిదర్శనమని అన్నారు. రుడా చైర్మన్ వెంకటరమణ మాట్లాడుతూ, ప్రభుత్వాల కంటే ముందుగా తాగునీరు, విద్య, వైద్యం వంటి సంక్షేమ పథకాలను అమలు చేసి సాయి బాబా లక్షలాది కుటుంబాల్లో వెలుగులు నింపిన మహనీయుడని కొనియాడారు.సత్య సాయి గురుకులం కరస్పాండెంట్ ఏ. శ్యామ్ సుందర్ మాట్లాడుతూ, ప్రేమ, సేవ అనే రెండు విలువలను జీవితాంతం ఆచరించి ఆదర్శంగా నిలిచిన మహనీయుడు సత్య సాయి బాబా అన్నారు. ఉచిత విద్య, వైద్యం, తాగునీరు వంటి సేవలను సాయి సెంట్రల్ ట్రస్ట్ అందిస్తున్నట్లు వివరించారు. ప్రిన్సిపాల్ కె. గుర్రయ్య మాట్లాడుతూ, సత్య సాయి జయంతిని రాష్ట్ర పండుగగా ప్రకటించడం అభినందనీయమని తెలిపారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఏ. సుబ్బరాజు, ఇంచార్జి డి ఆర్వో ఎస్.భాస్కర్ రెడ్డి, ప్రిన్సిపాల్ కె. గుర్రయ్య, సంగీతా కళాశాల ప్రిన్సిపాల్ పసుమర్తి శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, సీపీవో ఎల్. అప్పలకొండ, జిల్లా పంచాయతీ అధికారి వి. శాంతమణి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి కె.ఎన్. జ్యోతి , గురుకుల పాఠశాల విద్యార్థులు, అధికారులు , తదితరులు పాల్గొన్నారు.

# సత్యసాయి త్రాగునీటి సరఫరా పునరుద్ధరించాలి

తహసీల్దారు రామకృష్ణ ను కోరిన వివిధ పార్టీల నాయకులు



**గోకవరం, పెన్ పవర్, నవంబరు 23 :** మండలంలో సుమారు నెలరోజుల నుండి సత్యసాయి త్రాగునీటి సరఫరా నిలిచిపోయిందని, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని ,దీనిపై తక్షణమే స్పందించి త్రాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదివారం స్థానిక తహసిల్దార్ రామకృష్ణకు వివిధ పార్టీల నాయకులు ప్రజల పక్షాన వినతిపత్రం సమర్పించారు . ఈసందర్భంగా వారు మాట్లాడుతూ సత్య సాయి రక్షిత మంచినీటి పథకం ద్వారా గోదావరి జలాలు మండలంలోని పలు గ్రామాలకు సరఫరా అవుతున్నాయని నెల రోజుల నుండి ఈ నీటి సరఫరా నిలిచిపోయిందని,ఆ సంస్థలో పనిచేసే సిబ్బందిని అడిగితే నీటిని శుద్ధిచేసే ఆలం కొరత కారణంగా మంచినీటి సరఫరా ఆగిపోయిందని తెలిపారని , ఈ సమస్యపై సంబంధిత ఉన్నతాధికారులకు నివేదించి సమస్య పరిష్కారానికి కృషి చేసి మండల ప్రజల దాహార్తిని తీర్చాలని వినతిపత్రంలో తహసీల్దారును కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షులు ఇనకోటి బాపన్న దొర, ఎంపీపీ అధ్యక్షులు సుంకర శ్రీవల్లి వీరబాబు, పులపర్తి బుజ్జి, బిజెపి స్టేట్ కౌన్సిల్ మెంబరు సత్తి వెంకటరెడ్డి, బిజెపి నాయకులు ఉంగరాల ఆది విష్ణు, ముప్పిడి నాగేశ్వరరావు, మామిడి వీర వెంకట సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కూరగాయలు ధర కిలో100



**గోపాలపురం,పెన్ పవర్, నవంబర్ 23**:ప్రస్తుతం మార్కెట్లో కూరగాయల ధరలు ఆకాశాన్ని తాకుతున్నాయి.ఈ ఏడాది కురిసిన వర్షాలు,వరుస తుఫానులు కారణంగా కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయని వినియోగదారులు వాపోతున్నారు.వాస్తవానికి కూరగాయల ధరలు కాస్త తక్కువగా ఉండే రోజులే.కానీ ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షాల కారణంగా కూరగాయల పంట దెబ్బతిన్నది.నీరు తోటలో నిలవ ఉండడంతో మొక్కలు చచ్చిపోయాయి.దిగుబడి తగ్గింది.కూరగాయలకు డిమాండ్ ఎక్కువగా ఉండటంతో ధర ఆమాంతంగా పెరిగిపోయింది.కూరల్లో రారాజైన వంకాయ ధర ఈ ఏడాది ఏమాత్రం తగ్గలేదు.కిలో 100 రూపాయలు తగ్గకుండా అమ్మకాలు జరిగాయి.దీనికి ప్రధాన కారణం వంగతోటలకు వ్యాధులు సోకడం,దిగుబడి బాగా ఉన్న కాయలకు పుచ్చులు పట్టడం కారణంగా ప్రజలు ఎక్కువగా వాడే వంకాయలకు డిమాండ్ పెరిగింది.దీంతో ధర ఆశాజనకంగా ఉంది అనేది రైతుల వాదన.మిగిలిన కూరగాయల విషయానికొస్తే అక్టోబర్ నెలలో కురిసిన భారీ వర్షాల తరువాత బెండకాయ,దొండకాయ,చిక్కుడు,ఆకాకర కాయ తదితర వాటి ధరలు సామాన్య ప్రజానీకానికి అందుబాటులో లేకుండా పోయాయి.బహిరంగ మార్కెట్లో బెండ,దొండ 80 రూపాయలు,చిక్కుళ్ళు 120,ఆకాకరకాయలు 160 రూపాయలు ప్రస్తుతం ధర పలుకుతున్నది.ప్రజలు నిత్యం వినియోగించుకుని ఈ కూరగాయలు ధరలు ఎక్కువగా ఉండటంతో వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు.మెట్ట ప్రాంతంలో రైతు బజార్లు లేకపోవడం కారణంగా కూరగాయల వర్తకులు పరిస్థితులను బట్టి తమ ఇష్టానుసారంగాధరలు పెంచుతున్నారని ప్రజలు వాపోతున్నారు.అధికారులు స్పందించి కూరగాయల ధరలు ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూడాలని కోరుతున్నారు.

## ఉంగుటూరు ఎంపీడీవో కార్యాలయంలో సత్యసాయి జయంతుత్సవాలు



**పెన్ పవర్ ఉంగుటూరు:**పుట్టపర్తి సత్య సాయి జయంతి ఉత్సవాలు భాగంగా ఉంగుటూరు ఎంపీడీవో కార్యాలయంలో ఆ’ యన విగ్రహానికి నివాళులు అర్పించి సత్య సాయి చేపట్టిన సేవలను స్మరించుకున్నారు. డిప్యూటీ ఎంపీడీవో గెద్దం రమేష్బాబు, ఫణేంద్ర, ఉంగుటూరు పంచాయతీ కార్యదర్శి బొడ్డు రవి చంద్ర కుమార్, సిబ్బంది పాల్గొన్నారు

## సాయి ఆశీస్సులు అందరికీ ఉండాలి-చిన్నబ్బాయి




**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 23.**
భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని కర్లపూడి జలావతి చిన్నబ్బాయి దంపతులు అన్నారు. బాబా వారి శత జయంతి ని పురస్కరించుకొని స్థానిక లలితాంబిక అమ్మవారి ఆలయ సమీపంలో ఉన్న సత్య సాయి బాబా వారి ఆలయం వద్ద ఆదివారం భక్తులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జలావతి చిన్నబ్బాయి దంపతులు మాట్లాడుతూ ఆలయ నిర్మాణం చేపట్టినప్పుడు నుండి ప్రతి ఏటా బాబా వారి జయంతిని పురస్కరించుకుని భక్తులకు నూతన వస్త్ర, అన్నదానం చేయడం ఆనవాయితీగా వస్తుందన్నారు. బాబా వారి పుట్టినరోజు సంఖ్య ను బట్టి అంతమంది పేదలకు నూతన వస్త్రాలు బహుకరిస్తున్నామన్నారు. అలాగే ప్రతినిత్యం బాబా వారికి పూజలు నిర్వహిస్తున్నామన్నారు. నగర సంకీర్తన, సాయంత్రం హారతి, జ్యోతి ప్రజ్వలన, ఒంటి కార్యక్రమాలు భక్తులు చేపట్టారు. ఆలయం నిర్మాణం నుండి బాబా వారికి ప్రత్యేక పూజలు నిరంతరం చేస్తున్న సాయిరాం, గేదెల మంగాయమ్మ, కోయ రాజేశ్వరి, బాలగోపాల భాస్కరరాజు, తానింకి సత్యవతి, బుల్లాయమ్మ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంత్రప్రగడ వెంకటేశ్వరరావు,చదలవాడ సత్య,కాకర్ల జగ్గారావు తదితరులు పాల్గొన్నారు.

## మానవ రూపంలో పుట్టిన దైవం సత్యసాయి-ఎంపీడీవో మనోహర్



**గోపాలపురం, పెన్ పవర్, నవంబర్ 23.** భూమ్మీద మానవ రూపంలో పుట్టిన దైవ స్వరూపం భగవాన్ శ్రీ సత్య సాయి బాబా అని మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి రాజు మనోహర్ అన్నారు. బాబా వారి శత జయంతి ఉత్సవాన్ని స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశానుసారం, తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ఉత్తర్వులు మేరకు బాబా వారి బాబా వారి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో తెలిపారు. ఈ సందర్భంగా బాబా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. మహిళ భక్తి బృందం ఆధ్వర్యంలో భజన, బాబా వారి సంకీర్తనలు ఆలపించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సాయిప్రసాద్, టిడిపి మండల శాఖ అధ్యక్షులు కొర్లపాటి రాము, సహాయ మండల పరిషత్ అధికారిని సుజాత, మండలంలోని ఆయా గ్రామాల కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.ు

## డ్రగ్స్ వద్దు బ్రో సైకిల్ తొక్కు బ్రో నినాదంతో సైకిల్ ర్యాలీ

**రాజమహేంద్రవరం పెన్ పవర్, నవంబర్ 23:**ఫిట్ ఇండియాలో భాగంగా డ్రగ్స్ వద్దు బ్రో నినాదం తో జిల్లా పోలీసులు, ఈగల్ టీం సంయుక్తంగా రాజమహేంద్రవరంలో ఆదివారం సైకిల్ ర్యాలీ నిర్వహించారు.ఆంధ్రప్రదేశ్ డి.జి.పి. హరీశ్ కుమార్ గుప్త , ఈగల్ ఐ.జి.పి. ఆకే. రవి కృష్ణ, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ వారి ఆదేశాల మేరకుఈ ర్యాలీ నిర్వహించారు.

ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఎన్. బి.ఎం. మురళీకృష్ణ డ్రగ్స్ దుర్వినియోగం, గంజాయి, మాదక ద్రవ్యాల వలన కలిగే దుష్పరిణామాలు, శారీరక, మానసిక ఆరోగ్యంపై వచ్చే ప్రభావం, నేరచరిత్రపై పడే ప్రభావాలు వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. డ్రగ్స్ నిర్మూలన క్రమంలో పోలీసు శాఖతో ప్రతి ఒక్కరూ భాగ స్వామ్యులు అవ్వాలని అన్నారు. గంజాయి సంబంధిత కదలికలపై సమాచారాన్నీ వెంటనే 1972 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలపాలని, వివరములను గోప్యంగా ఉంచుతామని తెలియజేశారు. డ్రగ్స్ దూరంగా ఉంటామని ర్యాలీలో పాల్గొన్న వారితో ప్రతిజ్ఞ చేయించి, డ్రగ్స్ వద్దు బ్రో నినాదం చేయించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఎన్. బి.ఎం. మురళీకృష్ణ , అడిషనల్ ఎస్పీ (లా అండ్ ఆర్డర్)ఏ.వి సుబ్బరాజు , ఆఫీసర్ క్లబ్ ఇంచార్జ్ గోపాలకృష్ణ, రిటైర్డ్ డాక్టర్ రామ్మోహన్ రావు, ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు, జిల్లా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా సర్వసభ్య సమావేశం

## సమస్యల పరిష్కారంపై ఏకగ్రీవ తీర్మానం



**కాకినాడ, పెన్ పవర్, నవంబర్ 23:**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గుర్తింపు పొందిన ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కాకినాడ జిల్లా సర్వసభ్య సమావేశం ఆదివారం కట్టిమెను మోహన్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు వి. సాయి సత్యనారాయణ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏటుకూరి గిరిబాబు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సాయి సత్యనారా యణ మాట్లాడుతూ వైద్య ఉద్యోగులు సంఘటితంగా ఉంటే సమస్యల పరిష్కారం సులభ మవుతుందని చెప్పారు. సాధారణ సెలవుల మంజూరు, ఇన్‌సర్వీస్ ట్రైనింగ్ అవకాశాలు, నైపుణ్యాభివృద్ధి వంటి అంశాలపై స్పందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. గిరిబాబు మాట్లాడుతూ 12వ పి.ఆర్.సి.ను వెంటనే ప్రకటించి కమిషనర్‌ను నియమించాలని డిమాండ్ చేశారు. అప్పటి వరకు తాత్కాలిక భృతి 36% చెల్లించాలని అన్నారు. ఇంకా మూడు పెండింగ్ డిఎ, బకాయిలు, సరండర్ లీవ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని కోరారు. అలాగే సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ వ్యవస్థ అమలు చేయాలని,101 జి.ఓ అమలు చేసి నర్సింగ్,పారామెడికల్ సిబ్బందికి అడిషనల్ హెచ్‌ఆర్‌ఏ,నైట్ డ్యూటీ అలవెన్స్,యూనిఫాం,రిస్క్ అలవెన్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేసి 100% గ్రాస్ వేతనం చెల్లించాలని కూడా అన్నారు. ఏ ఐ టి యు సీ నాయకులు కిర్లకృష్ణారావు,తోకల ప్రసాద్ మాట్లాడుతూ కోవిడ్ సమయంలో వైద్య సిబ్బంది చేసిన త్యాగం మరవలేనిదని, వారి సమస్యల పరిష్కారానికి మద్దతు ఇస్తామని చెప్పారు. జిల్లా కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక. ఎన్నికల అధికారి పి.వి.వి. సుబ్బారావు నామినేషన్లు పరిశీలించి 13 పదవులకు ఒక్క నామినేషన్ మాత్రమే రావడంతో ఎన్నికలను ఏకగ్రీవంగా ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన జిల్లా కమిటీ ఇలా ఉంది:హోదా పేరు పదవి/స్థానం. జిల్లా గౌరవ అధ్యక్షుడు తోకల ప్రసాద్ ఏఐటీయూసీఅధ్యక్షురాలు ఎ.పద్మావతి స్టాఫ్ నర్స్,జి జి హెచ్,కాకినాడకార్యదర్శి ఎస్.ఎం.వల్లి ల్యాబ్ టెక్నీషియన్, పిఠాపురంకోశాధికారి టీ. రాణి స్టాఫ్ నర్స్ సామర్లకోట,ఇతరఉపాధ్యక్షులు,సంయుక్త కార్య దర్శులు,ఈసీ సభ్యుల వివరాలు మీ సమాచారానికి అనుగుణంగా చేర్చబడ్డాయి. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నాగరాజు,వి.ప్రసన్న కుమార్,వి.డేవిడ్ రాజు,ఎం.ఎస్.వి. నారాయణ,అలీషా, సత్యవాడ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ వ్యాయామ కళాశాల వార్షికోత్సవం.

* యువతకు ఆరోగ్యం, క్రమశిక్షణలకు జిమ్ లు దోహదపడతాయి.





**ఏలేశ్వరం, పెన్ పవర్, నవంబర్ 23**: స్థానిక దిబ్బల పాలెం లో గల వీర హనుమాన్ వ్యాయామ కళాశాల వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల చెంతన వీర హనుమాన్ వ్యాయామ కళాశాల2007 లో స్థాపించారు. అప్పట్లో గ్రామ పెద్దల సహకారంతో యువకులు కొంతమంది కమిటీగా ఏర్పడి వ్యాయామ కళాశాల ప్రారంభించారు. అప్పటినుండి వందలాదిమంది యువత వ్యాయామం కళాశాలలో శిక్షణ పొంది శారీరక దారుఢ్యం తో పాటు మానసిక ఆరోగ్యం పొందారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల చెంతన ఉండడంతో యువత రన్నింగ్, లాంగ్ జంప్, హైజంప్ తదితర ప్రభుత్వ రంగ సంస్థల్లో నిర్వహించే పోటీల్లో పాల్గొనడానికి, తద్వారా ఉద్యోగ అర్హత సాధించారు. వీర హనుమాన్ వ్యాయామ కళాశాల ఏర్పడిన తర్వాత అనేక మంది యువకులు పోలీస్, ఎక్సైజ్ శాఖలు తో పాటు వివిధ ప్రైవేట్, ప్రభుత్వ ప్రభుత్వ రంగ సంస్థల్లో ఉద్యోగాలు సంపాదించారు. అయితే ఇటీవల వ్యాయామ కళాశాల బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకోవడంతో ఆర్గనైజింగ్ కమిటీగా యువత శిడగం రాజేశ్వరరావు,ఎస్.కె అలీషా, శ్రీనివాస్, ఎస్పీ రాజు, దొరబాబు, ఫణి, విజయ్ కుమార్, సతీష్, శివరామకృష్ణ, సత్తిబాబు, బాలు బాలు బన్నీ, బన్నీ, పలువురి దాతల సహాయంతో మరమ్మతులు చేయించి సరికొత్త వ్యాయామ సామాగ్రిని ఏర్పాటు చేశారు. దీనికి విరాళాల ఇచ్చిన వారి వివరాలను వ్యాయామ కళాశాలలో ఆవిష్కరించారు. వీర హనుమాన్ కళాశాల ఏర్పడి 18 సంవత్సరాలైన సందర్భంగా వార్షికోత్సవ కార్యక్రమాన్ని నిర్వాహకులు చేపట్టారు. ఈ కార్యక్రమానికి గ్రామంలోని పలువురు పెద్దలను ఆహ్వానించగా సీనియర్ నాయకుడు అలమండ చలమయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ క్రమశిక్షణ అలవాటుతోందని, శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం ఏర్పడుతుందన్నారు. వీర హనుమాన్ వ్యాయామ కళాశాల ఏర్పడిన తర్వాత ఎంతో మంది యువతకు పోలీస్ శాఖలో ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. అలాగే యువత ప్రవర్తన అలవరుచుకోవడానికి వ్యాయామ కళాశాలలు ముఖ్య భూమిక పోషిస్తాయి అన్నారు. ఈ కార్యక్రమానికి కౌన్సిలర్లు ఎండగుండి నాగబాబు,రాయుడు చిన్న, యువ నాయకులు శిడగం రాజేశ్వరరావు, కర్రోతు గాంధీ, కిలారి రామచంద్రరావు, బంక కోదండ రాంబాబు, కోరాడ రాజు, బూర్ల సూరిబాబు, గోనాపు అప్పలరాజు, కె సత్తిబాబు, శిడగం మాధవ, ఎండి అధికార్, జిమ్ నిర్వాహకులు, యువకులు తదితరులు పాల్గొన్నారు. అలాగే వార్షికోత్సవంలో మరో యువ నాయకుడు బొదిరెడ్డి గోపాలకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర హనుమాన్ వ్యాయామ కళాశాల సమాజంలో యువత సన్మార్గంలో పయనించడానికి దోహదం చేస్తుందన్నారు. క్రమశిక్షణతో వ్యాయామం చేయడం, ఉద్యోగ అన్వేషణ కు యువత కృషి చేయాలని అన్నారు. జిమ్ లను సద్వినియోగం చేసుకోవడం వలన యువతకు బంగారు భవిష్యత్తు ఏర్పడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, పెంద్ర శ్రీను, ఏలేశ్వరం సామాజిక ఆరోగ్య కేంద్రం వర్కింగ్ కమిటీ చైర్మన్ వాగు రాజేష్,నాయకులు బుగత శ్రీను, రాయుడు చిన్నా,రుచి రమేష్, సామంతుల గోపి, సామంతుల రాంబాబు, శంకాని బాబ్జి,ఇమ్రాన్ ఖాన్,బత్తుల నాగేశ్వరావు, కాలేజీ గ్రౌండ్ అండ్ జిమ్ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రేమే సత్య సాయి మార్గం.


## మండపేట లో సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు .



**మండపేట. వెన్ పవర్.నవంబర్ 23 :**సత్యసాయి బాబా శాంతి, ప్రేమ, స్వచ్ఛమైన సేవలకు ప్రతిరూపమని రాష్ట్ర అంచనాల కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. మండపేట వల్లూరి వారి వీధిలోని శ్రీ సత్య సాయి ఆలయం లో ఆదివారం జయంతి వేడుకలు అధికారిగా నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ వేడుకలు నిర్వహించాలని ఆదేశించడం తో తహసిల్దార్ తేజేశ్వరరావు , ఎంపిడిఓ సత్యనారాయణ లు వేడుకలకు హాజరయ్యారు. దివంగత మాజీ ఎమ్మెల్యే వివి ఎస్ ఎస్ చౌదరి సతీమణి వంక సత్యవతమ్మ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు సతీమణి, సత్య సాయి బాబా మందిరం నిర్వాహకులు వేగుళ్ళ సూర్యతులసి విజయలక్ష్మి నేతృత్వం లో ఈ నెల 1 నుండి ఇక్కడ కార్యక్రమం లు వైభవం గా నిర్వహించారు. ప్రతి రోజు వేలాది మంది భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు. విశేష పూజలు నిర్వహించారు. జయంతి సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మాట్లాడుతూ కులం, మతం, ప్రాంతం, దేశాలకు అతీతంగా ఆయన మానవత్వాన్ని చాటిచెప్పారని అన్నారు. బాబా ప్రపంచమంతా ప్రేమను పంచారని, లక్షల మందిని సేవా మార్గంలో నడిపించారని తెలిపారు. సరిగ్గా వందేళ్ల క్రితం ఈ పుణ్యభూమిపై ఒక గొప్ప లక్ష్యం కోసం సత్యసాయిబాబా అవతరించారని కొనియాడారు. మానవ రూపంలో మనం చూసిన దైవస్వరూపమే సత్యసాయి బాబా అన్నారు. విశ్వశాంతి, సౌభాగ్యం, సకలజనుల సంక్షేమాన్ని ఆయన కోరుకున్నారని ఎమ్మెల్యే గుర్తుచేశారు. అందుకే భగవాన్ సాయి సిద్ధాంతం విశ్వవ్యాప్తమైందని పేర్కొన్నారు. ప్రేమతత్వమే మానవత్వం సమానత్వమే సాయితత్వమని సత్యసాయి బాబా చాటిచెప్పారని తెలిపారు. సత్యసాయి విద్య, వైద్య, ప్రజావరసరాలని తీరుస్తూ సేవాభావమే దైవత్వమని నిరూపించారని, సత్యసాయి చూపిన మార్గంలో కోట్లాదిమంది భక్తులు పయనిస్తున్నారని పేర్కొన్నారు. తొలుత ఎమ్మెల్యే వేగుళ్ళ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అధికారులు, భక్తులు సమక్షంలో శతజయంతి కేక్ కట్ చేశారు. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు వి సాయి కుమార్ బాబు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తహశ్శీల్దార్ తేజేశ్వరరావు, ఎంపిడిఓ సత్యనారాయణ, మెప్మా సుజాత, సిబ్బంది, ఇతర అధికారులు, బీజేపీ నాయకులు కోటిపల్లి సాయిరాం, 15వ వార్డు కౌన్సిలర్ గ్రంధి శ్రీనివాస్, గోపి, కూటమి నాయకులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## సేవకు ప్రతిరూపం.

# ఆధ్యాత్మిక కెరటం.



**సత్య సాయి జయంతి వేడుకలలో చైర్ పర్సన్.**

**మండపేట. వెన్ పవర్.నవంబర్ 23:**సేవకు ప్రతి రూపం ఆధ్యాత్మిక కెరటం శ్రీ భగవాన్ సత్య సాయి బాబా అని మండపేట పుర పాలక సంఘం చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి పేర్కొన్నారు. మండపేట వల్లూరి వారి వీధి లోని శ్రీ భగవాన్ సత్య సాయి బాబా దివ్య మందిరం లో ఆదివారం నిర్వహించిన జయంతి వేడుకలు సందర్భంగా మందిరంలో చైర్ పర్సన్ పతివాడ నూక దుర్గా రాణి విశేష పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యం సామాన్య ప్రజలకు ఎన్నో సేవలు అందించిన సత్య సాయి అందరి మదిలో కొలువై ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమం లో టౌన్ వైసిపి అధ్యక్షులు, కౌన్సిలర్ పిల్లి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## ఏఐసీసీ పరిశీలకులు ఆలిమేది నీ మర్యాద పూర్వకంగా కలిసిన డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు ధర్నాలకోట శ్రీను



**ప్రత్తిపాడు, పెన్ పవర్, నవంబర్ 23 :** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆదివారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి ప్రత్తిపాడు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నేత, పిసిసి మెంబర్, డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు ధర్నాలకోట శ్రీను పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐసిసి పరిశీలికులు అలిమేది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ పరిశీలకులు అలిమేది నీ మర్యాదపూర్వకంగా కలిసిన ధర్నాల కోట శ్రీను రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకు లందరూ కలిసి కట్టుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన కార్య కర్తలందరికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని ఎవరు కూడా నిరుత్సాహం చెందవద్దని అలీ మేది తెలిపారు. ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు మొయ్యిటి సూర్య ప్రకాష్, పార్టీ నాయకులు కొప్పన కోటేశ్వరరావు, కొల్లు వీర గణేష్ అలీ మేదిను కలిసిన వారిలో ఉన్నారు.

# కోరుకొండలో భారీ ఎత్తున ‘ఆత్మ నిర్భర్’ భారత్ సమావేశం



**కోరుకొండ,పెన్ పవర్, నవంబర్ 23:** మండల కేంద్రమైన కోరుకొండ భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మండల బిజెపి అధ్యక్షులు అడపా సుధీర్ కుమార్ అధ్యక్షతన ఆత్మ నిర్భర్ భారత్ (స్వయం సమృద్ధి భారత్) సమావేశం భారీ స్థాయిలో నిర్వహించారు. ఆదివారం సాయంత్రం సమావేశంలో అడబాల రామకృష్ణ మాట్లాడుతూ ప్రపంచ దేశాలకు దీటుగా ఉజ్వల రీతిలో అభివృద్ధి పదంలో భారత దూసుకుపోతుందన్నారు. ఈ నేపథ్యంలో మన దేశ భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని యువతకు, పిల్లలకు స్వదేశీ భావన అలవర్చేలా ప్రేరణ కలిగించి, కొత్త తరానికి స్వదేశీ ప్రాముఖ్యతను తెలియజేయవలసిన అవసరం ఉందన్నారు. సమావేశంలో మరో ముఖ్య నాయకుడు, బిజెపి జిల్లా మాజీ అధ్యక్షులు ఏ.పీ.ఆర్. చౌదరి మాట్లాడుతూ పర్యావరణం పై ప్రతి ఒక్కరు జాగ్రత్త కలిగి ఉండాలని, అలాగే పర్యావరణ రహిత మైన స్వదేశీ ఉత్పత్తులనే భారతీయులు వినియోగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు మోదీ సత్తిబాబు, మద్దిపాటి రజిని, రాపాక వెంకటలక్ష్మి, రవి, నీలపాల వెంకన్న, తనకాల శ్రీనివాసు నాయుడు, శ్రీమతి రమణి, తగరంపూడి గణపతి, పచారి నరసింహమూర్తి, పెనకటి రాంబాబు, కోరుకొండ, రాజానగరం, సీతానగరం మండలాల బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధికు శాశ్విత చిరునామా





**వి.ఆర్.పురం**
**పెన్.పవర్.నవంబర్.23**
నియోజకవర్గ అభివృద్ధికు తెలుగుదేశంపార్టీ పటిష్టతకు శాశ్విత చిరునామా తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షులు మఠంభాస్కర్,ను జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి,తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బొర్రానరేష్ కుమార్,స్పష్టంచేశారు. ఆదివారం నియోజకవర్గ బి.సి.సెల్ అధ్యక్షులు ముత్యాలసిధార్థ(సిద్దు)ఆధ్వర్యంలో తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో తెలుగుయువత నియోజకవర్గ అధ్యక్షులు మఠం భాస్కర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా! జడ్పీ.టి.సి,వాళ్ళ రంగారెడ్డి, తెలుగుదేశం అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్,మాట్లాడుతూ రంపచోడవరం నియోజకవర్గాన్ని ఏకతాటిపై నడిపించి18 నెలల కాలంలో అద్భుతమైన కార్యక్రమాలతో నియోజకవర్గాన్ని, అభివృద్ధికు తెలుగుదేశంపార్టీకి శాశ్విత చిరునామాగా మార్చారని పేర్కొన్నారు. కలహాలకు,గ్రూప్,లకు చాన్స్ ఇవ్వకుండా నియోజకవర్గంలో నెంబర్1 స్థానంలో తెలుగుదేశం పార్టీని నిలిపారని,వివరించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీనాయకులను,పార్టీ కార్యకర్తలను మహిళా కార్యకర్తలను ఎప్పటికప్పుడు సిద్ధంచేస్తూ సేవలు అందించాలని సూచించారు.

ప్రజాసేవచేసేందుకు ఆభగవంతుడుశక్తిసామర్థ్యాలను ఆయురారోగ్యాలనుతెలుగు యువత అధ్యక్షులు మఠంభాస్కర్,కు ఇవ్వాలని,మండలనాయకులుకోరారు. ఈ పుట్టినరోజు వేడుక కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీరక సూర్య ప్రకాష్,రావు,తెలుగుదేశం పార్టీ మండల ప్రధానకార్యదర్శి పాయం రామారావు,బి.సి,సెల్ నాయకులు కోట్ల శ్రీనివాసరావు,టిడిపిపార్టీమండల నాయకులు తదితరులుపాల్గొన్నారు.

# భారత్ పై దుష్ప్రచారం... పాక్ ను గట్టిగా తగులుకున్న ఫ్రెంచ్ నేవీ!

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్.. ఆపరేషన్ సిందూర్ చేపట్టిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీఓకే), పాకిస్థాన్ లోని ఉగ్ర శిబిరాలను ధ్వంసం చేసింది. దానికి కొనసాగింపుగా పాక్ సైన్యం చేసిన పనికి గట్టిగా సమాధానం చెప్పి, ఇస్లామాబాద్ ను టచ్ చేసి వణికించింది. తర్వాత సీజ్ ఫైర్ కోసం రిక్వస్ట్ పెట్టుకుంది.దీంతో... భారత్ అంగీకరించింది.. మూడో వ్యక్తి / దేశం ప్రమేయం లేకుండా ఇరు దేశాల మధ్య సీజ్ ఫైర్ అగ్రిమెంట్ జరిగింది. వాస్తవం ఇలా ఉంటే... సీజ్ ఫైర్ తర్వాత పాక్ అధికారులు, మంత్రుల నుంచి మాత్రం విభిన్నమైన స్టేట్ మెంట్లు రావడం మొదలయ్యాయి. భారత్ తో జరిగిన ఘర్షణల్లో తమదే ఆధిపత్యమని.. భారత్ యుద్ధ విమానాలకు తాము కూల్చేశామని చెప్పుకుంది.అయితే.. పాకిస్థాన్ చేసిన ఈ ఆత్మవంచన స్టేట్ మెంట్స్ పై తీవ్ర విమర్శలు వచ్చాయి. ఇక ఈ తరహా విమర్శలను భారత్ ఎప్పటికప్పుడు ఖండిస్తూ వచ్చింది. ఈ నేపథ్యంలో ఫ్రెంచ్ నేవీ అధికారి కూడా తమ గొప్పతనాన్ని ధృవీకరించారంటూ పాక్ మీడియా కథనాలు వండి వడ్డించింది! దీంతో... ఆ తప్పుడు కథనాలపై తాజాగా ఫ్రెంచ్ నేవీ స్పందించి, గట్టిగా తగులుకుంది.అవును... భారత్ – పాక్ మధ్య ఈ ఏడాది మే నెలలో జరిగిన సంఘర్షణ, రాఫెల్ జెట్ల నష్టం సమయంలో భారత్ పై పాకిస్థాన్ వైమానిక ఆధిపత్యాన్ని కనబరించిందని.. ఈ విషయాన్ని ఫ్రెంచ్ కమాండర్ సైతం ధృవీకరించారంటూ పాకిస్థాన్ మీడియా కథనాలు మొదలుపెట్టింది. ఈ క్రమంలో తాజాగా పాక్ మీడియా వాదనలను ఫ్రెంచ్ నేవీ ఆదివారం తీవ్రంగా ఖండించింది.ఆపరేషన్ సిందూర్ సమయంలో ఫ్రెంచ్ కమాండర్ కెప్టెన్ జాక్విస్ లానే వైమానిక దాడిలో పాకిస్థాన్ ఆధిపత్యాన్ని ధృవీకరించారని పాకిస్థాన్ జియో టీవీ ఒక కథనాన్ని ప్రచురించింది. ఇందులో భాగంగా... పాకిస్థాన్ వైమానికి దళం మెరుగ్గా సిద్ధంగా ఉందని పేర్కొంది. దీనిపై తాజాగా స్పందించిన ఫ్రెంచ్ నావికాదళం.. దాన్ని "నకిలీ వార్తలు" అని పేర్కొంది.పాక్ మీడియా కథనాన్ని తోసిపుచ్చుతూ... ఈ ప్రకటనలు కెప్టెన్ లానేకి ఆపాదించబడ్డాయని.. అతను ఏ విధమైన ప్రచురణకు తన సమ్మితిని ఎప్పుడూ తెలుపలేదని.. ఆ వ్యాసంలో విస్తృతమైన తప్పుడు సమాచారం ఉందని పేర్కొంది. దీంతో.. అంతర్జాతీయ స్థాయిలో భారత్ పై బురదజల్లే ప్రయత్నంలో మరోసారి పాక్ ఎదవ అయిపోందనే కామెంట్లు వినిపిస్తున్నాయి.

**స్పందించిన బీజేపీ నేత అమిత్ మాల్వియా!:**

ఈ పరిణామంపై బీజేపీ నాయకుడు అమిత్ మాల్వియా స్పందించారు. ఇందులో భాగంగా... పాకిస్థాన్ తప్పుడు సమాచార యంత్రాంగం పనితీరు మరోసారి బహిర్గతమైందని.. ఆపరేషన్ సిందూర్ సమయంలో రాఫెల్ నష్టాల గురించి కల్పిత కథనాలు పాకిస్థాన్ ప్రచారంలో ఒక భాగంగా మారాయని అన్నారు. అధికారిక సంస్థలు వారి ప్రచారాన్ని తిప్పికొట్టడం ప్రారంభించినప్పుడు.. పాక్ తప్పుడు సమాచార టీమ్ ఎంత నిరాశకు గురైందో తెలుస్తోంది అని అన్నారు.

**రాఫెల్ పై పాక్ అక్కసు... దెబ్బ అలాంటిది మరి!:**

భారతదేశ వైమానిక పోరాట సామర్థ్యానికి రాఫెల్ కేంద్రంగా ఉన్న సంగతి తెలిసిందే. ఫ్రాన్స్ కు చెందిన డస్సాల్ట్ ఏవియేషన్ తయారు చేసిన ఈ విమానాలకు భారత్ కొనుగోలు చేసినప్పటి నుంచీ పాక్ తరచూ తప్పుడు ప్రచారాన్ని చేస్తూనే ఉంది. ఇందులో భాగంగా ఇటీవల పాక్ – భారత్ ఘర్షణల్లో రాఫెల్ విమానాలను చైనా తయారు చేసిన వ్యవస్థలను ఉపయోగించి తాము కూల్చేశామని పాక్ చెప్పుకుంటూ ఆత్మవంచన చేసుకొంటుంది.

# హైదరాబాద్ లో తీవ్ర విషాదం... ఫ్యామిలీ మొత్తం ఆత్మహత్య!




బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

కుటుంబంలో ప్రాణానికి ప్రాణంగా ప్రేమించిన వ్యక్తి ఉన్నపలంగా దూరం అయితే, ఆ విషాదాన్ని జీర్ణించుకుని బయటకు రావడం కచ్చితంగా కష్టమైన పనే! అలా అని అసాధ్యం కాదని అంటారు! ఈ క్రమంలో.. తన కుటుంబంలో ఓ వ్యక్తి చనిపోయిందనే బెంగలో, బాధలో, ఆవేదనలో ఆ కుటుంబంలోని మిగిలిన ముగ్గురు సభ్యులు ఆత్మహత్య చేసుకొన్న ఘటన హైదరాబాద్ లో చోటు చేసుకుంది!అవును... హైదరాబాద్ లో ఓ హృదయవిదారక ఘటన చోటు చేసుకొంది. ఇందులో భాగంగా... అంబర్ పేట పోలీస్ స్టేషన్ పరిధిలో ఒకే కుటుంబానికి చెందిన నలుగురు వ్యక్తులు (తల్లి, తండ్రి, ఇద్దరు కుమార్తెలు) ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపుతోంది. ఇందులో సుమారు 5 నెలల క్రితం ఆ ఇంటి పెద్ద కుమార్తె ఆత్మహత్య చేసుకోగా.. రెండు రోజుల క్రితం మిగిలిన కుటుంబ సభ్యులు ముగ్గురూ బలవన్మరణానికి పాల్పడినట్లు తెలుస్తోంది.వివరాల్లోకి వెళ్తే... ఎల్ఐసీలో సెక్యూరిటీ గార్డుగా పనిచేసే శ్రీనివాస్ (45)కు భార్య విజయలక్ష్మి (42), ఇద్దరు కుమార్తెలు కావ్య, శ్రావ్య (15) ఉన్నారు. వీరిలో ఇటీవల, సుమారు ఐదు నెలల క్రితం పెద్దకుమార్తె కావ్య ఆత్మహత్య చేసుకుంది. దీంతో.. రాంనగర్ లోని ఆ ఇంటిని ఖాళీ చేసి, సుమారు నెలన్నర క్రితం బాగ్ అంబర్ పేట, రామకృష్ణానగర్ లోని ఓ ఇంట్లో అద్దెకు దిగింది ఆ కుటుంబం. అప్పటి నుంచీ అక్కడే ఉంటున్నారు.అయితే... తమ కుమార్తె మరణాన్ని తల్లితండ్రులు, తన అక్క ఆత్మహత్యను చెల్లి ఏమాత్రం జీర్ణించుకోలేక పోయినట్లున్నారని తెలుస్తోంది. అందుకు కారణం... వారు ఇక్కడకు షిఫ్ట్ అయినప్పటి నుంచీ ఎవరితోనూ ఎక్కువగా మాట్లాడేవారు కాదంట. ఆఖరికి బంధువులకు సైతం దూరంగా ఉంటూ, ఆ బాధలోనే బ్రతుకుతున్నాట్లున్నారని అంటున్నారు. ఈ క్రమంలో.. శనివారం సాయంత్రం శ్రీనివాస్ అక్క, వారిని చూడటానికి బాగ్ అంబర్ పేటకు వచ్చారు!ఈ సమయంలో ఇంట్లో వారిని ఎంత పిలిచినా పలకకపోవడంతో పాటు, ఇంట్లో నుంచి దుర్వాసన రావడం గమనించిన శ్రీనివాస్ సోదరి.. అనుమానంతో పోలీసులకు సమాచారం అందించారు. దీంతో... పోలీసులు ఆ ఇంటివద్దకు చేరుకుని, తలుపులు తెరిచారు. ఈ క్రమంలో... ఇంట్లో శ్రీనివాస్, ఆయన భార్య విజయలక్ష్మితో పాటు వారి చిన్న కుమార్తె శ్రావ్య చీరలతో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుని కనిపించారు!ఇందులో... ప్రధాన ద్వారం వెంటిలేటర్ కు శ్రీనివాస్.. గదిలో కిటికీ ఇనుప చువ్వలకు విజయలక్ష్మి, శ్రావ్య ఉరేసుకుని కనిపించారు. అయితే.. వీరు ఉరేసుకుని ఇప్పటికే రెండు రోజులు దాటి ఉంటుందని, అందుకే మృతదేహాలు కుళ్లిన స్థితిలో ఉన్నాయని అంటున్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.ఇక్కడ మరో కీలకమైన విషయం ఏమిటంటే... ఎవరితోనూ పెద్దగా మాట్లాడని ఆ కుటుంబ సభ్యులు... స్థానికులతో ఒక విషయం మాత్రం ఎప్పుడూ చెబుతుండేవారని అంటున్నారు. ఇందులో భాగంగా... తమను పదే పదే దేవుడు పిలుస్తున్నాడని వారు చెప్పేవారని స్థానికులు చెబుతున్నారు! ఈ నేపథ్యంలో.. పలు కోణాల్లో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు!

# యనమలకు ఆ పదవి టీడీపీ రిజర్వ్ చేసిందా ?

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



యనమల రామక్రిష్ణుడు న్యాయవాదిగా ఉంటూ రాజకీయ నేతగా టర్న్ అయ్యారు. యువకుడిగా ఉన్న కాలంలోనే అన్న నందమూరి తారక రామారావు పిలుపు అందుకుని రాజకీయ అరంగేట్రం చేశారు 1983లో తొలిసారి తుని నుంచి గెలిచిన యనమల క్షత్రియ కోటలో పాగా వేశారు. ఆ తరువాత ఆరు సార్లు ఆయన వరసగా గెలిచారు. మంత్రిగా కీలక శాఖలతో పాటు స్పీకర్ గానూ పనిచేశారు. ఎమ్మెల్సీగా రెండు పర్యాయాలు అంటే పన్నెండేళ్ళ పాటు ఆయన పెద్దల సభలో ఉన్నారు. అయితే ఈ ఏడాది మార్చి 30తో ఆయన ఎమ్మెల్సీ పదవికి రిటైర్మెంట్ ఇచ్చేశారు. అయితే యనమల మదిలో ఇంకా ఒక కోరిక ఉందని అంటున్నారు. అదే రాజ్యసభ సీటు అని చెబుతున్నారు.

**ఎప్పటికైనా అంటూ :**

తూర్పు గోదావరి జిల్లాకు చెందిన నాయకులతో యనమల మాట్లాడుతూ తనకు రాజ్యసభకు వెళ్ళాలని ఉందని కోరికను చెప్పారని అంటున్నారు. ఆ ఆశ తనకు ఇంకా ఉందని ఆయన అనడమూ విశేషంగా చెబుతున్నారు. అంతే కాదు ఆయన తాజాగా మాట్లాడుతూ ప్రైవేట్ వైద్య కళాశాలల విషయంలో వైసీపీ చేస్తున్న ఆందోళనలను లైట్ గా తీసుకోరాదని అధికార పార్టీకి సూచించారు. క్షేత్ర స్థాయికి వైసీపీ ఆందోళనలు చేరుకుంటున్నాయని యనమల చెప్పడమూ ఇక్కడ విశేషం. వైసీపీలో కసి ఉందని ఆయన అన్న మాటలూ టీడీపీ పెద్దల దాకా వెళ్ళింది అని అంటున్నారు మరి ఆయన ఎందుకు ఈ కామెంట్స్ చేశారు ఏ సందర్భంలో చేశారు. ఆయన ఇచ్చిన సంకేతాల వెనక సందేశాలు ఏమై ఉంటాయన్న దాని మీద కూడా చర్చ సాగుతోంది.

**పార్టీ పెద్దల చర్చ :**

ఇదిలా ఉంటే మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో పెద్దల మధ్య యనమల తాజాగా వ్యాఖ్యల మీద చర్చ జరిగింది అని అంటున్నారు. యనమల రాజ్యసభ పదవి కోరుకున్నారని అయితే ఆయన వెయిటింగ్ లిస్ట్ లో ఉన్నారని ఒక సీనియర్ నేత వ్యాఖ్యానించారుట. ఆయనకు ఒక మంచి పోస్టునే పార్టీ రిజర్వ్ చేసి ఉంచిందని కూడా చెబుతున్నారు. అయితే ఇదే చర్చలో మరో సీనియర్ నేత అయితే యనమల స్థాయికి తూగే పదవులు అయితే ప్రస్తుతం పార్టీలో లేవని అందువల్ల ఆయనకు అవకాశం దక్కాలీ అంటే కొంత సమయం పడుతుందని వ్యాఖ్యానించారు అని అంటున్నారు

**పార్టీలో పెద్ద పీట :**

ఇంకో వైపు చూస్తే స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే ఏడాది జరగనున్నాయి, కాబట్టి పార్టీలో సీనియర్ మోస్ట్ లీడర్ గా ఉన్న యనమలకు పార్టీ పదవి ఒకటి రెడీ గా ఉందని ఆయనకు ఆ బాధ్యతలు అప్పగిస్తారు అని కూడా చెప్పారని టాక్ నడుస్తోంది. అయితే యనమల ఈ మధ్య దాకా మౌనంగానే ఉన్నారు, ఇపుడు వైసీపీని లైట్ తీసుకోవద్దు అని చేస్తున్న హెచ్చరికలు కానీ అలాగే ఏపీ ఆర్థిక పరిస్థితి మీద అయన కామెంట్స్ కానీ టీడీపీ హైకమాండ్ ని తాకేలాగానే ఉన్నాయని అంటున్నారు.

**యనమల యత్నాలు :**

ఇవన్నీ పక్కన పెడితే యనమల ప్రయత్నాలు అయితే గట్టిగానే చేసుకుంటున్నారు అని అంటున్నారు. మరో ఆరేడు నెలలలో రాజ్యసభకు నాలుగు ఖాళీలు వస్తున్నాయి. అందులో ఒకదానిని కోరేందుకు యనమల చూస్తున్నారు అని అంటున్నారు. నిజానికి యనమల కోరిక ఈనాటిది కాదు, 2012లోనే ఆయన రాజ్యసభ తీసుకోవాలని అనుకున్నారు. అది కుదరలేదు, ఆ తరువాత 2016లో మరోసారి అడిగినట్లుగా ప్రచారం సాగింది. ఇక 2019 తరువాత టీడీపీకి ఎమ్మెల్యేలు పెద్దగా లేకపోవడంతో యనమల ఆగారు, 2024లో ఏపీలో టీడీపీ కూటమి ప్రభుత్వం వచ్చింది ఇప్పటికి నాలుగు రాజ్యసభ మెంబర్స్ ని ఏపీ నుంచి పంపిస్తే టీడీపీ రెండు బీజేపీ రెండూ తీసుకున్నాయి. మరి 2026లో ఏమి జరుగుతుందో తెలియదు కానీ యనమల ఇప్పటి నుంచే ట్రయల్స్ స్టార్ట్ చేశారు అని అంటున్నారు.

# మీ దగ్గర ఓట్లు ఉంటే నా దగ్గర నిధులున్నాయ్.. అజిత్ పవార్ సంచలనం




బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666

మహారాష్ట్రలో సంకీర్ణ ప్రభుత్వం కొలువు తీరి ఉన్న సంగతి తెలిసిందే. ఆర్థిక మంత్రిగా ఎన్సీపీకి చెందిన అజిత్ పవార్ వ్యవహరిస్తున్నారు. తాజాగా ఆ రాష్ట్రంలోని బారామతి జిల్లా మాలెగావ్ నగర పంచాయితీ ఎన్నికలు జరుగుతున్నాయి. మహారాష్ట్రలోని నగర పంచాయితీలకు ఎన్నికలు డిసెంబరు 2న జరుగుతున్న నేపథ్యంలో పార్టీలు ప్రచారాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నాయి. తాజాగా రాష్ట్ర ఆర్థిక మంత్రి కం ఎన్సీపీ నేత అజిత్ పవార్ ప్రచారానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి ఆయన చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదంగా మారాయి. తమ పార్టీకి చెందిన ఎన్సీపీ అభ్యర్థులు పద్దెనిమిది మంది ఉన్నారని.. వారిని ఎన్నుకుంటే నిధుల కొరత అనేది ఉండని.. మొత్తం పద్దెనిమిది మందినీ ఎన్నుకుంటే తాను ఇచ్చిన ఎన్నికల హామీలన్నింటిని నెరవేరుస్తానని.. అదే సమయంలో తమ అభ్యర్థుల్ని తిరస్కరించే పక్షంలో తాను నిధులు ఇవ్వనని ఓపెన్ గా చెప్పేశారు."మీ వద్ద ఓట్లు ఉంటే.. నా దగ్గర నిధులు ఉన్నాయి" అంటూ ఓటర్లకు వార్నింగ్ ఇచ్చిన వైనం ఇప్పుడు సంచలనంగా మారింది. అజిత్ పవార్ వ్యాఖ్యలకు సంబంధించిన వీడియోక్లిప్ వైరల్ గా మారింది. ఈ తీరును విపక్షాలు మండిపడుతున్నాయి. చివరకు సంకీర్ణ ప్రభుత్వంలో మిత్రపక్షం సైతం ఈ వ్యాఖ్యల్ని తప్పు పడుతున్నాయి. ఉద్ధవ్ వర్గానికి శివసేనకు చెందిన నేత అంబదాస్ స్పందిస్తూ.. పవార్ తీరును తప్పు పట్టారు. నిధులు అజిత్ పవార్ ఇంటి నుంచి రావని.. సామాన్యులు చెల్లించే పన్నుల నుంచి వస్తాయన్న విషయాన్ని మర్చిపోకూడదంటూ.. "పవార్ లాంటి నాయకుడు ఓటర్లను బెదిరిస్తుంటే.. ఎన్నికల కమిషన్ ఏం చేస్తోంది" అని ప్రశ్నించారు. ఓటర్ల మనసు దోచుకోవటానికి బదులుగా.. ఓపెన్ గా వార్నింగ్ ఇస్తున్న అజిత్ పవార్ లాంటి నేతలపై ఎన్నికల కమిషన్ ఎలాంటి చర్యలు తీసుకుంటుందో చూడాలి.

# పార్టీ పెడతా...జగన్ కి విజయసాయిరెడ్డి షాక్

బి. ఎన్. రావు ( నగేష్ బుర్తి )సీనియర్ జర్నలిస్ట్ , విజయవాడ,7702262666



విజయసాయిరెడ్డిని ఇపుడు మాజీ ఎంపీ మాత్రమే కాదు మాజీ వైసీపీ నేతగా కూడా కాదు, మాజీ రాజకీయ నేతగా ప్రస్తావించాలేమో. ఆయన తానుగానే చెప్పుకున్నట్లుగా ప్రస్తుతం ఒక రైతు మాత్రమే. ఆయన అలా అన్నా విజయసాయిరెడ్డి రాజకీయం ఆయన డైనమిక్ నేచర్ చూసిన వారు ఆయన ఏమి మాట్లాడినా పొలిటికల్ యాంగిల్ చూస్తారు, హైలెట్ కూడా చేస్తారు. ఇదిలా ఉంటే ఉత్తరాంధ్ర జిల్లా పర్యటనకు విజయసాయిరెడ్డి వచ్చారు. శ్రీకాకుళం జిల్లాలో రెడ్డిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో ఆయన ఆదివారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైసీపీ అధినేత జగన్ మీద ఆయన కోటరీ మీద విజయసాయి రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. అంతే కాదు జగన్ కే ఒక సవాల్ అన్నట్లుగా అవసరం అయితే తాను పార్టీని పెడతాను అని కూడా ఆయన సంచలన ప్రకటన చేశారు.

**జగన్ ఇది వినాలి :**

వైఎస్ జగన్ చుట్టూ నిబద్ధత లేని వారే ఉన్నారని వారంతా ఒక కోటరీగా ఏర్పడ్డారని వారి మాటలనే జగన్ వింటున్నారు అని విజయసాయిరెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ముఖ్యంగా తన విషయంలో జగన్ కోటరీ ఆయనను పూర్తిగా డైవర్ట్ చేస్తోంది అని విజయసాయిరెడ్డి ఫైర్ అయ్యారు. జగన్ అలాంటి మాటలు వినరాదని, ఆయన అన్నీ ఆలోంచిచాలని విజయసాయిరెడ్డి హితవు చెప్పారు. అంటే ఒకనాటి జగన్ సహచరుడిగా విజయసాయిరెడ్డి ఆయన మంచి మాటలను వినాలని గట్టిగా కోరుకున్నారు అన్న మాట.

**ఏ పార్టీలో లేను :**

తన ప్రస్తుత జీవితం పూర్తిగా రైతుగానే అని విజయసాయిరెడ్డి స్పష్టం చేశారు. తాను ఏ రాజకీయ పార్టీలోనూ చేరే ప్రయత్నం చేయలేదని అన్నారు. అంతే కాదు తనకు ఏ పార్టీ నుంచి పిలుపు రాలేదని కూడా ఆయన చెప్పారు. అయితే తన మీద చాలా ఒత్తిళ్ళు వచ్చాయని ఆయన చెప్పడం విశేషం. మరి ఏ వైపు నుంచి వచ్చాయన్నది ఆయన బయట పెట్టలేదు, కానీ తాను దేనికీ లొంగలేదని ఆయన చెప్పుకున్నారు. ఇక తాను తలచుకుంటే ఒక రాజకీయ పార్టీని స్థాపిస్తారు అని ఆయన ప్రకటించారు. ప్రస్తుతానికి అయితే రాజకీయ పార్టీ పెట్టే ఆలోచన ఏదీ లేదని కానీ తాను అవసరం అయితే పెట్టడం ఖాయమని స్పష్టం చేశారు. ఆ విషయంలో తాను వెనకాడే ప్రసక్తి కూడా లేదని ఆయన అంటున్నారు.

**సైరా నరసింహారెడ్డి జిల్లా :**

ఇదిలా ఉంటే ఏపీలో పొట్టి శ్రీరాములు అన్నమయ్య, ఎన్టీఆర్, వైఎస్సార్, ఇలా చాలా మంది ప్రముఖుల పేర్లతో జిల్లాలు ఏర్పాటు అయ్యాయని, కానీ సైరా నరసింహారరెడ్డి పేరుతో మాత్రం జిల్లా లేదని దానిని ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. అలా చేయడం ద్వారా ఒక స్వాతంత్ర
సమరయోధుడిని గౌరవించాలని ఆయన సూచించారు. ఇక శ్రీకాకుళంలో రెడ్డి సంక్షేమ సంఘం భవనం నిర్మాణానికి అయ్యే ఖర్చుని తాను మొత్తం భరిస్తాను అని ఆయన హామీ ఇవ్వడం విశేషం.

**పవన్ తో గట్టి దోస్తీ :**

తనకు ఉప ముఖ్యమంత్రి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ తో రెండు దశాబ్దాలుగా స్నేహం ఉందని విజయసాయిరెడ్డి చెప్పారు. తాను ఎపుడూ పవన్ ని విమర్శిచినది లేదని ఆయన చెప్పారు. ఇక తన మీద ఎందరో ఎన్నో సెటైర్లు వేస్తున్నారు అని తాను ఎవరు ఏమనుకున్నా ఒక రైతుగా మాత్రమే ప్రస్తుతం ఉన్నాను అని చెబుతూనే అవసరం అయితే పార్టీ పెడతాను అని విజయసాయిరెడ్డి చేసిన ప్రకటన ఏపీ రాజకీయాల్లో సంచలనంగానే ఉంది.

# మరోసారి దాయాదుల సమరం

## ఒకే గ్రూప్‌లో ఇండియా, పాకిస్థాన్.. మరో మూడు జట్లు ఏవంటే..?




**హైదరాబాద్ పెన్ పవర్:** భారత్, శ్రీలంక సంయుక్తంగా ఆతిధ్యమిస్తున్న టీ20 వరల్డ్ కప్ లో ఫిబ్రవరి 7 నుంచి జరగనుంది. ఈ మెగా టోర్నీ ఫైనల్ అహ్మదాబాద్ లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగే అవకాశం ఉంది. ఇప్పటికే కన్ఫర్మ్ కాగా.. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఫిబ్రవరి 7 నుంచి మార్చి 8 వరకు జరనున్నట్టు వార్తలు వస్తున్నాయి. త్వరలోనే అధికారిక ప్రకటన వచ్చే అవకాశం ఉంది. ఈ టోర్నీలో తొలిసారి 20 జట్లు ఆడుతుండడంతో ఆసక్తి నెలకొంది. ఐదు జట్లు నాలుగు గ్రూప్ లుగా విభజించబడతాయి. తొలి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు తదుపరి రౌండ్ కు అర్హత సాధిస్తాయి. టీ20 వరల్డ్ కప్ లో ఇండియా, పాకిస్థాన్ ఒకే గ్రూప్ లో ఉన్నట్టు సమాచారం. ఇరు దేశాల మధ్య ఉన్న ఉద్రిక్తల పరిస్థితుల కారణంగా ఇండియా, పాకిస్థాన్ జట్లను ఒకే గ్రూప్ లో ఉండవనే వార్తలు వచ్చాయి. అయితే దాయాధి జట్లు ఒకే గ్రూప్ లో ఉంచినట్టు రిపోర్ట్స్ చెబుతున్నాయి. ఇండియా, పాకిస్థాన్ తో పాటు యూఎస్ఏ, నమీబియా, నెదర్లాండ్స్ కూడా ఒకే గ్రూప్ లో సెట్ చేసినట్టు సమాచారం. ఇండియా, పాకిస్థాన్ మ్యాచ్ కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో ఆడతాయి. పాకిస్థాన్ తమ మ్యాచ్ లన్నీ శ్రీలంకలోని ఆడనుంది. ఆతిధ్య దేశాలైన భారత్, శ్రీలంక నేరుగా ఈ టోర్నీకి అర్హత సాధించాయి. 2024 టీ20 వరల్డ్ కప్ లో సూపర్ 8 కు అర్హత సాధించిన దేశాలు 2026 వరల్డ్ కప్ కు తమ బెర్త్ లు ఖాయం చేసుకున్నాయి. ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్, యూఎస్ఏ, వెస్టిండీస్, బంగ్లాదేశ్ ఈ లిస్టులో ఉన్నాయి. పాకిస్థాన్, న్యూజిలాండ్, ఐర్లాండ్ సూపర్ 8 కు అర్హత సాధించకపోయినా ర్యాంకింగ్స్ పరంగా అర్హత సాధించాయి. దీంతో 20 జట్లలో క్వాలిఫై మ్యాచ్ లు ఆడకుండానే ఈ 12 టీమ్స్ 2026 వరల్డ్ కప్ కు అర్హత సాధించాయి.క్వాలిఫయర్స్ ద్వారా కెనడా కూడా అర్హత సాధించి 13 వ జట్టుగా నిలిచింది. ఆ తర్వాత ఇటలీ, నెదర్లాండ్స్, జింబాబ్వే, నమీబియా క్వాలిఫై అయ్యాయి. 18, 19వ జట్లుగా ఒమన్, నేపాల్ నిలిచాయి. జపాన్ పై విజయంతో యూఏఈ 20 జట్టుగా నిలిచింది. మొత్తం 20 జట్లు టోర్నీకి అర్హత సాధించడంతో ఇప్పుడు గ్రూప్ లు ఎలా ఉండబోతున్నాయి ఆసక్తికరంగా మారింది.

**టీ20 వరల్డ్ కప్ కు అర్హత సాధించిన 20 జట్ల లిస్ట్ ఇదే:**

భారత్, శ్రీలంక, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్థాన్, యూఎస్ఏ, వెస్టిండీస్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఐర్లాండ్, కెనడా, ఇటలీ, నెదర్లాండ్స్, జింబాబ్వే, నమీబియా, ఒమన్, నేపాల్, యూఏఈ

# సౌతాఫ్రికాతో వన్డే సిరీస్‌కు భారత జట్టు ప్రకటన.. కెప్టెన్‌గా రాహుల్.. గైక్వాడ్, తిలక్ వర్మకు ఛాన్స్




**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికాతో జరగబోయే మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ కు భారత జట్టు వచ్చేసింది. 15 మంది సభ్యుల జట్టును బీసీసీఐ ఆదివారం (నవంబర్ 23) ప్రకటించింది. రెగ్యులర్ కెప్టెన్ శుభమాన్ గిల్.. వైస్ కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్ గాయాల కారణంగా ఈ సిరీస్ కు దూరం కావడంతో కేఎల్ రాహుల్ కు కెప్టెన్సీ అప్పగించారు. సీనియర్లు రోహిత్ శర్మ , విరాట్ కోహ్లీలకు జట్టులో స్థానం దక్కింది. ఆస్ట్రేలియాతో ఇటీవలే జరిగిన వన్డే సిరీస్ కు జట్టుకు దూరమైన ఆల్ రౌండర్ రవీంద్ర జడేజా తిరిగి జట్టులోకి వచ్చాడు. తెలుగు క్రికెటర్ తిలక్ వర్మకు జట్టులో చోటు కల్పించారు.

ఇటీవలే సౌతాఫ్రికా ఏ తో జరిగిన మూడు మ్యాచ్ ల వన్డే సిరీస్ లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు గెలుచుకున్న రుతురాజ్ గైక్వాడ్ స్క్వాడ్ లో స్థానం సంపాదించాడు. వికెట్ కీపర్ బ్యాటర్ రిషబ్ పంత్ ఏడాది తర్వాత భారత జట్టులోకి వచ్చాడు. పంత్ చివరిసారిగా ఆగస్టు 2024లో ఇండియా తరపున వన్డే మ్యాచ్ ఆడాడు. బ్యాకప్ వికెట్ కీపర్ గా ధ్రువ్ జురెల్ కూడా జట్టులో చోటు దక్కించుకున్నాడు. స్టార్ ఫాట్ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు బిజీ షెడ్యూల్ ను దృష్టిలో పెట్టుకొని వర్క్ లోడ్ మ్యానేజ్ మెంట్ కారణంగా రెస్ట్ ఇచ్చారు. అక్షర్ పటేల్ ను జట్టు నుంచి తప్పించడం ఆశ్చర్యానికి గురి చేసింది. మూడు వన్డేల సిరీస్ లో భాగంగా నవంబర్ 30 న తొలి వన్డే.. డిసెంబర్ 3 న రెండో వన్డే.. డిసెంబర్ 6 న మూడో వన్డే జరుగుతాయి. తొలి మూడు వన్డేలకు వరుసగా రాంచీ, రాయ్‌పూర్,విశాఖపట్నం ఆతిధ్యమిస్తాయి. వన్డే మ్యాచ్ లు మధ్యాహ్నం 1:30 నిమిషాలకు జరుగుతాయి. ఈ ఏడాది ఛాంపియన్స్ ట్రోఫీ గెలుచుకున్న టీమిండియా ఇటీవలే ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డే మ్యాచ్ ల సిరీస్ ను 1-2 తేడాతో కోల్పోయింది. డిసెంబర్ 9 నుంచి డిసెంబర్ 19 వరకు మొత్తం 5 టీ 20 మ్యాచ్ లు జరుగుతాయి. డిసెంబర్ 9 న కటక్ వేదికగా తొలి టీ20.. డిసెంబర్ 11 న్యూ చండీగఢ్ వేదికగా రెండో టీ20.. డిసెంబర్ 14 న ధర్మశాల వేదికగా మూడో టీ20.. డిసెంబర్ 17న లక్నో వేదికగా నాలుగో టీ20.. డిసెంబర్ 19న అహ్మదాబాద్ లో ఐదో టీ20 జరుగుతాయి. వన్డే మ్యాచ్ లో మధ్యాహ్నం 1:30 నిమిషాలకు.. టీ20 మ్యాచ్ లు రాత్రి 7:00 గంటలకు ప్రారంభమవుతాయి.

**సౌతాఫ్రికాతో మూడు వన్డేలకు భారత జట్టు:**

రోహిత్ శర్మ, యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లి, తిలక్ వర్మ, కేఎల్ రాహుల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వికెట్ కీపర్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్ , నితీష్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, రుతురాజ్ గైక్వాడ్, ప్రసిద్ కృష్ణ, అర్షదీప్ సింగ్, ధృవ్ జురెల్

# రిలీజ్ చేసిన స్టార్ ప్లేయర్‌నే ఆక్షన్‌లో టార్గెట్ చేసిన ఢిల్లీ.. కారణమిదే!




**హైదరాబాద్ పెన్ పవర్:** ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ లో ఢిల్లీ క్యాపిటల్స్ కేఎల్ రాహుల్ కోసం ఓపెనర్ ను వెతికే పనిలో ఉంది. ఆసక్తికర విషం ఏమిటంటే ఆస్ట్రేలియా చిచ్చర పిడుగు జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ ను రిలీజ్ చేసిన ఢిల్లీ.. మరోసారి ఈ యువ ఓపెనర్ నే టార్గెట్ చేయనుంది. మినీ ఆక్షన్ లో మెక్‌గుర్క్ ను తక్కువ ధరకు తీసుకోవాలని ఢిల్లీ భావిస్తోందట. 2025 మెగా ఆక్షన్ లో ఈ ఆసీస్ చిచ్చర పిడుగుని రూ. 9 కోట్ల భారీ ధరకు దక్కించుకుంది. ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ లో మాత్రం కనీస ధర రూ. 2 కోట్లకు తీసుకోనుందని సమాచారం. గత సీజన్ లో ఈ ఆసీస్ ఓపెనర్ ఘోరంగా విఫలమయ్యాడు. ఆరు మ్యాచ్ ల్లో కేవలం 55 పరుగులు మాత్రమే చేసి నిరాశపరిచాడు. దీంతో అతను ప్లేయింగ్ 11 లో చోటు కోల్పోయాడు. మెక్‌గుర్క్ లేకపోయినా ఢిల్లీ విజయావకాశాలపై ఎలాంటి ప్రభావం చూపదు అని తెలుస్తోంది. ఈ ఆస్ట్రేలియా ఆటగాడి గురించి చాలా చర్చలు జరిగినప్పటికీ ఢిల్లీ యాజమాన్యం తనను కొనసాగించడానికి ఆసక్తి చూపించలేదు. 22 ఏళ్ల జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్ 2024 ఐపీఎల్ సీజన్ లో అదరగొట్టాడు. ఓపెనర్ గా వచ్చి మెరుపు ఇన్నింగ్స్ లు ఆడాడు. ఈ కారణంగా ఐపీఎల్ 2025 మెగా ఆక్షన్ లో ఈ ఆసీస్ చిచ్చర పిడుగుని రూ.9 కోట్ల భారీ ధరకు దక్కించుకున్నా అట్టర్ ఫ్లాప్ అయ్యాడు.

మెక్‌గుర్క్ 2023లో దేశవాళీ క్రికెట్ లో కేవలం 29 బంతుల్లోనే సెంచరీ చేసి చరిత్ర సృష్టించి వెలుగులోకి వచ్చాడు. ఈ క్రమంలో లిస్ట్-ఏ (అంతర్జాతీయ వన్డేలు, దేశవాళీ వన్డే టోర్నీలు) క్రికెట్‌లో వేగవంతమైన శతకాన్ని నమోదు చేసిన ఆటగాడిగా రికార్డులకు ఎక్కాడు. మొత్తంగా 38 బంతులు ఆడిన ఫ్రేజర్ 10 ఫోర్లు, 13 సిక్సర్లతో 125 పరుగులతో విధ్వంసం సృష్టించాడు. బిగ్ బాష్ లీగ్ లో ఓపెనర్ గా వచ్చి పరుగుల వరద పారించి.. ఆసీస్ జట్టులో స్థానం సంపాదించాడు. వచ్చిన అవకాశాలను వృధా చేసుకున్న ఫ్రేజర్ ఆసీస్ జట్టులో చోటు కోల్పోవడంతో పాటు ఐపీఎల్ లో కూడా అతన్ని రిటైన్ చేసుకోకుండా వదిలేసుకున్నారు.

వికెట్ కీపర్ అవసరం కూడా ఢిల్లీకి ఉంది. చెన్నై సూపర్ కింగ్స్ మాజీ ప్లేయర్ కాన్వేతో పాటు కివీస్ కీపర్-బ్యాటర్ సీఫెర్ట్.. మాజీ కేకేఆర్ స్టార్ క్వింటన్ డి కాక్ ఈ లిస్ట్ లో ఉన్నారు. ఈ ముగ్గురిలో ఒకరిని ఢిల్లీ కొనుగోలు చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ప్రస్తుతం జట్టులో అభిషేక్ పోరెల్ రూపంలో ఒక వికెట్ కీపర్ మాత్రమే ఉన్నాడు. రాహుల్ కు వికెట్ కీపింగ్ బాధ్యతలు అప్పగించే అవకాశం లేనట్టు తెలుస్తోంది.

**రిటైన్:** అక్సర్ పటేల్, కేఎల్ రాహుల్, కరుణ్ నాయర్, అభిషేక్ పోరెల్, ట్రిస్టన్ స్టబ్స్, సమీర్ రిజ్వీ, అశుతోష్ శర్మ, విప్రజ్ నిగమ్, అజయ్ మండల్, త్రిపురాన విజయ్, మాధవ్ తివారీ, మిచెల్ స్టార్క్, టి.నటరాజన్, ముఖేష్ కుమార్, దుష్మంత చమీర, కుల్దీప్ యాదవ్, నితీశ్ రానా.

**రిలీజ్:** మోహిత్ శర్మ, ఫాఫ్ డు ప్లెసిస్, సెడికుల్లా అటల్, జేక్ ఫ్రేజర్-మెక్‌గుర్క్, మన్వంత్ కుమార్, దర్శన్ నల్కండే, డోనోవన్ ఫెరీరా



రకుల్ ప్రీత్ సింగ్ సూర్యుడు ముద్దుపెట్టుకున్న లుక్‌లో ఆశ్చర్యపరిచింది

# ఆ మూవీలో సంయుక్తా మీనన్ బోల్డ్ గానా!



మాలీవుడ్ బ్యూటీ సంయుక్తా మీనన్ టాలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. %-%భీమ్లానాయక్%-% తో ఎంట్రీ ఇచ్చిన అమ్మడు అటు పై %-%బింబిసార%-% తో మరో విజయాన్ని అందుకుంది. ఈ రెండు విజయాలు అమ్మడికి మంచి గుర్తింపును తీసుకొచ్చాయి. అటుపై కళ్యాణ్ రామ్ హీరోగా నటించిన %-%డెవిల్%-% లోనూ మెరిసింది. మధ్యలో %-%సార్%-, -%విరూపాక్ష%-% తో మరో రెండు డీసెంట్ హిట్స్ అందుకుంది. ఈ చిత్రాలు వేటిలోనూ సంయుక్తా మీనన్ గ్లామర్ పరంగా ఛాన్స్ తీసుకోలేదు. పూర్తి నటనకు ఆస్కారం ఉన్న పాత్రల్లోనే కనిపించింది. తన లో నటిని మాత్రమే హైలైట్ చేసింది. అలాగని సంయుక్తా మీనన్ అందాల ఆర బోతకు వెనకడుగు వేసే నటి కాదు. కెరీర్ ఆరంభంలో మాలీవుడ్ చిత్రాల్లోనే బోల్డ్ సన్నివేశాలో చెలరేగింది. కానీ ఆ తర్వాత రొమాంటిక్ పాత్రల్లో కనిపించలేదు. అదే సమయంలో తెలుగులో అవకాశాలు రావడంతో? ఆ తరహా పాత్రలకు పూర్తిగా దూరమైంది అయింది. కానీ ఆమెలో బోల్డ్ యాంగిల్ ని మళ్లీ బోయపాటి తట్టిలేపాడనే ప్రచారం జరుగుతోంది. నటిసింహ బాలకృష్ణ కథానాయకుడిగా బోయపాటి శ్రీను %-%అఖండ 2%-% తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. %-%అఖండ%-%కు సీక్వెల్ గా రూపొందుతున్నచిత్రమిది.

భారీ అంచనాల మధ్య డిసెంబర్ 5న రిలీజ్ అవుతుంది. ఇప్పటికే ప్రచారం పెద్ద ఎత్తున జరుగుతోంది. బాలయ్య కెరీర్ లో తొలి పాన్ ఇండియా రిలీజ్ కావడంతో దేశమంతా చుట్టేస్తున్నారు. ఇప్పటికే ముంబై, కర్ణాటకలో ప్రచారం ముగించారు. ఈ నేపథ్యంలో సంయుక్తా మీనన్ పాత్ర గురించి ఇంట్రెస్టింగ్ విషయం లీకైంది. సినిమాలో అమ్మడు బోల్డ్ అప్పిరియన్స్ తో ఆకట్టుకుంది? అన్న చర్చ జరుగుతోంది. బాలయ్య సెకెండ్ లీడ్ కు హీరోయిన్ గా నటిస్తోంది. దీంతో పాత్రకు రొమాంటిక్ టచ్ ఇచ్చినట్లు తెలుస్తోంది. హీరోయిన్ల విషయంలో బోయపాటి అందంగా హైలైట్ చేసే క్రమంలో ఛాన్స్ తీసుకుంటారు. అందమైన నటీ మణుల్ని తనదైన శైలిలో ఆవిష్కరించడం బోయపాటి ప్రత్యేకత. ఆయన గత సినిమాల్లో నటించిన ప్రగ్యాజై శ్వాల్, సోనాల్ చౌహాన్, క్యాథరీన్ లాంటి భామలను ఎంత బ్యూటీఫుల్ గా చూపించాడో తెలిసిందే. రొమాంటిక్ సీన్ పడాల్సిన చోట పర్ఫెక్ట్ గా ఎగ్జిక్యూట్ చేసాడు. ఈ నేపథ్యంలో సంయుక్తామీనన్ ను మాలీవుడ్ సినిమాల ఆధారంగా తీసుకుని కాస్త ఘాటుగానే చూపించినట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. మరి ఈ ప్రచారంలో నిజమెంత? అన్నది తేలాల్సి ఉంది. ప్రస్తుతం సంయుక్త కిట్టీలో చాలా ప్రాజెక్ట్ లున్నాయి. సౌత్ లో అన్ని భాషల్లోనూ సినిమాలు చేస్తోంది.



షానయ కపూర్ యవ్వన శోభ తెస్తుంది

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com